ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
16
ఆదివారం 7 జనవరి 2018
ఉష్ణోగ్రత గరిష్ఠం : 32 కనిష్ఠం : 17

మరింతగా మెరుగైన న్యాయసేవలు

కేసుల పరిష్కారంలో పురోగతి

మరింత టీం స్పిరిట్‌తో పనిచేయాలి

హైకోర్టు జడ్జి సి.వి. నాగార్జునరెడ్డి వెల్లడి





జిల్లాకు మంజూరైన ఇళ్ల కేటాయింపులు ఇలా...



పట్టణాలకు మరో

9241 ఇళ్లు

సబ్సిడీ రూ.2.50 లక్షలు

లబ్ధిదారుని వాటా రూ.25 వేలు

వివరాలు 6లో

రుణం రూ.75 వేలు

త్వరలో మార్గదర్శకాలు

దేశంలో అందరికీ ఇల్లు అని కేంద్రం, ఇల్లు లేని వారే ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కొన్ని పథకాలు, కేంద్రం సహకారంతో మరికొన్ని పథకాలు అమలవుతున్నాయి. తాజాగా ప్రధానమంత్రి ఆవాజ్ యోజన (పీఎంఏవై) కింద పట్టణాలకు మరిన్ని ఇళ్లు మంజూరు చేసింది. అందులో కడప జిల్లాలో కడప నగర పాలక సంస్థ, 8 మున్సిపాలిటీలకు సంబంధించి 9241 ఇళ్లు వాటాగా దక్కాయి. ఒక్కో ఇల్లు నిర్మాణ వ్యయం రూ.3.50 లక్షలు కాగా ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ రూ.2.50 లక్షలు కాగా, రూ.75 వేలు రుణం, రూ.25 వేలు లబ్ధిదారుని వాటాగా ఉంటుంది. ఇది వరకు ఎన్‌టీఆర్ అర్బన్ కింద కడప, రాయచోటి, మైదుకూరు పట్టణాలకు 1912 ఇళ్లు మంజూరయ్యాయి. ప్రస్తుత కేటాయింపు అదనం.

తరుణులారా..

తరలి రండి...

నేడు ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు

సంప్రదాయాలను కాపాడడం, వాటి విలువలను సమాజానికి తెలియజేసేందుకు ఆంధ్రజ్యోతి గత 11 సంవత్సరాలుగా సంక్రాంతి నేపథ్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు...(టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్ట్‌నర్ అమృతబిందు) అదే ఒరవడిని కొనసాగిస్తూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జిల్లాలోని కడప, రాయచోటి, రాజంపేటలలో నిర్వహిస్తోంది.

కడప : స్కౌట్‌హాల్ గ్రౌండ్

రాజంపేట : శాన్వి ఇంటర్నేషనల్ స్కూలు గ్రౌండ్

రాయచోటి : రాజు స్కూలు మెయిన్ గ్రౌండ్

మరిన్ని వివరాలు 6లో



వివరాలు 8లో

పశువులకూ సూపర్ స్పెషాలిటీ వైద్యం



సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో వ్యాధుల నిర్ధారణ

వివరాలు 9లో

రాష్ట్ర ఖజానాకు

కల్ప తరువు



అరుదైన సంపద ఎర్రచందనం

రిమ్స్‌కు రూ.11.86 కోట్లు విడుదల

ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉత్తర్వులు

నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట

ఎన్ఏబీహెచ్ అర్హత కోసం చర్యలు

వివరాలు 6లో

జిల్లాప్రజల వైద్యానికి పెద్దదిక్కుగా ఉన్న రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో వైద్యసేవలు మరింత మెరుగుపడనున్నాయి. కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవల్లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు వీలుగా రూ. 11.86 కోట్లను విడుదల చేస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 బోధనాసుపత్రుల్లో ప్రమాణాల మెరుగుకు ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రూ.167.70 కోట్ల నిధులను విడుదల చేసింది. అందులో భాగంగా రిమ్స్‌కు ఈ మేరకు నిధులు విడుదల చేసింది. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబీహెచ్) అర్హత సాధించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని నిధులు మంజూరు చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.



సంక్షిప్తం

జస్టిస్ పీసీ. రెడ్డి ట్రస్ట్ అవార్డుకు
దరఖాస్తుల ఆహ్వానం

కడప, ఐటిఐసర్కిల్, జనవరి 6: 2017- 18 ఆర్థిక సంవత్సరానికి గాను జస్టిస్ పీ.సీ. రెడ్డి ట్రస్ట్ అవార్డుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకుడు పాళెం మల్లికార్జున రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు.

న్యాయశాస్త్రం, మెడిసిన్, ఇంజనీరింగ్, స్పోర్ట్స్, కల్చరల్ (శాస్త్రీ సంగీతం, నృత్య, నాటకం), విభాగాల్లో రాణిస్తు ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన మహిళలు మాత్రమే అవార్డుకు దరఖాస్తు చేసుకోవడానిక అర్హులన్నారు. ఆసక్తి ఆర్హత ఉన్న మహిళలు తమ పేరు, విద్యార్హతలు, కాలేజీ పేరు, స్టడీ సర్టిఫికెట్, మార్కుల జాబితా, తల్లి దండ్రులు ఆర్థిక వివరాలతో, ఆదాయ సర్టిఫికెట్, రేషన్ కార్డు, జిరాక్స్ కాపీలను జత చేసి పాళెం మల్లికార్జునరెడ్డి డోర్ నంబర్ 1-752-1, ద్వారకా నగర్ కడప, చిరునామకు ఈనెల 31వ తేది లోపు పంపాలన్నారు. అవార్డులు ఎంపికైన వారికి రూ. 50 వేలు నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందన్నారు.

'చక్రాయపేట మండలాన్ని దత్తత తీసుకుంటున్నా'



జన్మభూమి సభలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్సీ బీటెక్ రవి, సతీష్‌రెడ్డి, హాజరైన ప్రజలు

చక్రాయపేట, జనవరి 6: జిల్లాలోని వెనుకబడిన ప్రాంతం కరువు కాటకాలకు నిలయమైన చక్రాయపేట మండలాన్ని దత్తత తీసుకుని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని కలెక్టర్ బాబూరావునాయుడు ప్రకటించారు. శనివారం కె. రాజుపల్లెలో జరిగిన జన్మభూమి సభలో కలెక్టర్ బాబూరావునాయుడు, ఎమ్మెల్సీ బీటెక్ రవి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తహసీల్దార్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ చక్రాయపేట మండలంలోని రోడ్లు, పంట పొలాలు చూస్తే మండలం వెనుకబడినది తెలిసిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సతీష్‌రెడ్డి కోరిక మేరకు మండలాన్ని దత్తత తీసుకుని మౌలిక వసతులు కల్పించేందుకు కృషిచేస్తానని కలెక్టర్ తెలిపారు. జన్మభూమి కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగకరమని వారు ఇచ్చిన అర్జీలను బేఖాతర్ చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని జన్మభూమిలో వచ్చిన ప్రతి ఫిర్యాదు అర్హతను బట్టి తప్పక పరిష్కరించాలని, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, దేనికి దరఖాస్తు చేసుకున్నారు, అర్హత ఉంటే వారికి వెంటనే మంజూరు చేయాలని కోరారు. మండలంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి, పిల్లలు చదువుకోవాలి, ఎస్సీ, ఎస్టీలకు 75శాతం సబ్సిడీతో అనేక రుణాలు ఉన్నాయని, వాటిని తెలుసుకుని తద్వారా అభివృద్ధి చెందాలని కోరారు. ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోనే ఒక చక్రాయపేట మండలానికి నీరు లేదని, అన్ని మండలాలకు నీరు అందిస్తామని, చక్రాయపేట మండలానికి వెలిగల్లు నీటిని అందిస్తామన్నారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీరు తెప్పించేందుకు శపథాలు పూని నీరు తెప్పించామని, వెనుకబడిన చక్రాయపేట మండలానికి వెలిగల్లు నీరు అందించి పంట పొలాలను సస్యశ్యామలం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు వెలిగల్లు నీటి కోసం అధికారులతో చర్చించామని, నిమ్మకుంటమడుగు వద్ద ఒక చెక్‌డ్యాం నిర్మించి తద్వారా మహదేవపల్లె సమీపంలోకి నీరు తెచ్చి అక్కడి నుంచి మండలంలోకి నీరు తెప్పిస్తామన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పులివెందులకు వచ్చినపుడు 3వేల పింఛన్లు మంజూరు చేశారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రనాయక్, ఉపాధి హామీ ఏపీఓ గంగరాజు, ఏపీఎం వీరాంజనేయులు, కార్యదర్శులు, వీఆర్వోలు కుళాయప్ప, రామచంద్ర, అన్ని శాఖల అధికారులు, మండల టీడీపీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఎరికల్‌రెడ్డి, హరినాతరెడ్డి, వెంగల్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, బాలే రామాంజులరెడ్డి, మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటమల్లప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వస తి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు :** జనవరి 29న 650, 30న 1700, ఫిబ్రవరి 1న 860, 2న 1100, 3న 370 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.
- **రూ.100 రూములు :** ఫిబ్రవరి 14న 34, 15న 15, 27న 11, 28న 74, మార్చి 1న 142 రూములు ఖాళీ వున్నాయి.

రూ.500 రూములు : ఫిబ్రవరి 28న 3, మార్చి 1న 22, 5న 50, 6న 45, 7న 76 ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో :** జనవరి 31న 11, ఫిబ్రవరి 1న 11, 13న 7, 14న 39, 15న 14 ఖాళీగా వున్నాయి

గమనిక : ఈ దర్శన టిక్కెట్లుకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒకటి గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి.

పండుగ సందడి



సంజీవరాయస్వామి మూలవిరాట్

నేడు తిప్పాయపల్లెలో సంజీవరాయుడికి పొంగళ్లు
పురుషులే పొంగళ్లు పెట్టడం ప్రత్యేకం

పుల్లంపేట, జనవరి 6: మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సంజీవరాయునికి ఆదివారం పొంగళ్ళ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మామూలుగా అమ్మవారికి మహిళలు పొంగళ్లు పెడుతుంటారు. కానీ ఎక్కడా లేని విధంగా ఇక్కడ సంజీవరాయనికి మగవాళ్లే పొంగళ్లు పెట్టి నైవేద్యం ఇస్తారు. ఈ ఆలయంలోకి మహిళలకు ప్రవేశం లేదు. సంజీవరాయునికి ఆనాధిగా వస్తున్న ఆచారంగా ఇక్కడమగవాళ్లు పొంగళ్లు పెట్టడం చేస్తుంటారు. మరో ప్రత్యేకత ఏమిటంటే.. ఈ గ్రామస్తులు సంక్రాంతి పండుగ కన్నా సంజీవరాయునికి పొంగళ్లు పెట్టడం ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతికి ముందు వచ్చే ఆదివారం నాడు ప్రతి ఏడాది పొంగళ్లు పెడుతుంటారు. ఈ గ్రామస్తులు ఎక్కడ ఉన్నా, విదేశాల్లో ఉన్నా ఆ సమయానికి ఇక్కడికి వచ్చి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకోవడం ఆనాదిగా వస్తున్న ఆచారం.. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న సంజీవరాయున్ని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయంటారు..



అలంకరించిన ఆలయ ప్రాంగణం

మార్కెట్ ధరలు (కడప)

సరుకు	కనిష్ఠం	గరిష్ఠ	సరాసరి
	(క్వింటా ధర రూపాయల్లో)		
పసుపు (కొమ్ము‌రకం)	2870	7322	7232
పసుపు (గడ్డరకం)	3680	6070	6890
వేరుశనగ	2404	2596	2596



నగర చిత్రం

ఎముకలు కొరికేసే చలిలో... దోమలతో సహవాసం



కడప నగరంలో గత కొద్దిరోజులుగా తెల్లవారుజామున చలిపులి చంపేస్తోంది. రాత్రి కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల దాకా పడిపోతున్నాయి. దీంతో ముఖ్యంగా రోడ్లవారగా ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న అభాగ్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు విపరీతమైన చలి... మరోవైపు ఒళ్లంతా గాట్లుపెట్టి చంపేసే దోమలు... ఈ దారుణమైన పరిస్థితిని బయటపడేందుకు ఈ ఇద్దరు వృద్ధులు చిన్నమంట పెట్టి కూర్చున్నారు. ఈ మంట కొంత వెచ్చదనాన్ని ఇస్తుండగా, పొగకు దోమలు పరారవుతున్నాయి. కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ సమీపంలో గల చర్చికి దగ్గరలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కెమెరాకు చిక్కిన చిత్రమిది.



అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి ?

గాలివీడు, జనవరి 6 : నూలి పంచాయతీ వడ్లపల్లెకు చెందిన హుస్సేన్‌పీరా అలియాస్ కిట్టు (30) అనుమానాస్పత స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గాలివీడు నుంచి నూలివీడుకు ఆటోలో వెళుతున్న హుస్సేన్‌పీరా రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం చెందాడని అన్నారు. ఇదే విషయాన్ని పోలీసులకు బంధువులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... నూలి వీడు పంచాయతీ వడ్లపల్లె వాసి హుస్సేన్‌పీరా అలియాస్ కిట్టు కొంత కాలంగా చిత్తూరు జిల్లా వాయల్పాడులో నివాసం ఉంటున్నాడు. బంధువులను చూడడం కోసం రెండు రోజుల కిందట సొంత గ్రామానికి వచ్చాడు. ఈ సమయంలో నూలివీడుకు ఆటోలో వెళతుండగా ఆటో ప్రమాదానికి గురై హుస్సేన్ పీరా అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శవాన్ని పరిశీలించి అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం వచ్చిన


హుస్సేన్ పీరా మృతదేహం

నివేదిక ఆధారంగా కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. అయితే శవం పడిన తీరును బట్టి చూసిన పోలీసులు, గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబీకులు వాయల్పాడులో నివాసం ఉంటున్న కారణంగా వారు వచ్చిన తర్వాత ఏవిధంగా స్పందిస్తారో తెలియాల్సి ఉంది.

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

సిద్దవటం, జనవరి 6: మాచుపల్లె నివాసి పెసల హేమలత(24) ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందిందని ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు. శనివారం రోజూలాగే హేమలత పొలాల వద్దకు వెళుతోంది. కాగా దారిలో పొలం గట్టుపక్కనే పాడుపడిన బావి ఉండడంతో పొలానికి పోతున్న సమయంలో కాలు జారి బావిలో పడింది. విషయాన్ని గమనించిన పొలంలో ఉన్న రైతులు బావిలో పడిన హేమలతను హుటాహుటిన బయటకు తీశారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న ఆమె మృతి చెందిందన్నారు. మృతురాలికి ఐదేళ్ల కిందట మాచుపల్లె వాసి శివారెడ్డితో వివాహమైంది. ఆమెకు కుమార్తె కుమారుడు ఉన్నారు. హేమలత మృతదేహాన్ని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించి శవపరీక్ష కోసం కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


హేమలత మృతదేహం

గ్రామస్తులకు కుచ్చుటోపి

▶▶ రూ.2.50లక్షలకు పైగా దోచుకుని ఉడాయింపు


పోలీస్ స్టేషన్ ఎదుట బాధితులు

ఖాజీపేట జనవరి 6: కోస్తా వాసులమని చెప్పి రెండుగ్రామాల్లో మహిళలను మాయమాటలతో మోసపుచ్చి రూ.2.50లక్షలకు పైగా దోచుకుని ఉడాయించారు., ఆశచూపిన మోసగాళ్ల కోసం ఎదురు చూసిన 10 మందికి పైగా మహిళలు మోసపోయామని తెలుసుకుని పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్ళితే... ఖాజీపేట మండలం పాటిమీదపల్లె, బాలనగర్, చెముళ్లపల్లె దళితులను ఇద్దరు యువకులు టార్గెట్ చేశారు. రూ.2600లు చెల్లిస్తే రైస్ కుక్కర్ ఇస్తామని ఆ తర్వాత సంస్థలో మెంబర్లుగా చేర్చి ఒక్కొక్కరికి రూ.40వేలు అప్పుగా ఇస్తామని నమ్మపలికారు. ఈ డబ్బును విడతలవారీగా కడితే సరిపోతుందని నమ్మబలకడంతో గ్రామ వాసులు ఆశపడ్డారు. వారి మాటలకు లోనై 200 మందికి పైగా రూ.2600లు చెల్లించి, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించుకున్నారు. శుక్ర,శనివారాల్లో కుక్కర్లు అందిస్తామని ఆ తర్వాత ఒక్కొక్కరికి రూ.40వేలు ఇస్తామన్నారు. కాయ కష్టం చేసి కూడబెట్టిన డబ్బు, మరి కొందరు అప్పుగా డబ్బు వస్తుందనే అశతో రూ.2600లు చెల్లించి శనివారం వరకు ఎదురుచూశారు. చివరకు వారిచ్చిన నెంబర్లకు ఫోన్ చేయడంతో స్విచ్చాఫ్ వచ్చిందని లబోదిబోమంటూ ఖాజీపేట పోలీసులను ఆశ్రయించారు. మహిళలను విచారిస్తే వారిచ్చిన వివరాలు పొందుపరిస్తే ఒక్కక్కరికి ఒక విధంగా ఇచ్చారని తెలుస్తోంది.

3950 లీటర్ల కిరోసిన్ స్వాధీనం

ఎర్రగుంట్ల, జనవరి 06: ఎర్రగుంట్ల - కడప రోడ్డులో శనివారం రాత్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు దాడిచేసి 3950లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శ్రీప్రదలూక్స్ పెట్రోకెమికల్స్‌కు చెందిన ఆవరణలో కిరోసిన్ స్టాకు ఉన్నట్లు సమాచారం అందింది. ఈమేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నరసింహులు, ఖాదర్‌బాషా, బాబయ్య, సురేషన్, లింగప్ప స్థానిక వీఆర్ఓ అశోక్‌తో కలిసి ఈదాడిలో పాల్గొన్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా నిల్వవుంచిన 3950లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు, కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వారు తెలిపారు.

రస్తా సమస్యపై జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నం

పోరుమామిళ్ల, జనవరి 6: అధికారులు రస్తా సమస్యను పరిష్కరించలేదని కాశ య్య జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నం చేశాడు. పూలబజారువీధి వాసి కాశ య్య రస్తా విషయమై అధికారులను కలి శాడు. ఈవిషయంలో గతంలో పరి ష్కార మార్గం చూపినా కాశయ్య అంగీకరించ లేదు. ఇదే సమస్యపై శనివారం పోరుమామిళ్లలో జరిగిన జన్మభూమి సభలో ప్రస్తావించను పోయిన ఆయన చేతిలో పెట్రోలు క్యాను ఉండడాన్ని పోలీసులు గుర్తించి అడ్డుకుని ఆయనను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఇదే సమయంలో ఇండ్ల పట్టాల విషయంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐటీయూసీ నేతలు, ప్రజలు జన్మభూమి సభ ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో సభకు ఆటంకం కల్పిస్తున్నారనే నెపంతో సీఐ పద్మనాభన్ వారిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనను నిరసిస్తూ ఏఐటీయూసీ నేతలు పిడుగు మస్తాన్, సోమయ్య, రాజేంద్ర ప్రసాద్ ప్రజా సమస్యలు అడిగితే పోలీసులతో నెట్టివేయించడం సమంజసమా, జన్మభూమిలో పేద కార్మికులకు న్యాయం జరగదా అని ప్రశ్నించారు. జన్మభూమిలో సమస్యలను పరిష్కరించి అర్జీ తీసుకు వస్తే పోలీసు అధికారులు తమను గెంటివేయడం అన్యాయమన్నారు. అధికారులు పేదలకు పట్టాలు ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు. మహమ్మద్ రఫి, రేణుకమ్మ, నారాయణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


కాశయ్యతో మాట్లాడుతున్న ఏఎస్ఐ పుల్లయ్య

రాజంపేట
నియోజకవర్గం
రాజంపేట - సిద్దవటం - ఒంటిమిట్ట

జన్మభూమిలో రంగవల్లులు

రాజంపేట, జనవరి.6 : మండలంలోని బోయనపల్లె ఎస్‌జేఎస్‌ఎం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాలలకు, గ్రామ మహిళలకు జన్మభూమి రంగవల్లులను నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ అధికారి శ్రీకాంత్, స్వచ్ఛంద సేవకురాలు విమల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



ఫిక్స్‌డ్‌డిపాజిట్ పత్రాన్ని అందిస్తున్న శేషాచలపతి రావు

ఉత్తమ ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

ఒంటిమిట్ట, జనవరి.6 : గ్రామీణ ప్రాంతాల్లోప్రభుత్వ పాఠశాలలో చదివే ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఎ.శేషాచలపతిరావు పేర్కొన్నారు. ఆ మేరకు మంటపంపల్లె జెడ్పీ హైస్కూల్‌లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థుల కోసం ఆయన ఒంటిమిట్ట భారతీయ స్టేట్ బ్యాంకులో రూ.3లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అనంతరం ఆయన ఫిక్స్‌డ్‌డిపాజిట్ పత్రాన్ని ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావుకు అందజేసి ఈ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత స్థాయికి ఎదగాలనే సంకల్పంతో తాను ప్రతి ఏటా ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీ డబ్బులతో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందజేయాలని సూచించారు. మండల టీడీపీ సీనియర్ నేత ఉన్నం మోహన్‌రావు, న్యాయవాది జి.ఆదినారాయణ, రిటైర్డ్ లెక్చరర్ సుధాకర్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.



మౌలిక సదుపాయాలపై గ్రామాల్లో అవగాహన

సుండుపల్లె, జనవరి6: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై శనివారం ఎంకేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డితో పాటు అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సుండుపల్లె గ్రామ పంచాయతీ జనార్ధన్‌రెడ్డి నగర్‌లో పర్యటించి రోడ్లు, మరుగుదొడ్లు, విద్యుత్‌శక్తి, నీటి నిర్వహణ, చెత్త నిర్వహణ పలు అంశాలపై క్షుణ్ణంగా వారికి అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి మండల కోఆర్డినేటర్ డాక్టర్ రామాంజులు, ఎన్ఎస్ఎస్ పీవో సాలెహా, అధ్యాపకులు ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి

» రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి





వార్షికోత్సవ వేడుకలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు, వార్షికోత్సవం సమావేశంలో మాట్లాడుతున్న విప్ మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట టౌన్, జనవరి 6 : విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి జీవితాన్ని బంగారు భవిష్యత్‌గా మలచుకోవాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ రమణరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తాను కూడా ఈ కాలేజీలో చదివిన పూర్వవిద్యార్థినేనని, ఇక్కడ విద్యాభ్యాసం చేసిన వారంతా ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. వచ్చే మార్చిలోగా కాలేజీ నందు మౌలిక వసతులను, డెస్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మినరల్ వాటర సమస్య పరిష్కారానికికృషి చేస్తామన్నారు. ముందుగా ప్రిన్సిపాల్ రమణరాజు మాట్లాడుతూ 1969లో రాజంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించారని ప్రస్తుతం 733మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. 2016-17 మార్చిలో జరిగిన పరీక్షల్లో జనరల్ 89శాతం, ఒకేషనల్ 98శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యాసంవత్సరంలో కడప జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 8ప్రతిభా అవార్డులు రావడం జరిగిందని, అందులో రాజంపేట జూనియర్ కళాశాలకు 4 అవార్డులు రావడం విశేషమన్నారు. కలకత్తాలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ ఆసియా స్థాయిలో కళాశాల విద్యార్థులు మస్తాన్‌షరీఫ్, మహేష్‌బాబు, శ్రీనివాసులు, వెంకటజగదీష్‌కుమార్‌లు బంగారు పతకాలు, నవీన్ రజిత పతకం సాధించారన్నారు. బాల్‌బ్యాట్మింటన్, వాలీబాల్, ఫెన్సింగ్, కరాటే క్రీడల్లో జాతీయ స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొని ఎన్నో బహుమతులు సాధించారన్నారు. వార్షికోత్సవం సందర్భంగా సహారా గ్రూప్ తరపున బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సహారా ఇండియా ప్రతినిధి విశ్వనాధరెడ్డి,సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, తహశీల్దార్, సీఐ యుగంధర్, ఎన్‌సీసీ అధికారి విజయభాస్కర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శవనం వెంకటసుబ్బానాయుడు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ సురేష్, బాసినేని వెంకటేశ్వర్లనాయుడు, మనబోలు వెంకటసుబ్బయ్య, మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, హస్తవరం ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజ



ఎన్.టి.ఆర్ బేబీకిట్ అందజేస్తున్న ఎంపీపీ మేడా పద్మజ

నందలూరు, జనవరి.6 : మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందుంజలో ఉన్నారని ఎంపీపీ మేడా పద్మజ అన్నారు. శనివారం పాటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భేటీ బచావో-బేటీపడావో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చిన మహిళను సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆడపిల్లల సంక్షరణ, విద్యతో పాటు వారి ఉన్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అందిజేస్తుందన్నారు. ఆడపిల్లలను సంరక్షించుకొనే బాధ్యత అందరికీ ఉందన్నారు కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరామరాజు, డాక్టర్లు గురుమహేష్, శివకుమార్, సీహెచ్‌వో పిల్లిపిచ్చయ్య, పీహెచ్‌ఎన్ షంశాద్‌బేగం, హెల్త్ సూపర్‌వైజర్‌లు విజయకుమారి, జయరామయ్య వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

రాజంపేట రూరల్, జనవరి.6 : ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గ్రా మీణ ప్రాంతంలోని ప్రతి ఒక్క వ్యక్తికి ప్రభు త్వ పథకాలు చేరాలన్న సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడా నికి అనారోగ్యం, పెళ్ళిళ్ళు కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి భావించి ప్రజల కోసం లక్షల కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారన్నారు. ముఖ్యంగా పెన్షన్‌లు, గృహ నిర్మాణం, రేషన్‌కార్డులు, వ్యవసాయ రైతులకు యంత్రీకరణ పరికరాలను ప్రభుత్వం విశేషంగా అందిస్తోందన్నారు. అలాగే రోళ్ళమడుగు, కూచివారిపల్లె గ్రామ పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సురేష్‌రాజు, టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, ఆర్డీవో వీరబ్రహ్మం, డీఎస్పీ లక్ష్మీనారాయణ, తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వాసుదేవగుప్త, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లనాయుడు, అంజి, సుబ్రమణ్యంనాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, హస్తవరం ఉమామహేశ్వర్‌రావు, ఏపీఎం నాగార్జుననా యుడు, వ్యవసాయ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వీరబల్లి, జనవరి6: దివంగత మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాధరెడ్డి స్మృత్యర్థం ఆయన కుమారులు మాజీ ఎంపీపీ గాలివీటి విజ యభాస్కర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రాజేంద్రనాధరెడ్డిలు క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతిని పురస్క రించుకుని ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులందరూ మంచి ఉత్సాహంతో పట్టుదలతో పోటీతత్వంతో పాల్గొని విజయం సాధించాలని కోరారు. అనంతరం ఎస్ఐ లక్ష్మిప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ ప్రతి విద్యార్థికి విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు మంచి భావంతో క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. అలాగే క్రీడా ప్రాంగణంలో ఎటువంటి గొడవలకు చోటు ఇవ్వకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ టోర్నమెంటుకు పాల్గొనేందుకు 36 టీంలు హాజరవుతున్నట్లు తెలిపారు.

పేదలకు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



గ్రామసభలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, జనవరి.6 : గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం అన్నారు. మండలంలోని మంటపంపల్లెలో శనివారం జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ నారాయణ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఎన్టీఆర్ పక్కా గృహం, రేషన్‌కార్డు, పింఛన్‌లు అందించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం ఒక వేదికలాంటిదని చెప్పారు. అనంతరం ఆయన అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలు వివిద సమస్యలకు సంబందించి అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కృష్ణయ్య, ఎంపీడీవో వెంకటప్రసాద్, తహశీల్దార్ శిరీష, పీఆర్‌ఈఈ కృష్ణారెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా నారాయణ, టీడీపీ నాయకుడు బొడ్డే సుబ్బానాయుడు పలుశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన విప్

రాజంపేట, జనవరి.6 : జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా శనివారం పద వీ బాధ్యతలు స్వీకరించిన రామకోటిరెడ్డిని రాజంపేట ఎమ్మెల్యే, విప్ మేడా మల్లికార్జునరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



:ఒంటిమిట్టలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న కోదండరామస్వామి

రామయ్యకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

ఒంటిమిట్ట, జనవరి.6 : ఏకశిలా నగరి ఒంటిమిట్టలోని జగదభిరాముడికి శనివారం స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కోవెలలోని ఏకశిలపైవెలసిన శ్రీసీతారామలక్ష్మణ సమేత మూలవరులకు పాలు, పెరుగు, పసుపు, గంధం, తేనె, కొబ్బరినీళ్లతో పాటు సుగంధ పరిమళ ద్రవ్యాలు కలిపిన జలంతో అభిషేకించారు. పట్టుపీతాంబరాలు, తులసీగజమాలలు, ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలు చేసి నైవేద్యం సమర్పించారు. విష్ణు సహస్ర నామార్చనలు, ఆదిత్యహృదయం, శ్రీసూక్తం, పురుషసూక్తం, హనుమాన్ చాలాసీపారాయణంతో వేదోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 2వేల మంది వరకు భక్తులు, యాత్రికులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ పర్యవేక్షకుడు లక్ష్మీనాగరాజు, డిప్యూటీ ఈవో లక్ష్మణ్‌నాయక్ సాంప్రదాయబద్ధంగా పట్టుపీతాంబరాలు, పూజాసామాగ్రి తెచ్చి స్వామి వారికి సమర్పించారు.



రాజంపేట ఫ్లైఓవర్‌పై మొక్కలు నాటిన ఎమ్మెల్యే

రాజంపేట, జనవరి.6 : రాజంపేట ఫ్లైఓవర్‌పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం, డీఎస్పీ లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణిలు సహారా ఇండియా ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో సహారా ఇండియా ప్రతినిధి విశ్వనాధరెడ్డి,సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, తహసీల్దార్, సీఐ యుగంధర్, ఎన్‌సీసీ అధికారి విజయభాస్కర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శవనం వెంకటసుబ్బానాయుడు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ సురేష్, మనబోలు వెంకటసుబ్బయ్య తదితర శాఖల అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ముత్యాల ముగ్గుల పోటీలకు సర్వం సిద్ధం

- దాత కొండూరు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు
- మూడు ప్రధాన బహుమతులతో పాటు పది ప్రోత్సాహక బహుమతులు
- ప్రత్యేక ఆహ్వానితులుగా డీఎస్పీ లక్ష్మీనారాయణ రాక

రాజంపేట, జనవరి.6 : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించనున్న ముత్యాల ముగ్గుల పోటీకి భారీ ఏర్పాట్లు చేశారు. దాత అయిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కొండూరు శరత్‌కుమార్‌రాజు నేతృత్వంలో ముగ్గులు వేసే శాన్వి ఇంట ర్నేషనల్ స్కూల్ మైదానాన్ని అందంగా తీర్చి దిద్దారు. జేసీబీతో చదును చేయించి ముగ్గులు వేసుకోవడానికి అనుకూలంగా గళ్ళను ఏర్పా టు చేశారు. మైకుల ద్వారా చుట్టుపక్కల గ్రా మాల్లో చాటిం పు చేయించడంతోపాటు రాజం పేట, తాళ్ళపా క, బోయనపల్లె, మదనగోపాలపురం, కారం పల్లె, ఊటుకూరు, పోలి, హత్యరాల, నంద లూరు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రత్యేక వాహనం ద్వారా విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బహుమతి ప్రదానోత్సవానికి రాజంపేట డీఎస్పీ లక్ష్మీనారాయణ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కానున్నారు. మూడు ప్రధాన బహుమతులతో పాటు 10ప్రోత్సాహక బహుమతులను ఏర్పాటు చేయనున్నారు. తాళ్ళపాక, రాజంపేట, ఊటుకూరు చుట్టుపక్కల గ్రామాలకు ముగ్గులు వేసే మహిళల కోసం శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో వాహనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సోమశేఖర్‌తో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎం.సోమశేఖర్, రాజంపేట ఆంధ్రజ్యోతి పి.సి ఇన్‌చార్జి ఎం.రామచంద్ర, అడ్వర్టైజ్‌మెంట్ ఇన్‌చార్జి బట్టు శ్రీధర్, కార్యనిర్వాహకులు కొండూరు కావ్య, సిబ్బంది విజయనిర్మళ, పీఈటీ చెన్నకేశవులు, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై సిబ్బందితో చర్చిస్తున్న కొండూరు శరత్‌కుమార్‌రాజు





ముగ్గుల కోసం సిద్ధమైన శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న శరత్‌కుమార్‌రాజు

పేదల సంక్షేమానికే ప్రభుత్వ పథకాలు



కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్, జనవరి.6 : పేదల సంక్షేమానికే ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టారని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. రాజంపేట పట్టణంలోని సుద్దగుంతల్లో 9వార్డు, 14వ వార్డులకు సంబందించి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుంటున్నారని, ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ముందుగా రేషన్‌కార్డు, పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మనబోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 9వ ప్రాంతంలోని సుద్దగుంతల్లో లోతట్టు ప్రాంతమని, వర్షాకాలంలో వీధుల్లో వర్షపునీరు నిలుస్తున్నదని అర్జీ ఇచ్చారు. అలాగే ఆకుల వీధి నాలుగు రోడ్ల కూడలి వద్ద ఇనుప కరెంటు స్తంభాలు కూలడానికి సిద్దంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని అర్జీని ఇచ్చారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు లక్ష్యం

వీరబల్లి: జనవరి6: నవ్యాంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుర్రప్పగారిపల్లె పంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కింద ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి మాట్లాడుతూ అన్ని వర్గాలతో పాటు ప్రతి పేదవాడిని అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. టీడీపీ మాజీ జిల్లా కార్యదర్శి కుళాయిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి దాదాపు రూ.600 కోట్ల నిధులు అభివృద్ధి కోసం వచ్చాయని తెలిపారు. ఒంటిమిట్ట రామాలయాన్ని ఆ ప్రాంతంలోని చెరువులను, అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రోడ్లు, తాగునీరు, కాలువలు, చెరువులు, చెక్‌డ్యాంలు తదితర మౌళిక వసతులన్నీ అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం దేవదాసి చెరువు అధ్యక్షుడు ముద్దలూరి అమరేశ్వర్‌రాజు స్వగ్రహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఎమ్మెల్యే మేడా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మురళీధర్‌రెడ్డి, ఎంపీడీవో జనార్ధన్‌రావు, తహసీల్దార్ ఎంవీ నారాయణరెడ్డి, ఎంపీపీ సొరుపు స్వప్న, సర్పంచ్ పోతే నరసింహులు, ఎంపీడీవో ప్రభావతి, మాజీ టీడీపీ మండల అధ్యక్షులు రామక్రిష్ణంరాజు, టీడీపీ నాయకులు గుగ్గిళ్ల రమణ, సీతారామరాజు, రెడ్డెప్పరెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుధాకర్‌రాజు, సత్యనారాయణరెడ్డి, పద్మనాభరెడ్డి, రామిరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.



వీరబల్లిలో అంగన్వాడీ కేంద్రం ప్రారంభిస్తున్న విప్ మేడా



సిద్దవటం జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న నోడల్ అధికారి వెంకటసుబ్బారావు

సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

సిద్దవటం, జనవరి.6 : మండల పరిధిలోని ఎస్.రాజంపేట, వంతాటిపల్లె గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో రేషన్‌కార్డులు, భూమి పట్టాలు మంజూరు చేయాలని స్థానికులు అధికారులను కోరారు. పలుమార్లు అధికారులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ రేషన్‌కార్డులు, భూమి పట్టాలు మంజూరు చేయలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతాటిపల్లె గ్రామంలోని గ్రామ సభలో కొంత మంది గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్‌కార్డులు మంజూరు కాని వారు 4సంవత్సరాల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామన్నారు. రేషన్‌కార్డులు మంజూరు కాని వారు జన్మభూమి గ్రామసభలో నాలుగు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్‌కార్డులు ఎందుకు మంజూరు కాలేదని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. మా గ్రామంలో రేషన్‌కార్డులు లేని వారికి మరుగుదొడ్డు మంజూరు చేయలేదన్నారు. చాలా సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నా డీకేటీ పట్టాలు మంజూరు చేయలేదని వారు వాపోయారు. అనంతరం వంతాటిపల్లె ఎస్.రాజంపేటలోని పాఠశాలల విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటసుబ్బారావు, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో జయసింహులు మాట్లాడారు. కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య, పార్ల పద్మావతి, అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మరింతగా మెరుగైన న్యాయసేవలు

» కేసుల పరిష్కారంలో పురోగతి » 9.5 శాతం నుంచి 4.5 శాతానికి తగ్గింపు

» మరింత టీం స్పిరిట్‌తో పనిచేయాలి » హైకోర్టు జడ్జి సి.వి. నాగార్జునరెడ్డి వెల్లడి



హాజరైన జిల్లా ప్రధాన జడ్జి, ఇతర జడ్జిలు

కడప లీగల్, జనవరి 6 : సుప్రీం కోర్టు ఆకాంక్షమేరకు వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని న్యాయస్థానాలు మెరుగైన న్యాయసేవల్లోను, అభివృద్ధిలోను రూపాంతరం చెందుతున్నాయని హైకోర్టు జడ్జి సి.వి. నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని డీఎల్ఎస్ఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈమేరకు మాట్లాడారు. కేసుల పరిష్కారంలో అనుకున్న మేరకు పురోగతి సాధించడం జరుగుతోందన్నారు. 2012 నాటికి 9.5 శాతం కేసులు ఉండేవన్నారు. వీటిని 2017 డిసెంబరు 31 నాటికి 4.5 శాతానికి తగించడం చాలా హర్షనీయమన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా జి. శ్రీనివాస్ వచ్చిన తరువాత మెరుగైన మార్పులు కనిపిస్తున్నాయన్నారు. త్వరలోనే తగిన సిబ్బంది నియామకాన్ని ఔట్‌సోర్సింగ్ ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన జడ్జి జి. శ్రీనివాస్, లోక్ అదాలత్ కార్యదర్శి యు.యు. ప్రసాద్, పర్మనెంట్ లోక్ అదాలత్ యుటిలిటీ ఆఫీసర్ విష్ణుప్రసాద్‌రెడ్డి, ఇతర కోర్టుల జడ్జిలు వి.వి. శ్రీనివాస్‌మూర్తి, అన్వర్ బాషా, ప్రసాద్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

రిమ్స్‌కు రూ.11.86 కోట్లు విడుదల

» ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉత్తర్వులు » నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట » ఎన్‌ఏబీహెచ్ అర్హత కోసం చర్యలు

కడప రిమ్స్, జనవరి 6 : జిల్లా ప్రజల వైద్యానికి పెద్ద దిక్కయిన రిమ్స్ మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడింది. నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకుంటూ కార్పొరేట్‌కు దీటుగా సేవలందించేందుకు సంసిద్ధం కానుంది. ఈక్రమంలో రిమ్స్‌లో నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రూ.11.86 కోట్లు విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రిమ్స్‌లో నాణ్యతా ప్రమాణాలు మరింతగా మెరుగుపడనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15 బోధనాసుపత్రుల్లో ప్రమాణాల మెరుగుకు ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రూ.167.70 కోట్ల నిధులను విడుదల చేసింది. అందులో భాగంగా రిమ్స్‌కు రూ.11.86 కోట్లను విడుదల చేసింది. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్‌ఏబీహెచ్) అర్హత సాధించడానికి లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నాలు ఫలించనున్నాయి. ఇందుకు ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నిధులు దోహదపడతాయి. ఎన్‌ఏబీహెచ్‌కు అర్హతకు అవసరమైన చర్యలను తీసుకోవాలని నిధులు మంజూరు చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. లోపాలను సవరించుకుని సంస్థల్లోని నాణ్యతా ప్రమాణాలను ఎన్‌ఏబీహెచ్ నిబంధనలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులను సూచించింది.

రిమ్స్‌లో అభివృద్ధికి నిధులు వినియోగం ఎలా..?

రోగులకు అవసరమైన వసతులు, సౌకర్యాలు, సేవలను మెరుగుపరిచేందుకు రిమ్స్‌లో నిధుల కొరత పెద్ద కారణం. ప్రస్తుతం వాటి ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అంచెలంచెలుగా వివిధ రూపాల్లో నిధులు విడుదలవుతుండడం రిమ్స్ అభివృద్ధికి కలిసొస్తుంది. అంతేకాకుండా సంస్థల్లోని వివిధ లోపాలను సవరించుకుంటూ ముందుకు పోవడానికి ఉపయోగపడతాయి. ప్రస్తుతం ఎన్‌ఏబీహెచ్ అర్హత కోసం ప్రమాణాల మెరుగుకు విడుదల చేసిన రూ.11 కోట్లతో రిమ్స్‌లోని భవనాల్లో అవసరమైన నిర్మాణాలు, పలు యంత్రాలు కొనుగోలుతో పాటు రోగులకు సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు అవసరమైన వివిధ సౌకర్యాలను ఈ నిధులతో మెరుగుపరచుకోవచ్చు. దీంతో రిమ్స్ మరింత సుందరంగా రోగులకు మెరుగైన సేవలందించేందుకు సిద్ధమవుతుంది.

ఎన్‌ఏబీహెచ్ అంటే...

నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఎన్‌ఏబీహెచ్) ఆసుపత్రుల్లోని సేవల నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం. ఆసుపత్రి గుర్తింపు నుంచి భవన నిర్మాణం, ఆసుపత్రుల్లోని సిబ్బంది, వైద్యులు, రోగుల సంఖ్య వారికి అవసరమైన వసతులతో పాటు పారిశుద్ధ్యం, భద్రతా ప్రమాణాలు, సంస్థలో నిర్వహించే వివిధ విభాగాలకు అవసరమైన అనుమతులు ఒకటేంటి సంస్థకు సంబంధించిన ప్రతి ఒక్క విషయంలో స్పష్టత, నాణ్యత ప్రమాణాలను పొందిన సంస్థకు ఇది గుర్తింపు నిస్తుంది. లేని ఆసుపత్రుల్లో వాటి లోపాల సవరణకు తీసుకోవాల్సిన చర్యలను తెలుపుతుంది. ఎన్‌ఏబీహెచ్ సంస్థ గుర్తింపు పొందినట్లయితే కొంత నిధులతో పాటు ఆ సంస్థలో ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాల పర్యవేక్షణ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది.

రిమ్స్ అధికారుల సంతోషం

● **ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు**

హెల్త్ యూనివర్శిటీ రిమ్స్‌కు నిధులు మంజూరు చేయడంపై రిమ్స్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రిమ్స్ డైరెక్టర్ శశిధర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ ఆసుపత్రి అభివృద్ధి.. నాణ్యతా ప్రమాణాల మెరుగుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, తాము చేస్తున్న కృషికి మరింత ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్యకు, డీఎంఈ సుబ్బారావు, ఏడీఎంఈ బాబ్జీతో పాటు ఉన్నతాధికారులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

పట్టణాలకు.. మరో 9241 ఇళ్లు

» సబ్సిడీ రూ.2.50 లక్షలు » రుణం రూ.75 వేలు

» లబ్ధిదారుని వాటా రూ.25 వేలు » త్వరలో మార్గదర్శకాలు

కడప సెవెన్‌రోడ్స్, జనవరి 6 : దేశంలో అందరికీ ఇల్లు అని కేంద్రం, ఇల్లు లేని వారే ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళుతున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కొన్ని పథకాలు, కేంద్రం సహకారంతో మరికొన్ని పథకాలు అమలవుతున్నాయి. తాజాగా ప్రధానమంత్రి ఆవాజ్ యోజన (పీఎంఏవై) కింద పట్టణాలకు మరిన్ని ఇళ్లు మంజూరు చేసింది. అందులో కడప జిల్లాలో కడప నగర పాలక సంస్థ, 8 మున్సిపాలిటీలకు సంబంధించి 9241 ఇళ్లు వాటాగా దక్కాయి. ఒక్కో ఇల్లు నిర్మాణ వ్యయం రూ.3.50 లక్షలు కాగా ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ రూ.2.50 లక్షలు కాగా, రూ.75 వేలు రుణం, రూ.25 వేలు లబ్ధిదారుని వాటాగా ఉంటుంది. ఇది వరకు ఎన్‌టీఆర్ అర్బన్ కింద కడప, రాయచోటి, మైదుకూరు పట్టణాలకు 1912 ఇళ్లు మంజూరయ్యాయి. ప్రస్తుత కేటాయింపు అదనం.

దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ 2014కు ముందు చతికిలబడ్డ గృహ నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో వేగం పుంజుకున్నాయి. పీఎంఏవై, ఎన్‌టీఆర్ గ్రామీణ, ఎన్‌టీఆర్ రూరల్, ఎన్‌టీఆర్ అర్బన్ కింద గృహాలు మంజూరు చేస్తూ వస్తున్నారు. ఈ మూడు పథకాల కింద ఇప్పటి వరకు దాదాపు 14 వేల గృహాలు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై కింద పట్టణాల్లో, ఇళ్ల నిర్మాణానికి సంకల్పించింది. ఇందులో రాష్ట్రానికి 1,02,977 ఇళ్లు మంజూరు చేయగా, రాష్ట్రంలోని 84 పట్టణాలకు అవకాశాలు కల్పించారు. ఇందులో కడప జిల్లాలోని 8 మున్సిపాలిటీలు,



కడప నగర పాలకసంస్థ ఉండడం గమనార్హం.

జిల్లాకు 9241 ఇళ్లు మంజూరు

పీఎంఏవై కింద 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కడప జిల్లాకు 9241 ఇళ్లు మంజూరయ్యాయి. పట్టణాల్లో స్థలం ఉండి ఇంటిని నిర్మించుకోలేని పేదలకు ఈ పథకం వర్తిస్తుంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని కడప, రాయచోటి, మైదుకూరు పట్టణాలకు మాత్రమే ఈ పథకం కింద 1912 ఇళ్లు మంజూరైన సంగతి తెలిసిందే . ప్రస్తుతం మంజూరైన ఇళ్లు అదనం కానున్నాయి. పీఎంఏవై కింద మాత్రం 11,153 ఇళ్లు మంజూరయినట్లయింది.

లబ్ధిదారుడు భరించాల్సింది లక్ష

ప్రభుత్వం ద్వారా ఎటువంటి గృహ ప్రయోజనం పొందని వారు ఈ పథకానికి అర్హులవుతారు. గృహ నిర్మాణ శాఖ డిజైన్ మేర 30 చదరపు మీటర్ల పరిధిలో గృహ నిర్మాణం ఉంటుంది. ఒక్కో ఇంటిని నిర్మాణానికి రూ.3.50 లక్షల వ్యయం అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష మొత్తం రూ.2.50 లక్షలు సబ్సిడీని భరిస్తాయి. మిగతా లక్షలో లబ్ధిదారుని వాటా రూ.25 వేలు కాగా, రూ.75 వేలు బ్యాంకు రుణంగా అందజేస్తారు. అంటే మొత్తమ్మీద లబ్ధిదారుడు చెల్లించేది ఒక లక్షగా ఉంటుంది. ఈ పథకానికి సంబంధించి నేడో, రేపో మార్గదర్శకాలు వచ్చే అవకాశం ఉంది. మార్గదర్శకాలు అందగా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారుల దరఖాస్తులు, ఎంపిక కసరత్తు ప్రారంభించనున్నారు.

జిల్లాలో పట్టణాలకు ఇళ్లు మంజూరు ఇలా..

కడప -	1553
ప్రొద్దుటూరు -	1270
రాయచోటి -	705
మైదుకూరు -	1450
బద్వేలు -	1530
జమ్మలమడుగు -	676
రాజంపేట -	528
పులివెందుల -	1237
ఎర్రగుంట్ల -	292
మొత్తం -	9241

నేడు ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు

కడప సెవెన్‌రోడ్స్, జనవరి 6:

కడపలో స్కౌట్‌హాల్ గ్రౌండులో

కడప నగరంలోని నమస్తే బోర్డు సమీపంలో ఉన్న స్కౌట్ హాలు గ్రౌండులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఎన్ఆర్ఏ ట్రస్టు ఛైర్మన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఒలంపిక్ అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్ తోట కృష్ణ సహకారంతో ఈ పోటీలు జరగనున్నాయి. వివరాలకు 9985411176, 9985411194 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూలు గ్రౌండులో

రాజంపేటలో ఉన్న శాన్వి ఇంటర్నేషనల్ స్కూలు గ్రౌండులో ముగ్గుల పోటీలు జరుగుతాయి. శాన్వి ఇంటర్నేషనల్ స్కూలు యాజమాన్యం సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు సంబంధించి మరింత సమాచారం కోసం 7799777505, 9985411193 ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

రాయచోటి రాజు స్కూలు మెయిన్ గ్రౌండులో

రాయచోటిలో మదనపల్లె రోడ్డులో ఉన్న రాజు స్కూలు (మెయిన్) గ్రౌండులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. రాజు స్కూలు యాజమాన్యం సహకారంతో నిర్వహించే ఈ పోటీలపై మరింత సమాచారం కోసం 9505021171, 9985411187లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

నిబంధనలు.. బహుమతులు ఇలా..

● ముగ్గుల పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
● చుక్కల ముగ్గు మాత్రమే వేయాలి.
● ముగ్గు, రంగులు ఎవరికివారే తెచ్చుకోవాలి.
● ముగ్గువేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు.
● ఈ పోటీల్లో మొదటి విజేతకు రూ.5 వేలు, రెండవ విజేతకు రూ.3 వేలు, మూడవ విజేతకు రూ.2 వేలు నగదు అందజేస్తారు.

వివాహిత హత్య కేసులో భర్తతోపాటు ఇద్దరు అరెస్టు

జమ్మలమడుగు రూరల్, జనవరి 6 - గత నెల 26వ తేదీ తెల్లవారుజామున కొవెలకుంట్ల రోడ్డు బొరుగులబట్టీ వద్ద కొండారెడ్డి ఇంటిలో అమూల్య (26) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. అందులో భాగంగా ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ కోల కృష్ణన్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మృతురాలి భర్త కసిరెడ్డి ఓబుళరెడ్డి, మామ కొండారెడ్డి, వారికి సహాయం చేసిన తొర్రివేముల నాగేంద్రలను అరెస్టు చేసి విచారించామన్నారు. మృతురాలు అమూల్య ప్రకాశంజిల్లా పామూరు మండలం వగ్గంపల్లె గ్రామానికి చెందినది. ఆరు సంవత్సరాల క్రితం నొస్సంలో ఉన్నకసిరెడ్డి ఓబుళరెడ్డికి పెద్దలు వివాహం జరిపించారు. గత ఆరు సంవత్సరాల క్రితం నొస్సం నుంచి జమ్మలమడుగులో నివాసం ఏర్పాటు చేశారు. కుటుంబ కలహాలతో తరచూ గొడవ పడేవారు. మృతురాలి మామ కొండారెడ్డి తన కుమారున్ని పథకం ప్రకారం బెంగుళూరుకు పంపి కోడలు అమూల్యను కొట్టిచంపారు. హత్య చేసుకుందని చిత్రీకరించేదుకు కొండారెడ్డి, అక్కడే పనిచేస్తున్న నాగేంద్రను ఉపయోగించుకుని తనకు సహాయం చేస్తే రూ.లక్ష ఇస్తానని చెప్పి ముందుగా ఆ వ్యక్తికి రూ.20 వేలు అందించి ప్యానుకు ఉరివేసుకుందని చెప్పేందుకు చిత్రీకరించారు.ఈ హత్య కేసుకు సంబంధించి పరారీలో ఉన్నవారిని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

అంజన్న దర్శనం నా అదృష్టం : కలెక్టర్




గండి ఆంజనేయస్వామి సన్నిధిలో కలెక్టర్ బాబూరావునాయుడు, సతీష్‌రెడ్డి, అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

చక్రాయపేట, జనవరి 6: రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గండి అంజన్న క్షేత్రాన్ని దర్శించుకోవడం అదృష్టమని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. ఆయన గండి ఆంజనేయస్వామిని శనివారం దర్శించుకున్నారు. కలెక్టర్‌తో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. వారికి సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ఆహ్వానించగా, పూజారులు కేసరి, రాజారమేష్ స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. కలెక్టర్‌కు శాలువా కప్పి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఆంజనేయస్వామి చరిత్ర, మహిమలను అడిగి తెలుసుకున్నారు. బ్రిటీష్ కలెక్టర్ సర్ థామస్ మన్రోకు మకరతోరణం కనిపించినట్లు కడప గెజిట్‌లో రాశారని తెలపగానే ఆయన అద్భుతమన్నారు. జిల్లాలో ఇంతటి పుణ్యక్షేత్రం ఉందని తెలియదని అద్భుతంగా ఉందన్నారు. అనంతరం గండిలో 135 అడుగుల విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు, పర్యాటకులు వస్తే వారిని ఆకర్షించే విధంగా గండిని తయారు చేయాలని, నిత్యాన్నదానం ప్రవేశపెడుతున్నట్లు సతీష్‌రెడ్డి తెలియజేశారు. చాలా బృహత్తర కార్యక్రమమని నా సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

గత అనుభవంతో ముందుకు

» జిల్లా గ్రంథ్యాయ సంస్థ చైర్మన్ రామకోటిరెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న రామకోటిరెడ్డి

కడప, ఐటీఐసర్కిల్ జనవరి 6 : గత అనుభవంతో జిల్లాలోని గ్రంథాలయాలను ప్రభుత్వ సహాయ సహభకారాలతో అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకోటిరెడ్డి అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రామకోటిరెడ్డి శనివారం రెండవసారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను 3 సంవత్సరాల పాటు చైర్మన్‌గా పనిచేశానన్నారు. అప్పటి ప్రభుత్వం, పాలక మండల సభ్యుల సహాయ సహకారాలతో జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. ఆ అనుభవంతోనే తన పదవి కాలంలో గ్రంథాలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 56 గ్రంథాలయాలు ఉన్నాయని అందులో కేవలం 6 గ్రంథాలయాలు మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన 40 వాటిని కూడా సొంత భవనాలకు మార్చడానికి కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది కొరత కూడా ఉందని వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం సూమారు 2 కోట్లు నిధులు కూడా విడుదల చేసిందని వాటిని సక్రమంగా ఖర్చుచేసి అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. నగరంలోని పాతరిమ్స్‌లో గ్రంథలయం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించిదని దానిలో డిజిటల్ లైబ్రరీని నిర్మిస్తామన్నారు. తనకు పదవి రావటానికి కృషి చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా మంత్రికి, జిల్లా టీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుబ్రమణ్యం, సిబ్బంది చైర్మన్‌ని సత్కరించారు.

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలి

» ఓఎస్‌డీ నయీమ్ అస్మి

వల్లూరు, జనవరి 6 : పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఓఎస్డీ నయీమ్ అస్మి అన్నారు. శనివారం ఏపీఎస్‌పీఎఫ్ ఆధ్వర్యంలో 2018 మోటివేటింగ్ సైకిల్ ర్యాలీ గత నెల 27న శ్రీకాకుళంలో మొదలైంది. సుమారు 1200 కిలోమీటర్ల మేర జరిగిన సైకిల్ ర్యాలీ శనివారం వల్లూరు మండలానికి చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక వేదాస్ పాఠశాలలో వారికి ఓఎస్డీ నయీమ్ అస్మి, కమాండెంట్ రాయలసీమ బీవీ రామిరెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులరెడ్డి, డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, వేదాస్ పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ శివరామిరెడ్డి, దిలీప్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఓఎస్డీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని ఏదోక రూపంలో కాలుష్యం చేస్తున్నారన్నారు. కాలుష్యం వల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సైకిల్ తప్పనిసరిగా విధిగా వాడాలన్నారు. సైకిల్‌లో కాసేపైనా శారీరక ఆరోగ్యం పెంచుకోవాలన్నారు. ఇక్కడ తమ సైకిల్ ర్యాలీ ఉద్దేశ్యం కాలుష్యాన్ని నియంత్రించాలని ఉద్దేశ్యంతోనే ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉంది కాబట్టి ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం ఓఎస్డీ శివరామిరెడ్డి జెండాను ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీలో స్థానిక ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, వేదాస్ పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మధీరజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వల్లూరు వద్దకు రాగానే బస్టాపు వద్ద ఆదర్శ పాఠశాల విద్యార్థినులు స్వాగతం పలికారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్డీ నయీమ్ అస్మి, జెండాను ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభిస్తున్న అధికారులు

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



ప్రొద్దుటూరు పశువైద్య చికిత్సా సముదాయమిదే

ప్రొద్దుటూరు రూరల్

వైద్య చికిత్సను మెరుగు పరచేందుకు ప్రాథమిక, జిల్లా ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులని వర్గీకరించి చికిత్సలు చేయడం సాధారణమే. ఈ చికిత్సలు మనుషులకే కాదు పశువులకు, జంతువులకూ కూడా అందు తున్నాయి. ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల ఆవరణలో ఉన్న పశువైద్య చికిత్సాలయంలో సూపర్ స్పెషాలిటీ వైద్యంతో పాటు ఆధునిక పరికరాలతో అత్యవసర చికిత్సలు చేస్తున్నారు. ఇందు కు అవసరమయ్యే ఒక్కోపరికరం లక్షల రూపాయలు విలువ చేస్తుంది. వాటి ద్వారా పశువుల జబ్బును గుర్తిస్తున్నారు. ఈ చికిత్సా కేంద్రంలో మెడిసిన్, సర్జరీ(శస్త్ర చికిత్సలు), గర్భకోశ విభాగాలుగా విభజన చేశారు. ప్రతి విభజనలో ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లతో పాటు పశువైద్య విద్యనందించే విద్యార్థులు, సహాయకులు పశువులు, జంతువులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ కేంద్రంలో చికిత్స పొందేందుకు ప్రొద్దుటూరుతో పాటు జిల్లాలోని వివిధ మండలాలు, ఇతర జిల్లాల నుంచి కూడా జంతుప్రేమికులు, పశుపోషకులు వచ్చి చికిత్సలు చేయించుకొని వెళ్ళడం జరుగుతోంది. రాష్ట్రంలో ఇలాంటి వైద్య సౌకర్యాలు ఎక్కడా లేవని ప్రొఫెసర్లు, జంతుప్రేమికులు చెబుతున్నారు. ఈ ఆర్థిక ఏడాది తొమ్మిది నెలలలోపే 3వేలకు పైగా పశువులకు చికిత్సలు అందచేశారు. ప్రతిరోజు ఓ మేజర్ ఆపరేషన్ చేస్తూ పశువులకు మెరుగైన చికిత్సలు నిర్వహిస్తున్నారు.



● మెరుగైన చికిత్స అందుతోంది

- శంకర్, సున్నపుబట్టివీధి, ప్రొద్దుటూరు

మేము కుక్కను పెంచుతున్నాం. ఈ కుక్కకు ఎలాంటి జబ్బులు, గాయాలైనా ఇక్కడికే తీసుకు వచ్చి చికిత్స చేయిస్తాం. ఈ పశు వైద్యశాల పట్టణానికి చాలా దూరంగా ఉన్నా కుక్కకు అవసరమైన వైద్యాన్ని అందిస్తుండడంతో ఇక్కడే వైద్యం చేయిస్తున్నాను.



● అన్ని పశువులకు వైద్యం

- రవి, ప్రకాష్‌నగర్

నేను మేకలను, కోళ్లను పెంచుతున్నాను. ఏ జంతువులకు జబ్బు వచ్చినా ఇక్కడికే తీసుకు వస్తాను. వైద్యులు అవసరమైన మందులు, శస్త్రచికిత్సలు చేసి జీవాల ప్రాణాలను నిలుపుతున్నారు.

పశువులకూ సూపర్ స్పెషాలిటీ వైద్యం

సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో వ్యాధుల నిర్ధారణ



గుర్రానికి ఎండోస్కోప్‌తో పరీక్ష

కంటి సమస్యలను గుర్తించేందుకు ఆప్తాల్మోస్కోప్, స్కానింగ్, ఎక్స్‌రే, ఎండోస్కోప్ తదితర పరికరాల ద్వారా పశువుల ఆరోగ్య సమస్యలను గుర్తించడం జరుగుతోంది.

● సర్జరీ, గర్భకోశ చికిత్సలోనూ ప్రత్యేకతలు

సర్జరీ విభాగంలో నిత్యం ఒకటి, రెండు మేజర్ శస్త్ర చికిత్సలను వైద్యులు చేయడం జరుగుతోంది. బొబ్బిలికి చెందిన ఓ వ్యక్తి తను పెంచుకు కుక్కకు ఓ కన్ను దెబ్బతిని చూపు కోల్పోయింది. అతను చెన్నయ్‌లో కుక్కకు చికిత్స చేసినా చూపు రాలేదు. చివరకు ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల చికిత్సాలయాలకు వచ్చి చికిత్స చేయించగా చూపు రావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేసినట్టు ప్రిన్సిపాల్ ఆనంద కుమార్ తెలిపారు. మూడు మాసాల కోతిని మరో పెద్ద కోతి కొరకడంతో చిన్న కోతిలోని పేగులన్నీ బయటకు రావడంతో వాటిని సరి చేసి ఆపరేషన్ చేశారు. ఈ చికిత్సాలయంలో పశువుల కాళ్ళకు దెబ్బతింటే మనుషుల్లాగా రాడ్‌లను వేసి చికిత్స చేయడం జరుగుతోంది. కోడి, ఎద్దు తదితర జంతువులకు క్యాన్సర్ లాంటి భయంకరమైన జబ్బులు, గొర్రెల్లో హెర్నియా తదితర చికిత్సలను చేయడం జరుగుతోంది.

● ఈచికిత్సాలయంలో పశువుల చికిత్సలో ఇన్‌పేషంట్, అవుట్‌పేషంట్‌గా నమోదు చేయడం జరుగుతోంది. ఇన్‌పేషంట్‌గా పశువులను కొద్దిరోజుల పాటు ఉంచేందుకు ప్రత్యేక గదులు, పశువుల యజమానులు ఉండేందుకు కూడా వసతులు ఉన్నాయి.



ఎనుముకు స్కానింగ్ చేస్తున్న వైద్యుడు

● చికిత్సా విధానంలో నూతన టెక్నాలజీ

సాధారణంగా మహిళలు గర్భం దాలిస్తే పిండం ఏదశలో ఉందని పరిశీలించేందుకు ఆల్ట్రాసౌండ్ పరికరాన్ని వినియోగించడం సర్వసాధారణం. ఇలాంటి పరికరాన్ని పశువులకు, జంతువులకు వినియోగిస్తూ వాటి శరీరం లోపలి భాగాలను గుర్తించడం జరుగుతోంది.



● మరిన్ని వసతులకు ప్రతిపాదనలు

-ఆనందకుమార్, కళాశాల డీన్

పశు వైద్య చికిత్సాలయంలో మరిన్ని వసతులకు ముఖ్యంగా పెద్ద జంతువులకు ఎక్స్‌రే తీయాలంటే కష్టంగా ఉండడంతో డిజిటల్ ఎక్స్‌రేకు ప్రతిపాదనలను యూనివర్సిటీకి పంపాను. ఈ పరికరం ద్వారా పశువులు ఉన్న వద్దకే ఎక్స్‌రేను తీసుకువచ్చేందుకు అనువుగా ఉంటుంది. అలాగే పశువులు, గుర్రాలకు టిబీ సోకితే ఇతర జంతువులకు ఆ జబ్బు పాకుతుంది. అలాగే రేబిస్ వైరస్ వచ్చిన కుక్కల వలన ఇతర జంతువులకు సోకుంది. ఇలాంటి జంతువులకు ప్రత్యేక వసతులు కల్పించాలని ప్రతిపాదనలు పంపాను.

కుక్క కంటిని పరీక్షిస్తున్న వైద్యుడు

కోతికి ఆపరేషన్ చేస్తున్న వైద్యుడు



నమో నల్లకొండ నరసింహా..

శ్రీనల్లకొండ లక్ష్మీనరసింహస్వామికి పూర్వవైభవం

పర్యాటక కేంద్రంగా లక్ష్మీనరసింహస్వామి కొండ



లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

బి.కోడూరు

మండల పరిధిలోని ఎర్రిఓబన్న బావి సమీపాన తూర్పు కొండలో స్వయంగా వెలసిన శ్రీ నల్లకొండ లక్ష్మీనరసింహస్వామి పూర్వ వైభ వం అందుకుంటున్నారు. వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతం దుర్భిక్షంతో అల్లాడుతున్న సమయంలో ఈ ప్రాంత ప్రజలను కరుణించి ఈ ప్రాంతాన్ని కాపాడటానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఒక యాదవరాజుకు ప్రత్యక్షమై, నీవు వెనుతిరిగి చూడకుండా నీ గ్రామానికి వెళ్లి మేళ తాళాలతో వచ్చి నన్ను తీసుకువెళ్లి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించాలని కోరారు. స్వామి పలికిన పలుకులకు యాదవరాజు కొంత దూరం నడిచిన తరువాత వెనుతిరిగిన తక్షణమే శిలా రూపంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి యాదవరాజుకు దర్శనమిచ్చాడు. నాటి నుంచి నేటివరకు ప్రాంతం దుర్భిక్షం నుంచి సుభిక్షం గామారిందని, శ్రీనల్లకొండయందు స్వయంభువుగా వెలసిన శ్రీనల్లకొండ లక్ష్మీనరసింహస్వామి స్థలపురాణం ద్వారా తెలిసింది. నాటి నుంచి నేటివరకు స్వయంభుగా వెలసిన స్వామివారికి క్రమం తప్పక ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ చతుర్దశినాడు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం, కొండ, చెట్లు, కొండపైన గాలిమరలు ఉండటంతో పర్యాటక కేంద్రంగా లక్ష్మీనరసింహస్వామి కొండని చెప్పవచ్చు. లక్ష్మీనరసింహస్వామి గుడికి పైభాగాన కొండమీద స్వామి వారి పాదం ఉంది. అక్కడ నిత్యం నీరు ప్రవహిస్తూ ఉంటాయి.



స్వామివారికి నిత్య పూజలు

నరసింహాచారి, ఆలయ పూజారి

లక్ష్మీనరసింహస్వామి కొండకు విచ్చేస్తున్న భక్తుల కోసం నిత్యం పూజలు నిర్వహిస్తున్నాం. విశేషంగా భక్తులు విచ్చేయడంతో అన్నప్రసాదాలు అందిస్తున్నాం.

స్వయంభుగా వెలిసిన శిలకు ఆలయ నిర్మాణం

కేవీ సుబ్బారెడ్డి, కమిటీ అధ్యక్షుడు, పాయలకుంట్ల



స్వయంభుగా వెలసిన శ్రీ నల్లకొండ లక్ష్మీనరసింహస్వామి శిలకు దాతల సహకారంతో రూ.20లక్షలతో ఆలయం నిర్మిస్తున్నాం. అంతేగాకుండా రూ.5లక్షలతో పూజారి నివాసానికి రూము ఏర్పాటు చేసి ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.



నేటికీ చెక్కు చెదరని

బ్రిటీష్ కాలంనాటి భవంతులు




నాడు రూ.20లతో బాలపల్లె అడవిలో బ్రిటీష్‌కాలంలో నిర్మించిన అతిథి గృహం, బాలపల్లె అటవీశాఖ కార్యాలయం

రైల్వేకోడూరు

జిల్లాలోని బాలపల్లె అడవులలో బ్రిటీషు కాలం నాటి భవనాలు, అతిథిగృహాలు ఎన్నో ఉన్నాయి. అవి నేటికి చెక్కు చెదరలేదు. బాలపల్లెఅడవిలో పర్యాటకులు, అధికారులకోసం 1920 బ్రిటీష్ కాలంలో అతిథి గృహాలు నిర్మించారు. దీని నిర్మాణం కోసం అప్పట్లో కేవలం రూ.20 ఖర్చు అయినట్టు చరిత్ర చెబుతోంది. సున్నం, బెండింగురాళ్లు, పాలు తదితర పదార్థాలతో నిర్మించారు. 2004లో తిరుపతి కన్జర్వేటర్ బుల్లయ్య ఆధ్వర్యంలో అతిథి గృహాలకు మరిన్ని హంగులు చేయించి ఇక్కడ నర్సరీ ఏర్పాటు చేయించారు. మామిడి తదితర రకాల మొక్కలు పెంచుచూ అతిథి గృహంలో పర్యాటకులు సేద దీరేందుకు వీలుగా నీటి కొలనుతో పాటు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉంది. అతిథి గృహాలకు వెళ్లాంటే కోడూరు నుంచి తిరుపతి మార్గంలో 23 కిలోమీటరు వద్ద కుక్కలదొడ్డి నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో బ్రహ్మజముడు అనే మొక్క లున్నాయి. అడవి చూడడానికి అధికారులు చిన్న పగోడాలు నిర్మించారు. కోడూరులో ఎర్రచందనం చెట్లు అధికంగా ఉన్న కారణంగా బ్రిటీష్ దొరలు కోడూరులో, బాలపల్లెలో అతిథి గృహాలను నిర్మంచారు. అలాగే కోడూరు పట్టణంలో అటవీ శాఖ కార్యాలయాలు, అతిథిగృహాన్ని మూడింటిని 1919 లో నిర్మించారు. ఇవి నేటికి చెక్కుచెదరలేదు. అదేవిధంగా రైల్వేకోడూరులో 1885లో బ్రిటిష్ వారు నిర్మించిన దక్షిణాంధ్రలూథరన్ చర్చి నేటికీ దర్శనమిస్తోంది.



కోడూరులో బ్రిటీష్‌కాలంలో నిర్మించిన అటవీశాఖ అతిథిగృహం



పర్యాటకుల కోసం నిర్మించిన పగోడా



రాష్ట్ర ఖజానాకు

కల్పతరువు



అరుదైన సంపద ఎర్రచందనం

రైల్వేకోడూరు

రాష్ట్రంలో అత్యంత విలువైన అరుదైన ఎర్రచందనం వృక్షాలు రైల్వేకోడూరు అటవీప్రాంతంలో ఉన్నాయి. బ్రిటీష్ కాలంలో రైల్వేకోడూరు, బాలపల్లె అటవీ రేంజ్‌లు ఏర్పాటుచేశారు. శేషాచలం, వెలుగోడు, పాలకొండలు, పెనుశిల తదితర అడవులలో ఎర్రచందనంచెట్లు దట్టమైన అటవీ ప్రాంతంలో పెరుగుతున్నాయి. అటవీశాఖ అనుమతితో ఎర్రచందనంతో గ్లాసులు, వివిధరకాల బొమ్మలు, గృహోపకరణాలు తయారు చేస్తారు. కడప, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో ఎర్రచందనం వృక్షాలు విస్తారంగా ఉన్నాయి. ఎర్రచందనం విలువైన సంపద అని ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించింది. దీని విశిష్టత తెలుసుకున్న పాన్, ˇ దేశాల్లో సంగీత పరికరాలు తయారుచేసి కొత్తగా పెళ్లియిన వారికి బహుమతిగా ఇస్తారు. అందుకోసం విదేశాలకు ఈ వృక్షాల దుంగలను స్మగ్లర్లు అక్రమంగా తరలించి కోట్లు గడిస్తున్నారు. విదేశాల్లో ఎర్రచందనంకు మంచి డిమాండ్ ఉంది. శెట్టిగుంట, లక్ష్మీగారిపల్లె గ్రామానికి చెందిన కొందరు బొమ్మలతయారీదారులు అటవీశాఖ అనుమతితో ఎర్రచందనంతో బొమ్మలు తయారు చేస్తున్నారు. గతం లో ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శెట్టిగుంటలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. అపుడు శెట్టిగుంటలో తయారు చేసిన బొమ్మలు తీసుకువెళ్లి అప్పటి అమెరికా దేశ అధ్యక్షులు బిల్ క్లింటన్‌కు శెట్టిగుంట చెక్క బొమ్మను బహుమతిగా ఇచ్చారు. ఇప్పటికీ అమెరికాలోని వైట్‌హౌస్‌లో శెట్టిగుంట చెక్కబొమ్మ ఉందని ఈ ప్రాంత బొమ్మల తయారీ కార్మికులు చెబుతున్నారు. రైల్వేకోడూరు, బాలపల్లె అడవుల్లో కొన్ని లక్షల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయి. రైల్వేకోడూరు అడవుల్లో అనేక రకాలైన ఔషధమొక్కలు పెర్రీత, అడవిపండ్లు లభిస్తాయి. కోడూరు పట్టణం లోని వెంకటేశ్వరపురం సమీపంలో ఎర్రచందనం చెట్లను బ్రిటీష్ హయాంలో నాటారు. ఇక్కడ పర్యాటలకు కోసం పార్కు కూడా ఏర్పాటు చేశారు.



ఎర్రచందనం వృక్షాలు




ఎర్రచందనంతో తయారుచేసిన గ్లాసులు, రాజు-రాణి బొమ్మలు



అడవిలో పెర్రీత చెట్టు



ఎర్రచందనం వృక్షాలు



కోడూరులో ఎర్రచందనం పార్కు



ఎర్రచందన లక్ష్మీదేవి ప్రతిమ

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడ తాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలు న్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ మిల్టన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్సు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టర్లు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టస్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్డమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధక శక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కలైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహ నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచి కరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లీచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

షుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్ కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరాణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
a) Who is the speaker of these lines ?
Ans: Mr. Henry slater
b) Whom does 'they' denote?
Ans: Elizabeth and Ben Jordan
c) Why did the speaker doubt about their arrival ?
Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
a) Who is the speaker ?
Ans: Mrs.Slater
b) Who are these words addressed ?
Ans: Mr. Slater
c) What does 'they' denote ?
Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
a) What does 'for ages' mean?
Ans: for so long
b) 'They refer to ? '
Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
a) Who is the speaker ?
Ans: Victoria
b)It refers to _______?
Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
a) Which phrase gives the meaning to wear ?
Ans: put on
b) Who is the speaker ?
Ans: Amelia Slater
c) Who had to put them on?
Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
a) Who said this ?
Ans: Victoria
b) Why was the speaker happy?
Ans: Because her grandpa was not dead
c) Why was it assumed that grandpa was dead?
Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
a) Who shared the things between them?
Ans: Amelia ad Elizabeth
b) Why did they share things?
Ans: Because they thought that their father died
c) Whose mother died ?
Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
a) Who is the speaker ?
Ans: The potter
b) Whom did he want to catch ?
Ans: The donkey
c) What did he want to do with him?
Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
a) Who is tall ?
Ans: The horse
b) Why did the potter sigh ?
Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
a) Who does 'they' refer to ?
Ans: People
b) Who is humble ?
Ans: The Potter
c) Why did they think that he is humble?
Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
She hasn't come her for ages
4) Set foot : Enter
He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
They get their eye on money
7) Give away : Give without expecting anything in return
He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
Her might is nothing short of a lion's
10) For certain : Surely
For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

రైల్వేకోడూరు

నియోజకవర్గం

రైల్వేకోడూరు - పెనగలూరు - చిట్వేలి

వైభవంగా త్యాగరాజుస్వామి ఆరాధనోత్సవాలు

రైల్వేకోడూరు, జనవరి.6 : పట్టణంలోని త్యాగరాజస్వామి ఆలయంలో నాయీబ్రాహ్మణులు శనివారం వైభవంగా ఆరాధనోత్సవాలు నిర్వహించారు. స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు రవిశంకర్, సుబ్బరాయుడు, సుబ్బయ్య, లక్ష్మీపతి, పురుషోత్తం పాల్గొన్నారు.



సంక్షిప్తం



వార్షికోత్సవంలో శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

ఆడపిల్లలు ఉన్నత చదువులు చదవాలి

రైల్వేకోడూరు రూరల్, జనవరి.6 : ఆడపిల్లలు ఉన్నత చదువులు చదవాలని రిటైర్డ్ డిప్యూటీ డీఈవో డాక్టర్ పురం శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 47వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో చదివిన పిల్లలు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తారన్నారు. అనంతరం ఇటీవలే విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ అందుకున్న పురం శ్రీనివాసులును ప్రిన్సిపాల్ చక్రపాణి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాములపాటి సుబ్బరాయుడు, పీడీ శారదా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆటపాటలతో విద్యార్థినీ, విద్యార్థులు అదరగొట్టారు.



స్వచ్ఛభారత్‌లో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

ఓబులవారిపల్లె, జనవరి.6 : మండలంలోని చిన్నఓరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంతరాజుపేట ఉద్యాన కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్‌లో భాగంగా పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రత చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు తొలగించారు.. పైగా పిచ్చి మొక్కలు మొలవ కుడా మందులను పాఠశాల పిచ్‌కారీ చేశారు. బి.కమ్మపల్లె పంచాయతీలో దేవాలయ ఆవరణ శుభ్రపరిచి కంప చెట్లు తొలగించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ బి.లేమాజ్యప్రియ, డాక్టర్ వీఎన్‌పి శివరామకృష్ణ, డాక్టర్ యువరాజ్, డాక్టర్ పి.శ్యామ్‌సుందర్‌రెడ్డి, డాక్టర్ అమర్‌నాధ్‌రెడ్డి, డాక్టర్ హేమశరత్‌చంద్ర పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం



కోడూరు జన్మభూమిలోమాట్లాడుతున్న ప్రకాష్‌నాయుడు



పెనగలూరులో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



పుల్లంపేటలో మాట్లాడుతున్న ప్రకాష్‌నాయుడు

రైల్వేకోడూరు రూరల్, జనవరి.6 : పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు అన్నారు. శనివారం మండలంలోని రాఘవరాజుపురం గ్రామంలో ఎంపీడీవో ఎ.వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేయాలని అపరభగీరధుడిగా ముఖ్యమంత్రి ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రమిస్తున్నారన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుక, సామూహిక సీమంతాలు నిర్వహించారు. అదే విధంగా మండలంలోని ఉర్లగట్టుపోడు గ్రామంలో తహాశీల్దార్ చంద్రాయుడు అధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికారులు వెళ్ళి వారి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. వృద్ధాప్య పింఛన్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుక, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి-మాఊరు స్పెషల్ ఆఫీసర్ వెంకటకృష్ణ, సర్పంచ్‌లు కడప శ్రీధర్, దొంతిరెడ్డి సుబ్బమ్మ, డిప్యూటీ తహాశీల్దార్ మోహన్‌కృష్ణ, ఈవోపీఆర్‌డి సంజీవరావు, ఎంపీపీ అనసూయమ్మ, తెలుగుదేశం నాయకులు చేనేపల్లె చిన్న, వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జన్మభూమి కార్యక్రమం

పెనగలూరు, జనవరి.6 : మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గ్రామాలలోని సమస్యలపై ప్రజల ద్వారా వినతులు స్వీకరించారు. మధ్యాహ్నం తరువాత ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు రూపాల్లో ప్రదర్శించిన సాంఘిక, పౌరాణిక నాటకాలు గ్రామప్రజలతో పాటు అధికారులను అబ్బురపరిచేలా ఆకట్టుకున్నాయి. ఒకనాకొ దశలో ప్రత్యేక అధికారి కూడా విద్యార్థుల డ్యాన్స్‌కార్యక్రమానికి స్టెప్పులు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. అనంతరం పెన్షన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇర్షాద్‌బేగం, వైస్ ఎంపీపీ కె.వెంకటరెడ్డి, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం..

పుల్లంపేట, జనవరి.6 : రాష్ట్ర విభజన తరువాత లోటుబడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని రాష్ట్ర మాంసం ఉత్పత్తి శాఖ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడులు పేర్కొన్నారు. శనివారం ఆయన అనంతయ్యగారిపల్లె, జాగువారిపల్లె గ్రామ పంచాయతీల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ ఏ సమస్యఅయినా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తాము జన్మభూమి నియోజకవర్గ పరిశీలకుడిగా వచ్చానని, ఈ నెల 11లోపు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ఆ తరువాత ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో ఆయన దృష్టికి తీసుకెళ్ళి



ఓబులవారిపల్లెలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరాజు

పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటసుబ్బమ్మ, స్పెషల్ ఆఫీసర్ సుబ్రమణ్యం, తహాశీల్దార్ గౌరీశంకర్, ఎంపీడీవో ఎస్‌ఎండీ హుస్సేన్, అధికారులు పాల్గొన్నారు.

రాళ్ళచెరువుపల్లెలో జన్మభూమి

ఓబులవారిపల్లె, జనవరి.6 : మండలంలోని రాళ్ళచెరువుపల్లెలో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. సర్పంచ్ పోలిపాపిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో సర్పంచ్ పోలిపాపిరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక జన్మభూమి గ్రామసభలు అన్నారు. అధికారులే తమ వద్దకు వచ్చి సమస్యలు పరిష్కారానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇప్పటి వరకు పంచాయతీ పరిధిలో ఎంత మందికి వృద్ధాప్య పింఛన్‌లు రాలేదో వాటిపైన అర్జీలు ఇవ్వాలని కోరారు. అనంతరం సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఎంపీడీవో వెంకటసుబ్బయ్యతో పాటు తహశీల్దార్ నరసింహులు,స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాధ్‌రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు పాల్గొన్నారు.

మాంసం విక్రయాల్లో నిబంధనలు పాటించాలి





సమావేశానికి హాజరైన మాంసపు దుకాణ యజమానులు, సమావేశంలో మాట్లాడుతున్న చంద్రదండు ప్రకాష్‌నాయుడు,

రైల్వేకోడూరు, జనవరి.6 : మాంసం విక్రయాల్లో నిబంధనలు తప్పక పాటించాలని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర మాంసం ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌చంద్రదండు ప్రకాష్‌నాయుడు హెచ్చరించారు. శనివారం రైల్వేకోడూరులో మాంస దుకాణాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు మాంసంతో ఊరగాయల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఒక డ్వాక్రా మహిళ నెలకు రూ.10వేలు సంపాదించుకునే విధంగా వీలు కల్పించారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో ప్రకటించనున్నారని తెలిపారు. నాణ్యత గల మాంసాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర మాంసం ఉత్పత్తుల సంస్థను నిర్వీర్యం కాకుండా కట్టుదిట్టంగా అమలు చేసేందుకు కృషి చేశారన్నారు. మాంసం దుకాణాల యజమానులు ప్రతి ఏడాది తమ లైసెన్సులను రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పన కృష్ణయ్య, ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, పశువైద్యాదికారిశ్రీకాంత్‌బాబు, గ్రామ కార్యదర్శి శివశంకర్‌రాజు పాల్గొన్నారు.

కోడూరులో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు

రైల్వేకోడూరు, జనవరి.6 : సంక్రాంతి తరువాత రైల్వేకోడూరు మండలంలో ప్లాస్టిక్ నిషేధిస్తున్నట్లు రైల్వేకోడూరు సర్పంచ్ తిప్పన కృష్ణయ్య, ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌రాజులు శనివారం వెల్లడించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని, దీనిని వెంటనే నిషేదించాలని పంచాయతీ తీర్మానించిందని, ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:హలో
సిద్ధేశ్వర : ఎంసీఏ

ఏఎస్ఆర్ :ఒక్క క్షణం
శ్రీక్రిష్ణ :2 కంట్రీస్
లవ:ఫిదా



ఎస్ఎఫ్ఐ మహాసభల కరపత్రాలు విడుదల

రాజంపేట టౌన్, జనవరి.6 : ఈ నెల 30, 31వ తేదీల్లో ప్రొద్దుటూరులో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేష్ శనివారం రాజంపేటలో విడుదల చేశారు. విద్యార్థి రంగ సమస్యలపై చర్చించి కర్తవ్యాలను రూపొందించేందుకు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న ఆర్‌యుపీపీ నాయకులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

రాజంపేట టౌన్, జనవరి.6 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆర్‌యుపీపీ నేతలు డిమాండ్ చేశారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్‌యుపీపీ జిల్లా అధ్యక్షుడు ఎ.నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు, ఎన్జీవోలు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భాషా పండితులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్‌యుపీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి.శివారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణ, అదనపు కార్యదర్శి సత్తార్‌హుస్సేన్, నారాయణరాజు, రామిగంగిరెడ్డి, నారాయణ, ఓబయ్య, జ్యోతిర్మయి, జయంతి, కరిముల్లా, దావునాయక్ పాల్గొన్నారు.

తండ్రి వర్ధంతి వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తి సీవీ నాగార్జున్‌రెడ్డి

వీరబల్లి, జనవరి6: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ నాగార్జున్‌రెడ్డి తండ్రి అయిన తండ్రి శ్రీరాములరెడ్డి 11 వ నెల వర్ధంతి వేడుకలకు శనివారం హాజరై నివాళులర్పించారు. ఆయన స్వగ్రామమైన గడికోటకు వచ్చి ఈ సందర్భంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అలాగే తండ్రి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని మామగారి కుటుంబమైన దివంగత ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాధరెడ్డి కుటుంబానికి విచ్చేశారు. ఆ కుటుంబంలో మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రాజేంద్రనాధరెడ్డి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపి పలు విషయాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీపీ పవన్‌కుమార్‌రెడ్డి, పలువురు జిల్లా జడ్జులు, న్యాయవాదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోడూరులో అవినీతి తిమింగళాలు ఎన్నో..

రైల్వేకోడూరు, జనవరి 6: రైల్వేకోడూరులో ఉద్యోగాలు వెలగబెట్టాలంటే అధికారులు ముందుంటారు. ఇక్కడికిరావడానికి నాయకులతో చెప్పించి మరీవస్తుంటారు. చాలామంది ఉద్యోగులు తిరుపతిలోనే నివాసాలు ఉంటున్నా వారికి రాజకీయంగా పలుకుబడికలిగిన వ్యక్తులేకావడం విశేషం. అదేకాకుండా కాంట్రాక్టర్లు, రియల్‌ఎస్టేట్‌వ్యాపారులు, నాయకులు పూర్తిస్థాయిలో సహాయసహకారాలు ఉన్నాయి. దీంతో రైల్వేకోడూరు ఉద్యోగులకు బంగారుకోడిపెట్టగా మారింది. గతంలో రైల్వేకోడూరులో పంచాయతీరాజ్, వ్యవసాయ, సాంఘీకసంక్షేమం తదితరశాఖ ఉద్యోగులు అవీనితి పాల్పడుతుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రైల్వేకోడూరులో చాపకిందనీరుగా అవినీటి ప్రవహిస్తోంది. దొరికితే దొంగలు...లేకుంటే దొరలుగా రైల్వేకోడూరు తయారైందని చెప్పవచ్చును. ఇటీవల రెవెన్యూశాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న శ్రీరాములు లంచంతీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. దీంతో రైల్వేకోడూరులో అవినీతి అధికారుల గుండెల్లో దడపుట్టింది. చాపకిందనీరుగా అవినీతి రాజ్యమేలుతోంది. ప్రధానంగా రైల్వేకోడూరులోని రెవెన్యూశాఖలో భారీగా ఆన్‌లైన్ వ్యవహారాల్లో అవినీతి



అవినీతిపై ఆరాతీస్తున్న ఏసీబీ అధికారులు(ఫైల్)

సాగుతోంది. గతరెండునెలల కిందట రెవెన్యూశాఖలోనే ఆన్‌లైన్‌లో భూములును చేర్చడంలో ఒక వీఆర్వో సస్పెన్షన్ చేశారు. అది మరవకుముందే ఇదే రెవెన్యూలో అవినీతిపై ఏసీబీ దాడులు చేశారు. భూముల ఆన్‌లైన్ వ్యవహరాల భాగోతాలు జరుగుతున్నాయి. దీంతో అధికారులు, ఆన్‌లైన్‌చేసే వ్యక్తులు, కిందిస్థాయి అధికారులు సొమ్ముచేసుకుంటున్నారు. భూములు ఆన్‌లైన్ చేయడంలో ఒకరిభూములు మరొకరికి మార్చుతున్న తతంగాలు చాలాజరిగిఉన్నాయి. అలాగే భూముల కొలతల విషయాల్లో సరిగ్గా చేయకపోవడంతో బాధితులు రెవెన్యూశాఖాధికారుల చుట్టూ కాళ్లఅరిగేలా తిరుగుతున్నారు. ఇక పంచాయతీరాజ్ వ్యవహారంకు వస్తే పర్సంటేజీలు అధికమొత్తంలో తీసుకుంటున్నారని తెలిసింది. ఈ శాఖలో కిందిస్థాయి నుంచి పైస్థాయివరకు పర్సంటేజీలు తీసుకుంటున్నారని ఈ శాఖ అధికారులపై బోలేడు ఫిర్యాదులు ఉన్నాయని తెలిసింది. ఎంబుక్ పూర్తిచేయాలన్నా డబ్బులు సమర్పించుకోవాల్సిందేనని, సిమెంటురోడ్లు తదితర పనులకు పర్సంటేజీలు అధికారులకు ఇవ్వాల్సిందేనని పలువురు చెబుతున్నారు. ఐసీడీఎస్, మండలపరిషత్, విద్యుత్, విద్యాశాఖ తదితరశాఖల్లో భారీగా తిమింగళాలు ఉన్నాయని వాటిపై ఏసీబీ నిఘాలు పెట్టిఉన్నారని తెలిసింది. మరోనాలుగుశాఖఅధికారులపై ఏసీబీదాడులు జరుగుతాయన్న వార్తలు వినిపిస్తున్నాయి.

అవినీతి అధికారులను వదిలేదిలేదు

అవినీతి అధికారులను వదిలిపెట్టేదిలేదు. జిల్లావ్యాప్తంగా అవినీతి అధికారులపైన దాడులు సాగుతున్నాయి. చాలాప్రాంతాల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపైన దాడులుచేసి జైలుకుపంపాము. అవినీతిపై సమాచారం అందిస్తే తప్పక దాడులుచేసి అవినీతికి కళ్లెంవేస్తాము. ప్రజలు నిర్భయంగా సమాచారాలు అందించాలి. లంచంఇవ్వడం, తీసుకోవడం నేరం. ఎంతటివారినైనా వదిలిపెట్టేదిలేదు.

- నాగరాజు, కడప ఏసీబీ డీఎస్పీ

పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో వీరబ్రహ్మం వేదికపై డీఎస్పీ లక్ష్మీనారాయణ

నందలూరు, జనవరి.6 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో అనేక వమౌళిక సదుపాయాలు కల్పించి పట్టణాలకు ధీటుగా అభివృద్ధి పరిచే దిశగా కృషి చేస్తుందని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం అన్నారు. శనివారం పాటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పది నక్షత్రాల ప్రణాళికను రూపొందించి గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తుందన్నారు. రాజంపేట డీఎస్పీ లక్ష్మీనారా యణ మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా కుటుంబ విలువలు పెంచేందుకు క్రమశిక్షణతో తమ జీవితాన్ని అలవరుచుకొని సమాజ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు ఉంటే పోలీసుశాఖకు తెలిపితే మీ వద్దకే వచ్చి పరిష్కరిస్తామని అన్నారు. అందరూ కలిసి మెలిసి జీవితాన్ని గడపాలని కోరారు. ఎంపీపీ మేడా పద్మజ, సింగిల్‌విండోఅధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ మండలంలో అర్హులందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయడం జరిగిందని ఇంకా అందని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరామరాజు, సర్పంచ్‌జలకం లక్ష్మీదేవి, జన్మభూమి కమిటీ సభ్యులుగాళ సుధాకర్‌రెడ్డి, ముదాం ఇల్లియాస్, నీటి సంఘం అధ్యక్షులు తోట శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లీశ్వరి, ఈవోఆర్‌డి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, హాస్పిటల్ కమిటీ చైర్మెన్‌నరసింహారెడ్డి, హెచ్‌ఎం రామాంజనేయులు, టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, శంకర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చిట్వేలి, జనవరి.6 :మండలంలోని దేవరాయపల్లెకు చెందిన కూని చిన్నమ్మ(56) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం ఎస్ఐ డాక్టర్‌నాయక్ తెలిపారు. ఆస్తితగాదాలే మృతికి కారణంగా చెప్పుకుంటున్నారు. మా చిన్నాన్న శ్రీనివాసులు మా తల్లిని హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించారని హతురాలి కమార్తె కాసారం అరుణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ డాక్టర్ నాయక్ శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెండు మూడు రోజుల క్రితమే చిన్నమ్మ మృతి చెందినట్లు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సిద్దవటంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

సిద్దవటం, జనవరి.6 : సిద్దవటం మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు చాలా ఇక్కట్లకు గురి అవుతున్నారని వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఆధార్ సెంటర్ మీ సేవ కేంద్రంలో ఉండేని గత నవంబర్ నెల 9వ తేదీ నుంచి పనిచేయడం లేదన్నారు. దాదాపు 2నెలలు అవుతున్నా ఇంత వరకు దానిని పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి రోజూ మారుమూల గ్రామాల నుంచి మహిళలు, వృద్ధులు మీసేవ కేంద్రం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమంటున్నారు. సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించండి

పెనగలూరు, జనవరి.6 : ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమేరకు శనివారం మండల ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్‌కు 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం నల్లపురెడ్డిపల్లె గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బి.హరిప్రసాద్, కౌన్సిలర్, ఎ.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు మహమ్మద్‌రఫీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, తెలుగు, ఇంగ్లీష్‌మీడియం తరగతులకు సమానంగా బోదన అవకాశాలు కల్పించాలని, తరగతుల బేదాభిప్రాయాలు లేకుండాఉపకార వేతనాలు మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్‌సి బకాయిలు చేపట్టాలని, కొరత లేకుండా నిరంతరాయంగా త్రాగునీటిసౌకర్యం ఏర్పాటు చేయాలని, బాలికలతో పాటు బాలురు కూడా మరుగుదొడ్లు నిర్మించాలని, వాటి పరిశుభ్రతకు సిబ్బందిని నియమించాలని తదితర అంశాలతో వినతిపత్రం అందించారు.

అమరావతిని రాజధానిగా ఏకపక్షంగా ప్రకటించడం దారుణం

» అభివృద్ధి అంతా అక్కడే చేస్తే సీమగతి ఏమిటి? » సీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి » మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు




మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన మాజీ కార్యదర్శి ఐవైఆర్ క్రిష్ణారావు, హాజరైన విద్యార్థులు, విద్యా సంఘాల నేతలు

కడప వైవీయూ, జనవరి 6 ః అమరావతిని రాజధానిగా ఏకపక్షంగా ప్రకటించడం దారుణమని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు అన్నారు. శనివారం యోగివేమన విశ్వవిద్యాలయంలో రాయలసీమలో హైకోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ (ఆర్‌యూఎఫ్) రాయలసీమ విద్యార్థి సమాఖ్య (ఆర్‌వీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం సెమినార్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు హాజరై మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సీమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంతా అమరావతి చుట్టే అభివృద్ధి చే స్తే సీమ ప్రాంత ప్రజల గతి ఏమిటని ప్రశ్నించారు. హైకోర్టు లాయర్ సుధాకర్‌రెడ్డి శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని, హైకోర్టు ఏర్పాటు చేయాలని అన్నారు. రాయలసీమలో కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీమ ప్రాం తాన్ని చిన్న చూపు చూస్తున్నారన్నారు.ఎర్రచందనం ద్వారా వచ్చిన నిధులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మేధావుల ఫోరం అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలన్నారు. ఆర్‌వీఎస్ వైవీయూ అధ్యక్షుడు హరినాయుడు మాట్లాడుతూ సీమ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీని ఏర్పాటు చేయాలని, గుంతకల్‌ను రైల్వే జోన్‌ను, కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌వీఎస్ వ్యవస్థాపకుడు సీమక్రిష్ణ సభకు అధ్యక్షుడుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ రామ్‌కుమార్, తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, చెన్నయ్య, అడ్వకేట్ పార్థసారధి, రఘు, బజారి, మనోహర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల వారీగా జన్మభూమి నోడల్ అధికారులు

కడప కలెక్టరేట్, జనవరి 6 ః 5వ విడత జన్మభూమి కార్యక్రమం విజయవంతానికి నియోజకవర్గాల వారీగా 10 మంది నోడల్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. నియోజకవర్గస్థాయిలో జన్మభూమి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్ చేయించడం, సమయానికి జన్మభూమి జరిగేలా, అలాగే రోజూవారి నివేదికలను కలెక్టర్ ప్రభుత్వానికి నోడల్ అధికారులు సమర్పించనున్నారు. వీరికి లైజన్ అధికారులుగా మరో 10 మందిని నియమించారు. బద్వేలు నియోజకవర్గానికి విజయవాడ వ్యవసాయశాఖలో పనిచేస్తున్న అడిషనల్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి,కడపకు చెందిన ప్రభాకర్‌రెడ్డిని, రాజంపేటకు విజయవాడలో ఏపీ ఎండీసీ ఎండీగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ వెంకయ్యచౌదరిని లైజన్ అధికారిగా ఉమామహేశ్వర్‌రెడ్డిని నియమించారు. కడపకు స్టేట్ అర్చీవ్ డైరెక్టర్ జరీనాపర్వీన్‌ను లైజన్ అధికారిగా రజితను, కోడూరుకు వెంకయ్యచౌదరి, లైజన్ అధికారిగా ఉమామహేశ్వర్‌రెడ్డి, రాయచోటికి రాష్ట్ర వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ జి.వినయ్‌చంద్, సురేష్‌రెడ్డిలను నియమించారు. పులివెందుల ఇరిగేషన్ ప్రాజెక్టుల సీఈ కె.వరదరాజును, కమలాపురానికి మార్కెటింగ్ శాఖ ఎండీ ఐఎఫ్ఎస్ అధికారి వై.మధుసూదన్‌ను, జిల్లా నుంచి రమేష్‌ను, జమ్మలమడుగు ప్రాజెక్టుల సీఈ వరదరాజులును, ప్రొద్దుటూరుకు ఐఎఫ్ఎస్ అధికారి మధుసూదన్, మైదుకూరుకు వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిలను నియమించడం జరిగింది.

నేడు 5కే రన్‌లో పాల్గొననున్న ఎంపీ సీఎం రమేష్

కడప స్పోర్ట్స్, జనవరి 6 ః ఈ నెల 2 నుంచి 11 వరకు జరగనున్న జన్మభూమిలో భాగంగా ఈ నెల 7వతేది కడప నగరంలోని అన్నమాచార్య సర్కిల్‌లో ఉన్న నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్‌లో ప్రారంభం కానున్న 5కే రన్‌లో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ పాల్గొననున్నారు. 5కే రన్ ఉదయం 6.30కు ప్రారంభం కానుంది.

సేవలు భేష్.. మరింత మెరుగ్గా నిర్వహించాలి

అధికారులతో ఎన్‌ఏబీహెచ్ బృందం సమావేశం

కడప రిమ్స్, జనవరి 6 ః రిమ్స్‌లో మూడు రోజుల పాటు పర్యటించిన ఎన్‌ఏబీహెచ్ బృందం శనివారం రిమ్స్ అధికారులతో సమావేశం నిర్వహించింది. డాక్టర్ ముక్తి, ఆంటోనియాలు ఈ మేరకు రిమ్స్ సూపరింటెండెంట్, ఆర్ఎంవో, హెచ్‌వోడీలు నర్సులతో సమావేశమైన వారు రిమ్స్‌లోని సేవలు, సౌకర్యాలపై పలు సూచనలు చే శారు. సమావేశంలో రిమ్స్‌లోని పలు విభాగాలలో సేవలు మెరుగ్గా ఉన్నాయని, మరికొన్ని చోట్ల ఉన్న లోపాలను సవరించుకోవాలని సూచించారు. ఇక్కడ అడ్మినిస్ట్రేషన్ గొప్పగా ఉందని, సమస్యలను పరిష్కరించుకోవడంలో సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ చొరవను వారు అభినందించారు.



రిమ్స్ అధికారులతో సమావేశమైన ఎన్‌ఏబీహెచ్ బృందం

గీతకార్మికుల సంక్షేమానికి పెద్దపీట

» గీతకార్మికుల ఫెడరేషన్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ

కడప, ఐటిఐ సర్కిల్ జనవరి 6 : కుల వృత్తినే నమ్ముకుని జీవించే గీతకార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం పెద్దపీట చేసి వ్యక్తి గత రుణాలకు రూ. 70 కోట్లు, ఆదరణ పథకం - 2 కి రూ. 150 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర గీతకార్మికుల ఫెడరేషన్ చైర్మన్ జే. జయప్రకాష్‌నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటనలో భాగంగా ఆయన శనివారం ఆయన జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా బీసీ సంక్షేమశాఖ అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు వెంకటయ్య, గూడా బాయిలను బీసీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని గీతా కార్మికులకు అందిస్తున్న వ్యక్తిగత, గ్రూపు రుణాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గీతా కార్మికుల సంక్షేమం కోసం ఫెడరేషన్లకు ఒక పైసా కూడా నిధులు కేటాయించలేదన్నారు. అయితే చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కార్మికులుగా గుర్తింపు పొంది 50 సంవత్సరాలు నిండిన వారికి పించన్ కూడా ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జయప్రకాష్‌నారాయణ

నేడు పాఠశాలలకు సెలవు లేదు

డీఈవో శైలజ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6 ః కలెక్టరు ఉత్తర్వుల మేరకు జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాఠశాలలు యథావిధిగా కొనసాగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం కచ్చితంగా ఉంటుందన్నారు.

బిజినెస్ అవార్డుల నామినేషన్లకు 11 వరకు గడువు


కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6 ః జిల్లాలో వ్యాపారస్థుల ప్రోత్సాహకానికి సంబంధించి కడప అడ్వర్టయిజింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బిజినెస్ అవార్డుల నామినేషన్లకు ఈ నెల 11వతేది వరకు గడువు ఉందని సంస్థ నిర్వాహకుడు ఎస్.అన్వర్‌బాష తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు అవార్డు కోసం తమ వెబ్‌సైట్ ఏపీ డాట్స్ కామ్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వినోద కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రీడల అభివృద్ధికి సహకరిద్దాం

» ఒలంపిక్ సంఘం జిల్లా చైర్మన్ తోటక్రిష్ణ, కన్వీనర్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

కడప స్పోర్ట్స్, జనవరి 6 : జిల్లాలో క్రీడల అభివృద్ధికి అన్ని సంఘాలు కలిసి ముందుకెళ్లి జిల్లాను రాష్ట్రంలోనే క్రీడా కేంద్రంగా తయారు చేద్దామని జిల్లా ఒలంపిక్ సంఘం చైర్మన్ తోటక్రిష్ణ, కన్వీనర్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డిలు కోరారు. శనివారం జిల్లా ఒలంపిక్ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో తోటక్రిష్ణ మాట్లాడుతూ 2019 ఏప్రిల్ వరకు ఇండియన్ ఒలంపిక్ సంఘం తమకు గుర్తింపునిచ్చిందని ఈ విషయమై ఇప్పటికే మూడు రాష్ట్రాల కోర్టులు ఆదేశాలు జారీ చేశాయని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. శాప్ అధికారులు రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఒలంపిక్ సంఘాలు ఏర్పాటు చేశారని, మరికొన్ని జిల్లాల్లో అడహాక్ కమిటీలతో నిర్వహిస్తున్నామన్నారు. 2018 ఆగస్టులో అమరావతిలో ఒలంపిక్ రన్ నిర్వహించినప్పుడు 150 మంది క్రీడాకారులు జిల్లా నుంచి పాల్గొని క్రీడల మంత్రి కొల్లు రవీంద్రచే జిల్లా ఒలంపిక్ సంఘాన్ని అభినందించారని గుర్తు చేశారు. ఈ విషయం జిల్లాలోని అన్ని క్రీడా సంఘాలు గుర్తించి జిల్లాలోని క్రీడల అభివృద్ధికి అందరం కలిసి ముందుకెళ్లాలని కోరారు. 2019 ఏప్రిల్ తరువాత ఏ ఒలంపిక్ సంఘం ఉన్నా అప్పుడు కూడా ఆ సంఘానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల అభివృద్ధికి, ప్రతిభ గల క్రీడాకారుల జీవితాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి క్రీడా సంఘం తమ క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ఒలంపిక్ సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. త్వరలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారికి స్పాన్సర్స్ అందించే ప్రణాళిక తయారు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకుడు గోవిందు నాగరాజు, రాష్ట్ర ఫీల్డ్ అర్చరీ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌రాజు, జిల్లా సెపక్‌తక్రా సంఘం కార్యదర్శి సునీల్, జిల్లా తైక్వాండో కార్యదర్శి నాయబ్‌రసూల్, కోశాధికారి భాస్కర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ కోశాధికారి జనార్ధన్, ప్రతాప్, ప్రసాద్ యాదవ్, సహదేవరెడ్డి పాల్గొన్నారు.





జిల్లా ఒలంపిక్ సంఘం మాదే అంటూ సంఘీభావం తెలుపుతున్న తోటక్రిష్ణ, ఒంటేరు, తదితరులు, మాట్లాడుతున్న తోటక్రిష్ణ

పోలీసుల అదుపులో కిడ్నాపర్ !

కడప క్రైం, జనవరి 6 : కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన చిన్నారి దేవేందర్‌రెడ్డిని కిడ్నాప్ చేసిన వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. యజమాని కొడుకును కిడ్నాప్ చేస్తే డబ్బులు వస్తాయన్న ఆశతో కిడ్నాప్‌కు పాల్పడి, బాలుడి తండ్రికి ఫోన్ చేసి రూ.5 లక్షలు డిమాండ్ చేశాడు. పోలీసులకు విషయం తెలియడంతో కేసును ఛేదించారు. కిడ్నాపర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కిడ్నాపర్ చేతిలో గాయపడ్డ బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

నేడు 72 పంచాయతీలు, 24 వార్డుల్లో జన్మభూమి

కడప కలెక్టరేట్, జనవరి 6 : జన్మభూమి కార్యక్రమం ఈనెల 7న వివిధ మండలాల్లోని 72 గ్రామ పంచాయతీలు, 24 మున్సిపల్ వార్డుల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాబురావునాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అర్జీలను పరిష్కరిస్తాం



పెండ్లిమర్రి, జనవరి 6 : మండలంలోని చీమలపెంట, చెర్లోపల్లెలో శనివారం జన్మభూమి నిర్వహించారు. జన్మభూమిలో ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికే అధికారులు ప్రజల వద్దకు రావడం జరిగిందని మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ సమస్యలను జన్మభూమిలో తెలపాలని కోరారు.

సంక్షిప్తం

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పెండ్లిమర్రి, జనవరి 6 : అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఆయన అందించిన వివరాల మేరకు, పాపాఘ్ని నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం తెలుసుకుని సిబ్బందితో దాడి చేసి నంది మండలం వద్ద ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశామన్నారు.

మట్కాబీటర్లు అరెస్టు

కమలాపురం, జనవరి 6 : మట్కా బీటర్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1.27 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రఫి తెలిపారు. డీఎస్పీ మసూంబాష ఆదేశాల ప్రకారం మట్కా ఆడుతున్న సమాచారం అందుకుని తన సిబ్బందితో దాడి చేసి లక్ష్మణ్, రాపుల్లా, ఆల్‌ఫ్రైడ్, టీవీ సుబ్బరాయుడు, జానీ, పీరాలను అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ.1.27 లక్షలు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జిరాక్సులను అందించాలి

వీరపునాయునిపల్లె, జనవరి 6 : 2014 ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించిన 46 మంది రైతుల పేర్లు, 2016కు సంబంధించిన నలుగురు రైతుల పేర్లు రావడం జరిగిందని, సంబంధిత రైతులు జాబితాను ఏఓ, తహసీల్దార్ కార్యాలయంలో ఉంచడం జరిగిందని, రైతులు భూమి పాసుబుక్కు, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్‌లను సోమవారం లోపు ఏఓ కార్యాలయం వద్ద అందించాలని ఏఓ అరవిందనాయక్ తెలిపారు.

ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటిని అందిస్తాం

ఎమ్మెల్సీ బాబూరాజేంద్రప్రసాద్

వల్లూరు, జనవరి 6 : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తోళ్లగంగనపల్లె గ్రామంలో 5వ విడత జన్మభూమి - మా వూరు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అర్హత ఉండి ఇల్లు లేని ఎవరికైనా ఇల్లు కల్పిస్తామని, ఇందుకోసం లబ్ధిదారులు తమ యొక్క ఆధారాలను సంబంధిత గృహ నిర్మాణశాఖ అధికారులకు అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్దేశ్యం ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, పరిశీలించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సంక్షేమ పథకాల అమలు ఘనత చంద్రబాబుదన్నారు.

అనంతరం మండల ప్రత్యేకాధికారి పోమేనాయక్, ఎంపీడీవో సాంబశివారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో చంద్రన్న కానుక, రుణ విమోచన, స్కాలర్‌షిప్‌లను అందజేశారు. అంతకు ముందు విద్య, వైద్య, అంగన్వాడీ, ఉపాధి హామీ, విద్యుత్ తదితర శాఖల అధికారులు తోళ్లగంగనల్లెలో అందజేస్తున్న సంక్షేమపథకాలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ జానయ్య, తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, జేవీబీవీ కమిటీ సభ్యులు వీరయ్య, వెంకటసుబ్బారెడ్డి, రామ్మూర్తిరెడ్డి, శివకుమార్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమిని సక్రమంగా నిర్వహించాలి

ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. శనివారం తోళ్లగంగనపల్లె గ్రామంలో జరుగుతున్న సమావేశాన్ని మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులతో సమీక్షించారు. రాణమ్మ అనే మహిళ తనకు స్వంత ఇల్లు లేదని ఆయన దృష్టికి తీసుకుపోగా, ఆయన వెంటనే సంబంధిత శాఖాధికారికి ఇంటిని మంజూరు చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్లను సకాలంలో పూర్తి చేయాలని పలు సలహాలను, సూచనలను అధికారులకు అందజేశారు. కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో సాంబశివారెడ్డి, డీసీవో పోమేనాయక్, విద్యుత్ ఏఈ వేణు, రాజేష్, ఓబయ్య, రవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, కార్యదర్శి, ఆర్ఐ ప్రసన్నలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు. 5కేరన్ కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆదివారం నిర్వహించాలని ఎంపీడీవో తెలిపారు.

సికేదిన్నె..

సీకేదిన్నె, జనవరి 6 : ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జన్మభూమి నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి చాన్‌బాష తెలిపారు. మండలంలోని కమ్మవారి పల్లె పంచాయతీలో శనివారం జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా చాన్‌బాష మాట్లాడుతూ పండుగ బాగా జరుపుకోవాలని సంక్రాంతి చంద్రన్న కానుక అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈవో, మండల అధికారులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె..

వీరపునాయునిపల్లె, జనవరి 6 : ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఎంపీపీ నర్రెడ్డి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం గంగిరెడ్డిపల్లె, యు వెంకటాపురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. పలు అర్జీలను స్వీకరించారు. చంద్రన్న కానుక, ఉపకార వేతనాలను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లె గ్రామంలో జన్మభూమి గ్రామసభలో భాగంగా వీఎన్‌పల్లె సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలోని గర్భిణులకు సామూహిక సీమంతాలను చేయించారు. వారికి పండ్లను ఇచ్చి అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాదరెడ్డి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, ఎంపీటీసీ రవి, ఉపాధి ఏపీఎం గరుడాచలం, ఏఓ అరవిందనాయక్, విద్యుత్ ఏఈ రవీంద్రనాథ్, హౌసింగ్ ఏఈ ఓబుళరెడ్డి, టీడీపీ కార్యకర్త బాలనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు...

చెన్నూరు, జనవరి 6 : పేదల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న పథకాలతో వారి ఇంట పున్నమి కాంతులు వెదజల్లుతున్నాయని ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్ అన్నారు. జన్మభూమి గ్రామసభ మండలంలోని రాచిన్నాయపల్లెలో శనివారం సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరంతరం రాష్ట్ర ప్రజల బాగు కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి వద్ద ప్రజలు సంతోషపడుతున్నారని అన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు అందించనున్న పదివేల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు 75 యూనిట్లు వరకు ఉచిత కరెంటు, కాపు, మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీతో అందించే రుణాలు ఇవన్నీ పేదల, నిరుద్యోగుల జీవితాలకు వెలుగన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ.శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కె.విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నేతలు బుజ్జన్న, కనుపర్తి గిరిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దారు, ఎంపీడీవోతో పాటు నోడల్ ఆఫీసర్, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.




వల్లూరులో గ్రామసభను పరిశీలిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు, వీరపునాయునిపల్లెలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎంపీపీ ప్రసాదరెడ్డి

ప్రజలకు ఏ లబ్ధి చేకూరలేదు

వల్లూరు, జనవరి 6 : జన్మభూమిలో ఇంత వరకు ప్రజలకు ఏ లబ్ధి చేకూరలేదని జడ్పీటీసీ వీరారెడ్డి అన్నారు. శనివారం దుగ్గాయపల్లెలో తహసీల్దారు మహాలక్ష్మి ఆధ్వర్యంలో జన్మభూమి - మా వూరు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హతలను గుర్తించి వారికి పింఛన్, గృహాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే గత నాలుగు జన్మభూమిల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలన్నారు.

ప్రభుత్వం సంక్షేమం అంటుంది కానీ ఎక్కడా కనిపించలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరచి పథకాలను నేరుగా అర్హులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్య, వైద్య, వ్యవసాయం, అంగన్వాడీ తదితర శాఖ అధికారులు, జన్మభూమి - మా వూరు కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బీమా మంజూరు కోరుతూ వినతి

సింహాద్రిపురం, జనవరి 6: పంటల బీమా మంజూరు కోరుతూ రైతులు జన్మభూమి గ్రామసభలో వినతిపత్రం సమర్పించారు. 2012-13లో బుడ్డశనగకు ఇంకా బీమా రాని రైతులకు వెంటనే మంజూరుచేయాలని 2014-15లో బుడ్డశనగ బీమా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి చాలా కాలం కిందటే ఖాతాల్లో జమ పడ్డాయన్నారు. నాన్ లోనీ రైతులు డైరెక్ట్‌గా ప్రీమియం చెల్లించిన రైతులకు ఇంత వరకు ఎలాంటి ఆచూకీ తెలియలేదని ప్రశ్నించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hallo Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం	9912317979
కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	6281076621
పెండ్లిమర్రి	9550811311
వీఎన్‌పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

సినిమా గైడ్

కమలాపురం

ప్రదీప్ : హలో

చెన్నూరు

కృష్ణ : జవాన్

బద్వేలు
నియోజకవర్గం

బద్వేలు - పోరుమామిళ్ల - గోపవరం - కలసపాడు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ ర్యాలీ

పోరుమామిళ్ల, జనవరి 6 : బహిరంగ మలవిసర్జనను మానుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని కోరుతూ శనివారం స్థానిక జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు పురవీధుల్లో ప్రజలను చైతన్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రామసుబ్బయ్య, పద్మనాభరావు, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎన్‌డి విజయజ్యోతి

అగ్నిప్రమాద బాధితులకు విజయజ్యోతి పరామర్శ

బద్వేలు, జనవరి 6 : పట్టణ పరిధిలోని పాల్‌టెక్నిక్‌కళాశాల సమీపంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో బయట పడిన అగ్ని ప్రమాద బాధితులను శనివారం వైసీయూ పాలక మండలి సభ్యురాలు ఎన్‌డి విజయజ్యోతి పరామర్శించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద సంఘటన గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రమాదం జరిగిన సంఘటనలో ఉన్న గుడిసె వాసులకు తాగేందుకు నీరులేవని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆమె మున్సిపల్ కమిషనర్ శివరామిరెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించి, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురురాజు, గోపాల్‌రెడ్డి, రామసుబ్బారావు, శ్రీధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదల సమస్యలు పట్టని అధికారులు

బద్వేలుటౌన్, జనవరి 6 : ప్రభుత్వం ఒకటి చెబితే ఇక్కడ అధికారులు మరొకటి చేస్తున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శనివారం భూపోరాట కేంద్రం భగత్‌సింగ్‌నగర్‌లో సీపీఐ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరుచుకున్న పేదలందరికీ 500గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా, ఇక్కడి అధికారులు అవేమీ పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, బాబు, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

పోరుమామిళ్ల, జనవరి 6 : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సీఐ పద్మనాభన్, ఎస్‌ఐ పెద్ద ఓబన్న అన్నారు. శనివారం సాయంత్రం అంబేద్కర్‌సర్కిల్ వర్షిణీ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో లేడీస్‌మోడలింగ్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు





పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయరాములు... పోరుమామిళ్ల జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బద్వేలు, జనవరి 6 : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తిరువీధి జయరాములు పేర్కొన్నారు. మండలంలోని వీరబల్లె పంచాయతీ పరిధిలోని కొత్త చెరువు గ్రామంలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశ పెట్టారని, అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు చేపట్టి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి, డాక్టర్ చంద్రహాసన్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, జిల్లా టీడీపీ రైతు ట్రెజరర్ కొంకుల రమణ, ఎస్సీసెల్ కమిటీ సభ్యుడు గొడుగునూరు క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పోరుమామిళ్ల, జనవరి 6 : బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బద్వేలు ఎమ్మెల్యే తిరువీధి జయరాములు అన్నారు. శనివారం పోరుమామిళ్ల గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచ్ హబీబ్ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం రూ.16వేల కోట్లు లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

పోరుమామిళ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.7కోట్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం చంద్రన్నకానుకలు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ హబీబ్, తహసీల్దార్ శేషారంసింగ్, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఈఓపీఆర్డీ ముజఫర్ రహీం, ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, సీడీపీఓ హైమావతి, ఎంటీసీ శెట్యం ప్రతాప్, ఆర్ఐ దక్షణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

మథర్‌థెరిస్సా చర్చి పనుల పరిశీలన

బద్వేలు టౌన్, జనవరి 6 : పట్టణంలోని మైదుకూరురోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న మదర్‌థెరిస్సా చర్చి నిర్మాణ పనులను శనివారం కడప, చిత్తూరు జిల్లాల ఆర్సీఎం బిషప్ ప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా విచారణ గురువులు, కమిటీ సభ్యులు బిషప్‌ను కలసి మదర్‌థెరిస్సా చర్చికి అందిస్తున్న సహాయసహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ లుటి, బాలరాజు, గొడుగునూరు ప్రతాప్, విజయరావు, బాలశౌరి, కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు వరాలు

కాశినాయన, జనవరి 6 : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు పేదలకు వరాలవంటివని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మద్దిలేటి తహసీల్దార్ రాజేష్, ఉదయ్ సంతోష్‌లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని వడ్డమాను, గొంటువారిపల్లె గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సృజన్‌కుమార్ మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే ఈ సభలో అర్జీలు అందించవచ్చన్నారు. ట్రాన్స్‌కో ఏఈ రంగారెడ్డి, మండల ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసులరెడ్డి మాట్లాడారు. అనంతరం గర్భవతులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రన్నకానుకలు, వడ్డీలేని రుణాలకు సంబంధించిన పత్రాలను అర్హులకు అందించారు. సిద్ధాయపల్లెగ్రామస్థులు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీలు లేవని, తప్పకుండా వీటిని గ్రామంలో ఏర్పాటు చేయాలని సభదృష్టికి తెచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వడ్డమాను సర్పంచ్ గుర్రమ్మ, ఎంపీటీసీ చిన్నపురెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు ఎం. రమణారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న మాజీఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, జనవరి 6 : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇంటిస్థలాలు, గృహాలు మంజూరు చేస్తామన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డులో కుట్టుశిక్షణను పొందిన 100మంది ముస్లిం మహిళలకు ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ప్రభుత్వం మైనారిటీలకు అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. ప్రతి ముస్లిం మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కుట్టు మిషన్లను పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్‌బాష, మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, కమీషనర్ శివరామిరెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ ఇడి హేమచంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజులపల్లె శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ఝాన్సీయాదవ్, కౌన్సిలర్ సాయిక్రిష్ణ, వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు గాజులపల్లె శంకర్‌రెడ్డి, జహంగీర్‌బాష, జిలానీ, బీసీ రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

బద్వేలు, జనవరి 6 : విద్యారంగ సమస్యలను జన్మభూమి కార్యక్రమం ద్వారానైనా పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.విజయకుమార్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని చెన్నకేశంపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. సామాజిక భద్రత కలిగించే కాంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని తక్షణమే రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల తదితర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్. రామసుబ్బయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్. శశిధర్‌కుమార్, బద్వేలు మండల ప్రధానకార్యదర్శి గురుప్రసాద్, పెంచలయ్య, సురేష్‌బాబు, సురేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదవాని ఇంటికి రూ.24వేలు కరెంట్‌బిల్

బద్వేలు, జనవరి 6 : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని దిగువపాలెం దళితవాడలో కాపురం ఉంటున్న ముండ్లపాటి బాలయ్య 30 సంవత్సరాలుగా చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతను నివశించే ఇంటికి రెండు బల్బులు మాత్రమే ఉన్నాయి. విద్యుత్తుశాఖనుంచి విద్యుత్తు బిల్లు ఏకంగా రూ. 24,462 వచ్చింది. బిల్లును చూసిన బాలయ్య లబో దిబోమంటూ అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు చేసిన తప్పును సరిదిద్దుకొని న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు.

ఘనంగా త్యాగరాజుస్వామి ఆరాధన ఉత్సవాలు

బద్వేలుటౌన్, జవనరి 6 : పట్టణంలోని త్యాగరాజు కాలనీలో శనివారం త్యాగరాజు స్వామి ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారి పంచరత్న కీర్తనలు, నాదస్వరం, డోలు, వాయిద్య బృందం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాడపూరు వెంకటసుబ్బయ్య, మాడపూరు బ్రహ్మయ్య, కొలవలి వేణుగోపాల్, శివశంకర్, సుబ్రమణ్యం, ప్రసాద్, రామక్రిష్ణశాస్త్రి, గానుగపెంట హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

బద్వేలు

శేఖర్	: ఒక్కక్షణం
నౌషాద్	: ఎంసీఏ
లక్ష్మీనరసింహ	: 2 కంట్రీస్

పోరుమామిళ్ళ

వెంకటేశ్వర	: హలో
దేశాయి	: ఎంసీఏ

వేడుకగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 6 : త్యాగరాజ ఆరాధానను పురస్కరించుకొని శనివారం నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోని కోటవీధిలో ఉన్న నాయీబ్రాహ్మణ వీధిలో త్యాగరాజ చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేదుర్లబజారు, గౌరమ్మకట్టవీధి, మెయిన్‌బజారు, పప్పులబట్టివీధి వరకు ఊరేగింపు నిర్వహించి కాయకర్పూరం అందించారు.



సంక్షిప్తం

రేషన్‌కార్డు రద్దుతో ఆందోళన

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 6: స్థానిక ఈశ్వర్‌రెడ్డినగర్‌కు చెందిన కొప్పు శిరోమణి కుటుంబానికి గత జన్మభూమిలో జేఎపి118200400137 నంబరుతో తెల్ల రేషన్‌కార్డు మంజూరైంది. ఆ కుటుంబానికి నాలుగు చక్రాల వాహనం ఉందంటూ ఆ రేషన్‌కార్డును వెంటనే రద్దు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంవత్సర కాలంగా ఆ కుటుంబ సభ్యులు తమకు వాహనమే లేదంటూ లేని వాహనాన్ని చూపి తమరేషన్‌కార్డును రద్దు చేయడమేమిటంటూ అధికారులకు విన్నవిస్తూ వస్తున్నారు. రవాణాశాఖ, రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ తమకు న్యాయం చేయాలని కోరుతున్నా రేషన్‌కార్డును మంజూరు చేయలేదని వాపోతున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తమకుటుంబానికి రేషన్‌కార్డు లేనందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదంటూ ఆందోళన చెందుతున్నారు. తమకు రేషన్‌కార్డు మంజూరు చేయాలని ఆ కుటుంబ సభ్యులు అధికారులకు విన్నవించారు.

పంటల బీమా పరిహారం విడుదల

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 6: ప్రొద్దుటూరు మండలంలోని 1,219 మంది రైతులకు రూ.6,50,42,000ల పంటల బీమా పరిహారం విడుదలైందని మండల వ్యవసాయాధికారి కారి సాగర్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. గత ఏడాది రబీలో శనగ పంట సాగు చేసిన, పంట నష్టపోయిన రైతులకు పరిహారం విడుదలైనట్లు తెలిపరు. చౌడూరు గ్రామానికి చెందిన 173 మంది రైతులకు రూ.91,87,135లు, కామనూరుకు చెందిన 89 మందికి రూ.47,98,986లు, పెద్దశెట్టిపల్లెకు చెందిన 371 మందికి రూ.1,07,24,695లు, ప్రొద్దుటూరుకు చెందిన 87 మందికి రూ.63,42,675లు, రామేశ్వరంకు చెందిన 39 మందికి రూ.22,23,566లు, గోపవరంకు చెందిన 34 మందికి రూ.11,01,120లు, కల్లూరుకు చెందిన 200 మందికి రూ.1,07,33,558లు, బొల్లవరం గ్రామానికి చెందిన 226 మంది రైతులకు రూ.1,99,31,046లు పంటల బీమా పరిహారం వచ్చినట్లు ఆయన తెలిపారు. రైతుల ఖాతాల్లో ఈ మొత్తం జమ అవుతుందన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 6 : అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన అవసరమని ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారి వై.మాధవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఉజ్వల హైస్కూల్‌లో ప్రొద్దుటూరు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు జరిగింది. తొలుత అగ్నిమాపక అధికారి మాధవరెడ్డి నేతృత్వంలో వారి సిబ్బంది గంగాధర్‌యాదవ్, సురేంద్రారెడ్డి, దీరభద్రలు విద్యార్థులకు అగ్నిప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డెమో ద్వారా అవగాహన కల్గించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాధవరెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.

రేషన్ కార్డుతో అన్ని పథకాలకు అర్హులు

- 19, 20 వార్డుల జన్మభూమి సభలో లింగారెడ్డి, రఘు





19వ వార్డులో చంద్రన్నబీమా పత్రాలు పంపిణీ చేస్తున్న లింగారెడ్డి, ముక్తియార్, 20వ వార్డులో మాట్లాడుతున్న చైర్మన్ రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6: ఒక్క రేషన్ కార్డు మంజూరుతోనే ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. శనివారం 19వ వార్డు కౌన్సిలర్ చక్రకోళ్ల రాందాసు అధ్యక్షతన జన్మభూమి-మావూరు సభ జరిగింది. ఈ సభలో లింగారెడ్డి మాట్లాడుతూ కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఇచ్చినన్ని రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. 20 వేల రేషన్‌కార్డులు కార్డులు ఇప్పించి పేదలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశానన్నారు. మాజీమున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్ వి.ఎస్.ముక్తియార్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలోనే మైనార్టీల అభివృద్ధి జరిగిందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి, మాజీచైర్మన్‌గురివిరెడ్డి, కమిషనర్ శేషన్న, టీడీపీ నాయకులు దేవదాసు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

లోటు బడ్జెట్‌లోనూ సంక్షేమం - ఆసం

రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం మరువలేనిదని చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక 20వ వార్డులో వార్డు కౌన్సిలర్, చైర్మన్ అయిన రఘురామిరెడ్డి అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. సభలో రఘు మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులో సమానంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో రాని మెజార్టీ ఆసం రఘుకు 20 వార్డు ప్రజలు ఇచ్చి గెలిపించడం హర్షణీయమని రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ లింగారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, డిఇ రాజేష్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మెప్మా సీవోలు రసూలమ్మ, విమల, డిటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాలు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 6: వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జిల్లాస్థాయి ఎన్ఎస్ఎస్ యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూఏ ఎన్ఎస్ఎస్ ప్రదానాధికారి డాక్టర్ దేవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సేవా దృక్పథంను అలవర్చుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనడం వలన వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు రిపబ్లిక్‌డే వేడుకలలో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం వక్తృత్వ, వ్యాసరచన,రంగుల పోటీలు, డ్యాన్స్ పోటీలు, క్విజ్‌పోటీలలో జిల్లావ్యాప్తంగా 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజయంసాధించినవారికి జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ హుస్సేన్‌రెడ్డి, డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ అధికారి నవీన్‌కుమార్‌రాజు, బాలాంజనేయులు, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

'బి' మార్ట్ లక్కీడ్రా విజేతలు వీరే...

ప్రొద్దుటూరు, జనవరి 6: బిమార్ట్ లో జనవరి 1 నుండి 5వ తేదీ వరకు రూ.1000పై కొనుగోలు చేసిన వారికి కూపన్స్ ఇచ్చారు. శనివారం ఆ కూపన్లను లక్కీ డ్రిప్‌ను తీశారు. ఇందులో విజేతలుగా నిలిచిన వినోద్‌కుమార్, హరికృష్ణ, వేణుగోపాల్, కె.శ్రావణి, వెంకటసుబ్బారెడ్డిలకు రూ.1000 విలువచేసే ఓచర్లను మేనేజింగ్ పార్టనర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భూమిరెడ్డి చంద్రోబుళరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గురుమహేష్‌రెడ్డి, వెంకటమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. ఊరంతా సంక్రాంతి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 6: సంక్రాంతిని పురస్కరించుకుని శనివారం సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఊరంతా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ యూబీఈ ఇండస్ట్రీస్ సౌజన్యంతో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బసిరెడ్డి వీరకల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగువారికి ముఖ్యంగా రైతులకు ముఖ్యమైన పండుగ సంక్రాంతి అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల పండుగ సంక్రాంతి అని, సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే విధంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించామన్నారు. పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సోలో, గ్రూప్‌డ్యాన్స్ పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. జిల్లావ్యాప్తంగా 800 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ ర్.వీరసుదర్శన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బసిరెడ్డి రజేశ్వర్‌రెడ్డి దంపతులు, వైస్‌ప్రిన్సిపాల్ బి.వీరకుమార్‌రెడ్డి దంపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో పదవ తరగతి విభగలో సాయినిహారిక, నందిని ప్రథమ బహుమతి సాధించగా సునీత, కృష్ణవేణి ద్వితీయ బహుమతి, లక్ష్మి, పూజాశ్రీదేవి, లక్ష్మీదేవి, పల్లవిలు తృతీయ బహుమతి సాధించారు. పాలిటెక్నిక్ విభాగంలో మొదటి బహుమతి షంషున్, ద్వితీయ బహుమతి నాగలక్ష్మి, విజయలక్ష్మి, తృతీయ బహుమతి ప్రీతి, యోజన సాధించారు. ఇంటర్ విభాగంలో సానియా, బేగం ప్రథమ బహుమతి సాధించింది.



విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

ఫార్మ్-డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



ప్రొద్దుటూరు టౌన్, జనవరి 6: ఫార్మా విద్యార్థులు నేర్చుకోవాల్సిందిగా చాలా ఉందని, క్రమశిక్షణతో సబ్జెక్టుపై అవగాహన పెంచుకుంటే ఫార్మా-డి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ కళాశాల చైర్మన్ చౌడయ్య పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఫార్మా-డి విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్ సిలబస్‌కు సమానంగా ఫార్మ్-డి కోర్సు ఉంటుందన్నారు. ఫార్మసి విద్యార్థులు నాలెడ్జ్‌ను అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తమ కళాశాల విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి గ్రేడ్-2 ఫార్మసిస్టు వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలో ఫార్మసికళాశాల ఉండటం విద్యార్థుల అదృష్టమని అన్నారు. ఫార్మసిస్టులు సమాజానికి చాలా అవసరం అన్నారు. ప్రిన్సిపల్ మురళీధర్ మాట్లాడుతూ ఫార్మసి రంగంలో అనేక అవకాశాలుఉన్నాయని, ఫార్మసిపై విద్యార్థులకు అవగాహన లేదన్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను కళాశాల కార్యదర్శి లక్ష్మి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ వేణుగోపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ రంగనాయకులు, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల బీమా మంజూరు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 6 : ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలకు సంబంధించి రైతులకు 2016-17 సంవత్సరానికి గాను రూ.24 కోట్లు పంటల బీమా మంజూరు అయిందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సీఎం చంద్రబాబునాయుడు రైతుల పక్షాన నిలిచి పంటల భీమా మంజూరులో కొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రైతులు ఊహించిన దాని కంటే ఎక్కువగా అంటే ఒక ఎకరాకు రూ.8వేల నుంచి 16వేల వరకు మంజూరు కావడం జరిగిందన్నారు. కేవలం ఒక్క రాజుపాలెం మండలానికే కొద్ది రోజుల క్రితం రూ.18 కోట్లు మంజూరు అయిందన్నారు. ఇపుడు ప్రొద్దుటూరు మండలంలోని 8 గ్రామాలైన చౌడూరు, కామనూరు, పెద్దశెట్టిపల్లె, ప్రొద్దుటూరు, రామేశ్వరం, గోపవరం, కల్లూరు, బొల్లవరం రెవిన్యూ గ్రామాలకు దాదాపు 1219 మంది రైతులకు గాను 2.26 హెక్టార్ల భూమికి సంబంధించి శనగ పంటకు గాను రూ.6.50 కోట్లు మంజూరు అయిందన్నారు. పంటల భీమా మంజూరులో విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అంతేగాకుండా జిల్లాకలెక్టర్, వ్యవసాయశాఖ అధికారులను అభినందించామన్నారు. ముఖ్యంగా రైతులు పంటల బీమాలో మరింత అవగాహన పెంచుకుని పంటలకు వీలైనంత ఎక్కువ బీమా చేసుకోవాలని మల్లెల లింగారెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.

రూరల్ రిటైల్ చైన్ కేంద్రం ఏర్పాటుకు పరిశీలన



సంబేపల్లె జనవరి 6 : గ్రామీణ ప్రాంతాలకు వివిధ రకాల నిత్యావసర ఉత్పత్తులను రిటైల్ ధరకే సరఫరా చేసేందుకు ప్రభుత్వం మండల కేంద్రంలో రూరల్ రిటైల్ చైన్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ, జేడీ సీతవో రామచంద్రారెడ్డి తెలిపారు. రూరల్ రిటైల్ చైన్‌కు భవనం పరిశీలించారు. జిల్లాలోనే ఈ కేంద్రం ఆదర్శంగా ఉంటున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

సమరూప దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న ఎస్ఐ

గాలివీడు, జనవరి 6 : గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సంఘీభావం నెలకొల్పడానికే ప్రభుత్వం సమరూప దుస్తులు అందిస్తోందని ఎస్ఐ మంజునాథ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అనిత ఆధ్వర్యంలో సమరూప దుస్తులను బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాల్యంలో పేద, ధనవంతులు అనే బేధం లేకుండా విద్యాభ్యాసం చేయడానికే విద్యార్థినులకు సమరూప దుస్తులు అందజేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రెడ్డెయ్య, పలువురు ఉపాధ్యాయనీలు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో సినిమా షూటింగ్



షూటింగ్ జరుగుతున్న దృశ్యం

సంబేపల్లె, జనవరి 6 : కర్నాటకకు చెందిన డైరెక్టర్ సతీష్‌వేగ్లా శనివారం సంబేపల్లెలో నివాసి సినిమా షూటింగ్ నిర్వహించారు. కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై యర్రగుంట్లలో ఒక సన్నివేశాన్ని చిత్రీకరించారు. హీరో శేఖర్ వర్మ బైక్‌పై వస్తూ ఉండగా ట్రాఫిక్ పోలీసులు అతని బైక్ ఆపి లైసెన్సు చూపించాలంటూ ట్రాఫిక్ పోలీసులు అడ్డగించడంతో తన లైసెన్సు కార్డు చూపిస్తాడు. ఈ లైసెన్సు ఇక్కడ చెల్లదంటూ అతనితో అనడంతో దీంతో బైక్‌పై వస్తున్న హీరో అతని ఫ్రెండ్స్ పోలీసులకు సర్దిచెపుతాడు. ఈ సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సినిమాకు నిర్మాత కేవిన్ రావ్, సంగీత దర్శకుడు చరణ్‌అర్జున్ చేపట్టారు.

సినిమా షూటింగ్ జాతీయ రహదారిపై తీస్తుండడంతో చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. వాహనాలలో వెళ్లే వారంతా అక్కడ జనాలను చూసి ఏమి జరిగిందో అనుకొంటూ తరువాత సినిమా షూటింగ్ అని తెలియడంతో చూసేందుకు వాహనాలు ఆపి చూశారు.

గ్రామసీమల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటిరూరల్, జనవరి 6 : గ్రామ సీమల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గొర్లముదివేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, గ్రామ సర్పంచ్ జిలానీబాషా, వైస్ ఎంపీపీ గంగిరెడ్డి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, సర్పంచ్ బసయ్య, తహసీల్దార్ మధుసూదనరెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతమ్మ, ఏవో వెంకటమోహన్, ఏపీవో పార్వతమ్మ, పీఆర్‌జేఈ గంగరాజు, టీడీపీ నాయకులు షబ్బీర్, ఈశ్వర్‌రెడ్డి, మాధవరం రమణారెడ్డి, గ్రామ కార్యదర్శి జయసింహారెడ్డి, వీఆర్‌వో రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి పురోగతి అభివృద్ధిపై జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరవేయనున్నట్లు రాయచోటి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కడప జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాచపల్లె పంచాయతీలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఉంటే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు. అనంతరం రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యం, రైతు సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, తహసీల్దార్ దేవలానాయక్, ఎంపీడీవో అబ్దుల్‌రహీం, ఏఈలు రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్, ప్రతాప్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఏపీఎం ధర్మరాజు, సీహెచ్‌వో రామాంజులు, ఏపీవో పెంచలయ్య, ఎంఈవో రామక్రిష్ణుడు, పీవో చంద్రకాంత్, టీడీపీ నాయకులు అన్నిశాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలివీడు..

గాలివీడు, జనవరి 6 : రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా జన్మభూమి-మాఊరు గ్రామసభలు పవిత్ర యజ్ఞంలా సాగుతున్నాయని రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అదనపు డైరెక్టర్ వినయ్‌చంద్ పేర్కొన్నారు. శనివారం బోరెడ్డిగారిపల్లెలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పందికుంటలో తహసీల్దార్ ఆధ్వర్యంలో భవానీ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి, ఎంఈవో పెంచలయ్య, ఏవో రామాంజనేయచారి, ఏఈలు వీరరాఘవులు, ప్రతాప్‌రెడ్డి, శివకుమార్, నరేంద్రారెడ్డి, ఏపీఎం సుబ్రమణ్యం, ఏపీవో ఉమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, శారదమ్మ, ఎంపీటీసీ రతీదేవి, తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె..

లక్కిరెడ్డిపల్లె, జనవరి 6 : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కడప ఆర్డీవో దేవేంద్రారెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా దప్పేపల్లె పంచాయతీలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మెడికల్ క్యాంపులు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్రమణ, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, మండల, గ్రామ స్థాయి అధికారులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సంబేపల్లె..

సంబేపల్లె జనవరి 6 : ప్రజలు సాయం చేసిన ప్రభుత్వాన్ని మర్చిపోకూడదని ప్రతి నిరుపేద కుటుంబానికి పెద్దకొడుకుగా తన బాధ్యతలను నెరవేరుస్తున్న మన సీఎం చంద్రబాబును ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని జెడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, సంబేపల్లె సర్పంచ్ నాగేశ్వర్ నాయుడులు తెలిపారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమం శనివారం జెడ్పీహెచ్ఎస్ సంబేపల్లె పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి ఏడీఏ సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. సభా నిర్వాహణ బాధ్యతలను ఎంపీడీవో రమేష్ బాబు చేపట్టారు. గ్రామంలో నామాలగుట్టపై పేదల కోసం ఇంటి పట్టాలకు కలెక్టర్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రమ్మ, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్యయాదవ్, డీపీవో ఖాదర్‌వలి, ఏవో రమేష్‌బాబురావ్, ఏపీయం శ్రీనివాస్, ఇరిగేషన్ జేఈ రాజన్న, హౌసింగ్ ఏఈ రఘురామయ్యలు, పీఆర్‌జేఈ నాగేశ్వర్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ సునిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెం..

చిన్నమండెం జనవరి 6 : మండలంలోని దిగువగొట్టివీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్లై, ఎంపీడీఓ జీవీరమణారెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున, మండల టీడీపీ అధ్యక్షుడు నరసింహారెడ్డిలు ప్రసంగించారు. పించన్లు, చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మరుగు దొడ్ల నిర్మాణంలో ఎంపీటీసీ ప్రతాప్‌నాయుడు చేసిన కృషిని కొనియాడి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, ఎంఈఓ శివనాయక్, ఏఓ నాగమణి, ఈఓపీఆర్‌డీ పద్మావతి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, పశువైద్యాధికారి నాగలింగేశ్వరరెడ్డి, ఏపీఓ విజయమ్మ, ఏపీఎం చంద్రమోహన్, పీఆర్ జేఈ బ్రహ్మానందరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ రియాజ్, సూపరింటెండెంట్ శివశంకర్, కార్యదర్శి రవీంద్రారెడ్డి అన్ని శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఉచితంగా కార్పొరేట్ విద్య



ఉచిత విద్య నోటిఫికేషన్ కాలమానిని విడుదల చేస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, జనవరి 6 : ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేందుకు ఫౌండేషన్ ఫర్ ఎకానమిక్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. హైదరాబాదులో ఇన్సిట్యూట్‌ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రవేశం కొరకు ముస్లిం విద్యార్థులకు ఈ నెల 28వ తేదీన మార్కెట్ ఉర్దూ స్కూల్‌లో నిర్వహించే పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ కాలమానిని శనివారం ఆయన విడుదల చేశారు.

అనంతరం మాట్లాడుతూ ఉచితంగా ఇంటర్మీడియట్ స్థాయిలో కార్పొరేట్ విద్యతో పాటు హాస్టల్ వసతి అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆసక్తి గల ముస్లిం మైనార్టీ విద్యార్థులు పదవ తరగతి పాసైన వారు ఈ నెల 28వ తేదీన జరిగే పరీక్షలో పాల్గొని ఉచితంగా విద్యను పొందేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పీడ్ ఇన్‌చార్జి మైనుద్దీన్, మార్కెట్ స్కూల్ హెడ్‌మాస్టర్ శివారెడ్డి, ఉపాధ్యాయులు సిబక్‌తుర్ రెహమాన్, మహబూబ్ బాషా, యువరాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం

రాయచోటిటౌన్, జనవరి 6 : పట్టణంలోని మార్కెట్ ఉర్దూ పాఠశాలలో శనివారం అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి డిజిటల్ తరగతులను ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధిలో తమవంతు సహాయంగా డిజిటల్ తరగతులకు అవసరమైన సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందడమే కాకుండా బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు కృతజ్ఞతగా పోలీసు అధికారులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్‌బాబు, మైనుద్దీన్, మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు సుబక్‌తుర్‌రెహమాన్, యువరాజునాయుడులు పాల్గొన్నారు.



మార్కెట్ ఉర్దూ స్కూల్‌లో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి

కడప నగరం
నియోజక వర్గం

సెవెన్‌రోడ్స్ - ఎర్రముక్కపల్లె - మారుతీనగర్ - వినాయకనగర్



వృద్ధాశ్రమానికి టీవీ, ఫ్రిజ్ వితరణ

కడప స్పోర్ట్స్, జనవరి 6 ః సబ్‌జైలు సమీపంలో ఉన్న చౌడమ్మ వృద్ధాశ్రమానికి హెచ్‌వోబీ ఇన్సూరెన్స్ కంపెనీ టీవీ, ఫ్రిజ్‌ను వితరణ చేసింది. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు రెజీనా, సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కడప, ఐటిఐసర్కిల్ జనవరి 6 : జిల్లాలోని విద్యావంతులైన నిరుద్యోగ అభ్యర్థులు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఇచ్చే ఉచిత శిక్షణలను అర్హత గల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోని తమ ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని పీఎంకేవీవై కేంద్రం నిర్వాహకురాలు శృతి పేర్కొన్నారు. నగరంలో ఉన్న కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న సింక్రో సర్వే గ్లోబుల్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి స్కిల్ డెవలప్‌మెంట్, బ్యూటీషియన్, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, లాజిస్టిక్స్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న కళావతి ఆసుపత్రి ఎరుదుగా ఉన్నఎస్‌బీఐ బ్యాంక్ పైన తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. 8688965252 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రేపటినుంచి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

కడప రవీంద్రనగర్, జనవరి 6 ః భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ విద్యాబోధన కోసం విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు 8,9,10 తేదీల్లో జమ్మలమడుగులోని గండికోటలో నిర్వహిస్తున్నామన్నారు.ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి పుల్లయ్య, సాయి కళ్యాణ్ పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రణాళికపై నేడు అవగాహన సదస్సు

కడప మారుతీనగర్, జనవరి 6 ః ఉద్యోగ ప్రణాళిక విషయంగా ఈ నెల 7వతేది ఆదివారం ఉదయం 10గంటలకు స్థానిక మానస -ఇన్‌లో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైజాబ్ మంత్రి.కామ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సంపత్‌కుమార్ తెలిపారు. పై సమావేశానికి వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్, ఫ్యాకల్టీ సభ్యులతో పాటుగా డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ముఖ్యఅతిథులుగా వైవీయూ ప్రిన్సిపల్ కె.సత్యనారాయణరెడ్డి, స్టెప్ సీఈవో టి.మమత,బెంగుళూరు, హైదరాబాదు, మలేషియా నగరాల నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు.

సీసీఎల్ మంజూరు చేయాలి

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6 ః జన్మభూమి - మా వూరులో భాగంగా ఆదివారం రాష్ట్రంలో అన్ని పాఠశాలలకు పనిదినంగా ప్రభుత్వం ప్రకటించిందని, పని చేసిన రోజుకు కాంపెన్సెటరీ క్యాజువల్ లీవు (సీసీఎల్) మంజూరు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, వెంకటశివారెడ్డి కోరారు.

సమస్యల్లో శాంతినగర్

» మురుగు కాల్వలు లేవు » వర్షం నీరంతా ఇళ్ల ముందరే » దోమలు కూడా విపరీతమే » అధ్వానంగా రోడ్లు





శాంతినగర్‌లో ఏళ్ల గడుస్తున్నా ఇప్పటికీ మట్టిరోడ్లే, నిల్వ ఉండి దుర్వాసన వస్తున్న మురుగు

కడప రవీంద్రనగర్, జనవరి 6 ః కడప నగరం 3వ డివిజన్ శివారు ప్రాంతమైన శాంతినగర్ సమస్యల వలయంగా మారింది. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. ఈ కాలనీ బైపాస్ రోడ్డులో ఉండడంతో రోడ్డు ఎత్తుగా ఉండడంతో కాలనీ లోతట్టుగా ఉంది. దీంతో వర్షం పడితే ఇళ్ల ముందరే నీళ్లు నిలిచిపోతున్నాయి. దానికి తోడు కాలనీలో మురుగు పారేందుకు సరైన కాల్వలు లేకపోవడంతో నీరంతా రోడ్లపైన తాండవిస్తోంది. నాయకులు, అధికారులు ఓట్ల కోసం ఈ కాలనీకి వస్తారు తప్ప మిగతా సమయాల్లో కనిపించరని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాంతినగర్‌లోని సమస్యలను పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ వారు ఇంటి పన్నులు, కుళాయి పన్నులు తదితర పన్నులు కట్టించుకోవడానికి ఠంచనుగా వస్తారు, కానీ ఇక్కడి సమస్యలను మాత్రం పట్టించుకోవడంలేదంటున్నారు. రోడ్లు కూడా చాలా అధ్వానంగా ఉన్నాయి. వీధిలైట్లు కూడా వేయలేదని వాపోతున్నారు. కాలనీలో నివశించే వారంతా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవించేవారే. కాలనీలో ఇళ్లలోని మురుగు నీరంతా రోడ్లపై నిల్వ ఉండడంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దోమలు కూడా విపరీతంగా ఉంటున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా కుడుతున్నాయని, దీని వల్ల తామంతా వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ బాధలు తీర్చాలని వేడుకుంటున్నారు.

మహిళలు చట్టాన్ని తెలుసుకోవాలి

కడప ఐటీఐ సర్కిల్, జనవరి 6 ః మహిళల సంక్షేమ సంరక్షణ కోసం పాలక ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు రూపొందించి అమలు చేస్తుందని, వాటి పట్ల అవగాహన కలిగి ఆ చట్టాల వల్ల రక్షణ సమకూర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మెంబరు పర్వీన్‌భాను పేర్కొన్నారు. శనివారం నగరంలోని వన్‌స్టాప్ సెంటరును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆపదలో ఉన్న మహిళలకు వారి రక్షణకు మనోధైర్యం ఇచ్చే చట్టాల గురించి, న్యాయపరమైన సూచనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మమత, అడ్మినిస్ట్రేటర్ అశ్వని, పీవీ సునీత, కౌన్సిలర్ పర్వీన్, లీగల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు లూయీ బ్రెయిలీ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6 ః ఆరుచుక్కల స్పర్శ లిపితో అంధులకు విద్యావిధానం చేసిన మహనీయుడు లూయీ బ్రెయిలీ అని ఏపీ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎస్.కమాల్‌బాష పేర్కొన్నారు. కడప నగరం అగాడివీధి అనాధ వికలాంగుల సేవా కేంద్రంలో శనివారం లూయీ బ్రెయిలీ 166వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గోపాల్, వీరేష్, ఖాజావల్లి, కిశోర్, నాగార్జున, రసూల్, లక్ష్మీనాయుడు, నాగయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేడు నగరంలో 5కే రన్

కడప కలెక్టరేట్, జనవరి 6 ః 5వ విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఉదయం 7గంటలకు జిల్లా కేంద్రంలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్-2 శివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి - మావూరు కార్యక్రమాలను పురస్కరించుకుని కలెక్టర్ బాబూరావునాయుడు ఆదేశాల మేరకు 5కే రన్ నిర్వహిస్తున్నామన్నారు. 5కే రన్ మెయిన్ మున్సిపల్ హైస్కూలు నుంచి ఉదయం 7గంటలకు ప్రారంభం కానుందని, ఏ గ్రూపునకు చెందిన వారు నెహ్రూ పార్కు, ఎస్పీ బంగ్లా, కోటిరెడ్డి సర్కిల్ మీదుగా ఏడురోడ్ల కూడలికి చేరుకోవాలన్నారు. గ్రూప్-బిలో పాల్గొనే వారు కార్పొరేషన్ మెయిన్ స్కూలు గ్రూప్-బిలో పాల్గొనే వారు క్రిష్ణా సర్కిల్, గోకుల్ లాడ్జి, వన్‌టౌన్ మీదుగా ఏడురోడ్ల కూడలికి చేరుకుంటారని, నగరంలోని ప్రజలు, విద్యార్థులు, అధికారులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని జేసీ-2 శివారెడ్డి కోరారు.

ఐక్యతే దివ్యాంగుల బలం

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

కడప మారుతీనగర్, జనవరి 6 ః ఐక్యతే దివ్యాంగుల ప్రధాన బలమని, ఏ సమస్య వచ్చినా సాధించుకోవాలంటే ఐకమత్యం అనే ఆయుధ బలంతో సాధించుకోవచ్చని పలువురు నాయకులు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు పి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో శనివారం స్థానిక 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లె గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘ సేవకుడు సలావుద్దీన్, 49వ కార్పొరేటర్ జి.ఉమాదేవి, సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి, వ్యాపారవేత్త కె.రవీంద్ర హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు సీఎం చంద్రబాబు రూ.1000, 1500 అందిస్తూ జీవితం పట్ల భరోసా కల్పిస్తున్నారన్నారు.

100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

కార్యక్రమం అనంతరం జిల్లాలోని కడప, కమలాపురం, చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, సీకేదిన్నె తదితర మండలాల నుంచి వచ్చిన దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.




మాట్లాడుతున్న సలావుద్దీన్, వృద్ధురాలికి సన్మానం చేస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి, ఈశ్వరమ్మ

ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అన్నదాన కార్యక్రమం

హాజరైన దివ్యాంగులకు కార్యక్రమానంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్నసుబ్బయ్య, బీఎన్‌బాబు, మెడికల్ రెప్ కె.లక్ష్మి నరసింహ, సమితి నాయకులు ప్రభుదేవా, పెద్దోడు, సుబ్బారావు, వెంకటసాయి, వీరారెడ్డి, సుబ్బరాయుడు, సుధాకర్‌రెడ్డి, మహిళా నగర అధ్యక్షురాలు గౌసియ, విజయమ్మతదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఎంపికలో 71 మంది వైవీయూ విద్యార్థులు

కడప వైవీయూ, జనవరి 6 ః విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న చైతన్యవిద్యా సంస్థలు తమ పాఠశాలలో కావాల్సిన ఉపాధ్యాయుల ఎంపికల కోసం వైవీయూలో డిసెంబరు నెలలో నిర్వహించిన క్యాంపస్ ఎంపికలో వైవీయూ విద్యార్థులు 71 మందిని ఎంపిక చేశారు. ఈ ఇంటర్వ్యూలకు సుమారు 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో నుంచి 71 మందిని తుది రౌండుకు ఎంపిక చేసినట్లు వైవీయూ ప్లేస్‌మెంట్‌కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి ఎంపికైన అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ తమ కోర్సు పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చంద్రయ్య, ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రతినిధులు శివకుమార్, శ్రీనివాస్, వైవీయూ ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.



క్యాంపస్ సెలక్షన్‌లో ఎంపికైన విద్యార్థులు

హిందీ పండిట్‌ను నియమించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ

పోరుమామిళ్ల, జనవరి 6 : మండలంలోని గానుగపెంట జిల్లాపరిషత్తు హైస్కూల్లో హిందీపండిట్‌ను నియమించాలని డీఈవో శైలజను ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన గానుగపెంట జిల్లా పరిషత్తు హైస్కూలును తనిఖీ చేశారు. ఈసందర్భంగా అక్కడ హిందీ పోస్టు ఖాళీగా ఉందని, టెన్త్ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండటంతో వెంటనే డీఈఓ ఫోన్ చేయగా, ఆమె సానుకూలంగా స్పందించారు.

సంక్షిప్తం

అపరభగీరథుడు ముఖ్యమంత్రి



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న విజయజ్యోతి

గోపవరం, జనవరి 6 : ప్రజా సంక్షే పథకాలను పక్కాగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి అపర భగీరథుడని టీడీపీనేత వైవీయూ పాలక మండలి సభ్యురాలు ఎన్‌డి విజయజ్యోతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లెలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో సర్పంచ్ కలువాయి లక్ష్మిదేవి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో విజయజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలేని సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. అనంతరం కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చెక్కులు, డ్వాక్రా స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి పద్మజ, పీఆర్‌ఏఈ చిట్టిబాబు, వ్యవసాయాధికారి శివరామక్రిష్ణారెడ్డి, ఎంఈఓ చెన్నయ్య, మల్లెంకొండ దేవస్థాన చైర్మన్ వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అట్లూరు, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియో గం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ముత్తుకూరులో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే కృషి చేస్తామన్నారు. ఎంపీపీ ప్రాథమిక పాఠశాలకు తాగునీటి సదుపాయం లేకపోవడంతో తాగునీటి సదుపాయం కోసం ఏపీఎం శివప్రసాద్ తాగునీటి మోటారును ఆ స్కూలుకు విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కుప్పయ్య, ఎంపీటీసీ శ్యామలమ్మ, ఎంపీడీఓ రెడ్డెయ్యనాయుడు, తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, పశువైద్యశాఖాధికారి మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌ఎస్‌ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బద్వేలు, జనవరి 6 : స్థానిక ఎస్‌బీవీఆర్ డిగ్రీకళాశాలలో శనివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టీఎన్‌ఎస్‌ఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బెనర్జి, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలి



రైతు సదస్సులో ప్రసంగిస్తున్న డీన్ డాక్టర్ రమేష్‌బాబు, కళాశాల సెక్రటరీ రితేష్‌కుమార్‌రెడ్డి, హాజరైన రైతులు, స్టాల్ ఏర్పాటు చేసిన దృశ్యం

బద్వేలు, జనవరి 6 : రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని పంటలు సాగుచేస్తే మంచి దిగుబడులు వస్తాయని ఆచార్యఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలోని ఎస్‌బీవీఆర్ కళాశాలలోని ఆడిటోరియంలో అగ్రికల్చరల్ కళాశాల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సాగుకు సాంకేతిక పరిజ్ఞానం తోడైతే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. ఈ సమయంలో ఎలాంటి పంటలు సాగు చేయాలి, సస్యరక్షణ చర్యలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం తెలియజేయడమే సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతులకు ప్రభుత్వపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రైతులు కూడా పంటల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కేవికే శాస్త్రవేత్త అంకయ్య మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం గురించి రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల చైర్మన్, కరెస్పాండెంట్ కె.విజయమ్మ మాట్లాడుతూ తన తండ్రి హయాం నుంచి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. కళాశాలల సెక్రటరీ కె.రితేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌బీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజామిత్ర మండలిని ఏర్పాటు చేసి రైతులకు సేవలు అందించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో వివిధ ప్రైవేటు కంపెనీలు, రైతులు సులభతరంగా ఏ విధంగా వ్యవసాయం చేయాలో వివరిస్తూ నూతన వ్యవసాయ పరికరాలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యం గురించి స్టాల్ ఏర్పాటు చేశారు. రైతు సదస్సుకు రైతుల నుంచి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమంలో కె. రాజారెడ్డి, టిసిఎం నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మిరెడ్డి, అగ్రికల్చర్‌శాస్త్రవేత్తలు డాక్టర్ జి. కరుణాసాగర్, సునీల్‌కుమార్, శ్రీనివాసులు, వీరయ్య, రవికుమార్ స్వర్ణలత, లీలాకౌవల్య, కళాశాల ఏఓ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు చివరి ఆయకట్టుకు చేరిన గంగనీరు



పిట్టికుంట వద్ద డిస్ట్రిబ్యూటరీ కాలువలో ప్రవహిస్తున్న తెలుగుగంగనీరు

కాశినాయన, జనవరి 6 : మండలంలోని తెలుగుగంగ ఎడుమకాలువకు అనుబంధంగా 8-1 డిస్ట్రిబ్యూటరీ కాలువను ప్రభుత్వం 11.2 కిలోమీటర్ల పొడవున ఏర్పాటు చేసింది. కలసపాడు, కాశినాయన మండలాలకు సంబంధించి కలసపాడు నుంచి ఓబుళాపురం వరకు దాదాపు 7 గ్రామాల మీదుగా ఈకాలువకు నీరు ప్రవహిస్తుంది. డిస్ట్రిబ్యూటరీ కాలువకు పుష్కలంగా నీరు వదిలినప్పటికీ కొందరు అక్రమంగా కాలువకు గండ్లు వేసి నీటిని మళ్లించడంతో ఆయుకట్టు చివరి వరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఇటీవల ఆంధ్రజ్యోతిలో గంగనీటితో రైతు బెంగతీరేనా అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన తెలుగుగంగ అధికారులు డిస్ట్రిబ్యూటరీకాలువకు అక్రమంగా తీసిన గండ్లను అధికారులు మిషన్లతో పూడ్పించారు. దీంతో నాలుగురోజులుగా డిస్ట్రిబ్యూటరీకాలువ చివరి ఆయుకట్టు వరకు నీరు నడుస్తుంది. ప్రస్తుతం కాలువ కింద సాగు చేసిన హైబ్రిడ్ సజ్జ, జొన్న ఉల్లి తదితర పంటలకు రైతులు ఇంజన్లు, మోటార్ల సహాయంతో పంటలు తడుపుకుంటున్నారు. గంగ అధికారులు స్పందించి ఆయుకట్టు చివరి వరకు నీరు నడిపించడంపట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాను...ఎమ్మెల్యే





రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, చంద్రన్న తోఫాను అందిస్తున్న విజయజ్యోతి

బి.కోడూరు, జనవరి 6 : బద్వేలు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అన్నిరకాల సంక్షేమ పథకాలు అందించి, అన్నివిధాలా అభివృద్ధి చేయాలనే పట్టుదలతో పార్టీ మారడం జరిగిందని ఎమ్మెల్యే తిరువీధి జయరాములు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పాయలకుంట్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షతన ఎంపీపీ బోరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 12శాతం మాత్రమే వర్షాలుపడి, రైతులకు కొంత మేర మేలు జరిగి పంటలు పండాయని, గ్రామీణ మౌలిక సదుపాయాలపై పండుగలా జరుపుకుంటున్నామన్నారు. పార్టీ మారిన తరువాత పార్టీలకు అతీతంగా 6500 పెన్షన్లు ఇప్పటికీ ఇచ్చానన్నారు. బ్రహ్మంసాగర్ నుంచి ఎల్‌ఎస్‌పీ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. రూ.37.50 కోట్లతో బద్వేలు పోరుమామిళ్ల రోడ్డు నిర్మాణం సీఎంను అడిగిన వెంటనే మంజూరు చేశారన్నారు. అనంతరం వైవీయూ పాలకమండలి సభ్యురాలు, నియోజకవర్గ టీడీపీ నాయకురాలు విజయజ్యోతి మాట్లాడుతూ ప్రజలకు అవసరం ఉన్న సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు గ్రామాలకు వచ్చారని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్‌కింద అత్యధికంగా ప్రజలకు డబ్బులు ఇప్పించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీటీసీ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ నరసింహులు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, మండల స్పెషల్ ఆఫీసర్ హరినాథ్, ఎంపీడీఓ మల్లయ్య, తహసీల్దార్ దుగ్గిరెడ్డి, అన్నిశాల అధికారులు పాల్గొన్నారు.

గంగనీటితో కొత్తపల్లె చెరువును నింపాలి



ఇరిగేషన్ ఎస్సీతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బద్వేలు, జనవరి 6 : వీరపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొత్త చెరువుకు గంగనీరు రావడం లేదని, దీంతో ఎడారిని తలపిస్తోందని.. తక్షణం బ్రహ్మంసాగర్ నీటిని కొత్త చెరువుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని జన్మభూమి కార్యక్రమానికి కొత్త చెరువుకు శనివారం వచ్చిన ఎమ్మెల్యే జయరాములుకు గ్రామస్థులు విన్నవించారు. కొత్త చెరువులో అధికశాతం ఎస్సీ, ఎస్టీలు ఉన్నామని, సొసైటీవారు భూములు ఇచ్చారన్నారు. చెరువులో నీరు లేకపోవడంతో చెరువు కింద ఉన్న దాదాపు 500ఎకరాల భూములను సాగు చేసుకోలేకపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సాగునీరుకు నోచుకోలేదని, వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ ఎస్సీతో ఫోన్‌లో మాట్లాడారు. వారం రోజుల వ్యవధిలో సమస్యలను పరిష్కరించి, కొత్త చెరువుకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె దృష్టికి తెచ్చారు. సంబంధితశాఖా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి బ్రహ్మంసాగర్ కాలువను కొత్త చెరువుకు ఏర్పాటు చేసి నీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అదే విధంగా కొత్త చెరువు గ్రామానికి రోడ్ల నిర్మాణాలకు రూ. 20లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

న్యాయ సలహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దవటం మేజిస్ట్రేట్ రాజశేఖర్‌రెడ్డి

అట్లూరు, జనవరి 6 : గ్రామీణ ప్రజలు న్యాయ సలహాలపై అవగాహన కలిగి ఉండాలని సిద్దవటం మేజిస్ట్రేట్ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ రఫిలు పేర్కొన్నారు. అట్లూరు క్రాస్‌రోడ్డులో శనివారం ఎస్ఐ ఆధ్వర్యంలో న్యాయసలహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే ప్రజలు ఎక్కువ మంది న్యాయ సలహాలపై అవగాహన లేక కేసులు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. ఎటువంటి క్రిమినల్ కేసులు అయినా రాజీమార్గానే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లాయర్లు లక్ష్మీరెడ్డి, ఇమ్మానియేలు, పోలీసు సిబ్బంది మల్లికార్జున, జగన్, ప్రకాష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణలు తొలగిస్తాం - టీపీఓ శివగురుమూర్తి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6: ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి నందిని క్లాత్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగిందని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శివగురుమూర్తి తెలిపారు. శనివారం వైసీపీ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని కొలతలు వేశారు. దాదాపు రెండు సెంట్లకుపైగా మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టారని ధ్రువీకరించారు. గతంలో బీపీఎస్ కింద రెగ్యులర్ చేసిన కాంప్లెక్స్‌ను ఆక్రమణలున్నందున రద్దు చేస్తామన్నారు.

మెరుగైన పాలన కోసమే జన్మభూమి

● 17, 18 వార్డుల జన్మభూమి సభలో లింగారెడ్డి, రఘు, గురివిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6: ప్రభుత్వ పాలనను మెరుగుపరచడానికే జన్మభూమి-మావూరు సభలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ప్రభుత్వ అధికారులు బాధ్యతగా పనిచేయించడనికి సభలు తోడ్పడుతాయని మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, పౌరసరఫరాల ఛైర్మన్ లింగారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక 17వ వార్డులోని బీసీ హాస్టల్‌లో కౌన్సిలర్ కందుకూరి అనసూయ అధ్యక్షతన జన్మభూమి-మావూరు సభ జరిగింది. ఈ సభలో వారుమాట్లాడుతూ చంద్రబాబు పాలనాద్రష్టడని అందుకే ఆయన 9 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసినా తిరిగి మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నర న్నారు. ప్రభుత్వంను ప్రజల వద్దకు చేర్చడంలో చంద్రబాబు సఫలీకృతుడయ్యారన్నారు. మాజీ ఛైర్మన్ గురివిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రశ్నించే చైతన్యం జన్మభూమి సభల ద్వారా చంద్రబాబు అవకాశం కల్పిస్తున్నాడన్నారు.



18వ వార్డులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నలింగారెడ్డి, రఘు, గురివిరెడ్డి

● 18 వార్డులోని ఉర్దూ హైస్కూలులో కౌన్సిలర్ రఫిక్ అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. సభలో ఛైర్మన్ రఘు మాట్లాడుతూ చంద్రన్న బీమాపథకం వల్ల పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆర్థిక భద్రత ఇస్తున్నదన్నారు. రూ.15 ప్రీమియంతో సాధారణ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు అందిస్తున్నదన్నారు. ఇటువంటి పథకం ఏ రాష్ట్రంలో లేదన్నారు. మాజీ ఛైర్మన్ గురివిరెడ్డి మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లే కాకుండా సబ్సీడీ రుణాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీటీ చంద్రశేఖర్‌రెడ్డి, హెడ్మాస్టర్ రామసుబ్బారెడ్డి, సీవో రసూలమ్మ, విమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

తాడిపత్రిని చూసి ప్రొద్దుటూరును అభివృద్ధి చేయండి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6: తాడిపత్రి మున్సిపాలిటీని చూ సి ప్రొద్దుటూరు పట్టణాన్ని అభివృద్ధి చే యాలని న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు భాస్కర్, కమిషనర్ శేషన్న, ఛైర్మన్ రఘురామిరెడ్డిలకు సూచించారు. శనివారం 20వ వార్డు జన్మభూమి సభలో భాస్కర్ పలు ప్రశ్నలకు అధికారులకు సందించారు. అధికారులు ఎవరు వచ్చినా వాళ్ల స్వార్థం చూసుకుని వెళుతున్నారు తప్ప ప్రొద్దుటూరును అభివృద్ధి చేయాలని చూడటంలేదన్నారు.

ఆర్.కృష్ణయ్యను విమర్శించే అర్హత వారికి లేదు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6: ప్రభుత్వానికి తొ త్తులుగా మారి పోటీ సం ఘాలు పెట్టుకున్న మాజీ విద్యుత్తు సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావులకు ఆర్.కృష్ణయ్యను విమర్శించే అర్హత లేదని వి ద్యుత్తు బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జయరాంయాదవ్ విమర్శించారు. శనివారం డివిజన్ కమిటీ నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగుల సంఘం నుంచి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా తొలగించి నూతన కమిటీ ఏర్పాటు చేయడం, మాజీ నేతలు జీర్ణించుకోవడంలేదన్నారు.ర్.కృష్ణయ్య నాయకత్వాన్ని తిరస్కరిస్తూ ఆయన జాతీయ నాయకుడు కాదని విమర్శలు చేయడం వారి ఉద్యమస్థాయిని తెలియజేస్తున్నదన్నారు. డివిజన్ అధ్యక్షులు బి.ఎన్.మూర్తి కార్యదర్శి కృష్ణయాదవ్, నాగరాజు, లక్ష్మినారాయణ, పి.వి.మురళి, శివసాగర్ పాల్గొన్నారు.



పేదల అభివృద్ధికే ప్రభుత్వ పథకాల అమలు

రాజుపాళెం, జనవరి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజలు అభివృద్ధి చెందాలని పథకాలను అమలు చేసి ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి డైరెక్టర్ చెమికల పురుషోత్తంరెడ్డి, ఎంపీపీ దివ్య అనుజ్ఞ పేర్కొన్నారు. శనివారం తొండలదిన్నె, వాసుదేవపురం గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఇబ్బందుల్లో ఉన్నా రైతు రుణమాఫీ, డ్వాక్రా గ్రూపు మహిళలు రూ.10 వేలు ఆర్థిక సాయం, రూ.200 ఉండే పెన్షన్‌ను రూ.1000లకు అమలు చేయడంతోపాటు ఆ పథకాలను అమలు చేయడం ఓ టీడీపీ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వపరంగా అమలు చేస్తున్న తీరును బట్టి ప్రభుత్వం ఏ విధంగ పనిచేస్తోందో ప్రజలు గుర్తించాలని సూచించారు. ఏవో అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీతోపాటు రైతు రథం, రైతుమిత్ర గ్రూపులకు ట్రాక్టర్లు మంజూరు చేశామని తెలిపారు. శనగ ఇన్సురెన్స్ రాష్ట్రంలోనే అత్యధికంగా రాజుపాళెం మండలానికి రూ.20 కోట్లు పైబడి వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కిరణ్‌జ్ఞానమూర్తి, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎఇ వివేకానందరెడ్డిబాబు, వైద్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రాలను అందిస్తున్న నీటిపారుదల శాఖ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి తదితరులు

సినిమా గైడ్

ప్రొద్దుటూరు

సుధ	: హలో
వెంకటేశ్వర	: ఎంసీఏ
బీవీఎస్	: వాళ్లిద్దరికి 18
ఆరవేటి	: హంటర్
అర్చన	: జై లవకుశ
సినీహబ్:స్క్రీన్-1:	ఒక్క క్షణం
స్క్రీన్ -2:	జూమంజి 3జి
స్క్రీన్ -3	: 2 కంట్రీస్

అర్హులందరికీ పథకాలు ఏవీ?

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 6 : జన్మభూమిలో అర్హులందరికీ పథకాలు అందడం లేదని ఎంపిటిసి సభ్యుడు వీరారెడ్డి, సర్పంచ్ దస్తగిరిలు మండలాధికారుల దృష్టికి తెచ్చారు. శనివారం సాయంత్రం తాళ్ళమాపురం గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ఆవరణంలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈసభకు సర్పంచ్ దస్తగిరి అధ్యక్షత వహించారు. ఎంపిటిసి సభ్యుడు వీరారెడ్డి, సర్పంచ్ దస్తగిరిలు మాట్లాడుతూ తమ గ్రామంలో అర్హులందరికీ పెన్షన్ సౌకర్యం అందడం లేదన్నారు. పార్టీలకతీతంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందచేయాలని ఎంపిటిసి సభ్యుడు వీరారెడ్డి అధికారులకు చెప్పారు. జన్మభూమి కమిటీ పేరుతో కొందరికి అర్హత ఉన్నా పథకాలు అందకపోవడం దారుణమన్నారు. ప్రతి ఒక్క అర్హుడి జాబితాను బహిరంగంగా ప్రకటించాలని కోరారు. తహసిల్దారు వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు కమిటీ అనంతరం తిరిగి పరిశీలన చేసి అర్హులకు పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్‌కార్డుల్లో బియ్యం పంపిణీ సమయంలో వేళి ముద్రలు రాకపోతే ఒకరిద్దరు కుటుంబ స భ్యులు ఉన్న వారికి వీఆర్వోల ద్వారానే సరుకులు అందచేస్తామన్నారు. పంటల ఇన్సూరెన్స్ గురించి ఆ గ్రామస్తుడు సాంబశివారెడ్డి మాట్లాడుతూ 2016-17ఆర్థిక ఏడాదిలో శెనగ పంటకు సంబంధించి ఇన్సూరెన్స్ రావడం లేదన్నారు. ఈ విషయంపై ఎఇవో విజయలక్ష్మి మాట్లాడుతూ 2016-17 ఏడాది శెనగ ఇన్సూరెన్స్‌కు 12మంది రైతులకు అనుమతి వచ్చిందని, వే రుశనగ పంటకు వాతావరణ బీమా 2015- 16కింద ఇన్సూరెన్స్ మంజూరైనట్లుఆమె వివరించారు. ఎంపీడీఓ సుబ్రమణ్యం, ఇఓపీఆర్డీ హసీనా, పిఆర్ ఏఈ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం



అర్హులందరికీ ఇళ్ల స్థలాలు-ఆర్డీఓ

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 6: అమృతానగర్‌లో అర్హులైన అందరికి ఇంటి స్థలాలను ఇస్తామని ఆర్డీవో వి.నాగన్న అన్నారు. శనివారం సాయంత్రం ఆర్డీవో నాగన్న స్థానిక తహసీల్దారు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృతానగర్‌లో 2912 ఖళీ స్థలాలు ఉండగా 3579 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపరాఉ. కొద్దిరోజుల కిందట నాలుగు మండలాలకు చెందిన 43 మంది వీఆర్వోలలో ఈ దరఖాస్తులను విచారణ చేయించామన్నారు. వీఆర్వోలు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించాలన్నారు. దరఖాస్తులన్నింటిని స్కానింగ్ చేస్తున్నామని, అర్హతల ఉన్న వారందరికి ఇంటి పట్టాలను అందజేస్తామన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, రాజకీయ ప్రమేయం ఉండదని, అర్హులైన వారందరికి పట్టాలను ఇస్తామన్నారు. జన్మభూమిలో కూడా ఇంటి నివేశన స్థలాలకై దరఖాస్తులను అందజేయవచ్చన్నారు. విచారణ పూర్తయిన అనంతరం అభ్యంతరాలకు వారం రోజులు గడువు ఇచ్చి అనంతరం తిరిగి విచారణ చేసి ఫైనల్ వివరాలను బహిరంగ పరుస్తామన్నారు. గతంలో ఇంటి నివేశన ధ్రువీకరణ పత్రం జారీ చేయబడి ఉన్నవారు ఆ స్థలంను నివాసమునకు ఉపయోగించుకొననివారు కూడా తమకు జారీ చేసిన ఇంటి నివేశ ధ్రువీకరణ పత్రంను సంబందిత రికార్డులను జత చేయాలన్నరు. ఈ ధ్రువీకరణ పత్రాలను తహసీల్దారు కార్యాలయంలో అందజేసిన వారికి కూడా కలెక్టర్ ఇంటి పట్టా జారీ చేస్తారన్నారు.

ప్రాణభయం ఉందని ఆర్డీఓకు వినతి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 6: తన అన్న నుంచి ప్రాణభయం ఉందని రాజశేఖర్ అనే వ్యక్తి ఆర్డీఓ నాగన్నకు వినతి పత్రం ఇచ్చారు. రాజశేఖర్ రెండు రోజుల నుంచి తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేస్తున్నారు. శనివారం తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన ఆర్డీవోకు రాజశేఖర్ ఇచ్చిన వినతిలో ఇంటికి తన అన్న తాళం వేశారని, సమస్య కోర్టులో ఉందన్నారు. తన అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.దీంతో డీఎస్పీ శ్రీనివాసరావుకు ఆర్డీఓ ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.

నేడు పుస్తకావిష్కరణ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 6: ఉపాధ్యాయురాలు, రచయిత్రీ కోటా (దొరగల్లు) దుర్గాభవానీ రచించిన ఆత్మవలోకనం పద్యకావ్యాన్ని ఆవిష్కరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైఎంఆర్‌కాలనీలోని సాయిబాబా ఆలయంలో పుస్తకావిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు.

రాయచోటి
నియోజకవర్గం

రాయచోటి రూరల్ - రామాపురం - చిన్నమండెం - గాలివీడు

పీఆర్ఎస్ఎఫ్ రాయచోటి పట్టణ నూతన కమిటీ ఎన్నిక

రాయచోటిరూరల్, జనవరి 6 : పట్టణంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో పీఆర్ఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీని శనివారం పీఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు సుంకు రవీంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా హరీష్‌లతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.



మహేష్ హరీష్

సంక్షిప్తం

జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక వర్గ సభ్యుడిగా రాంబసిరెడ్డి



రామాపురం, జనవరి 6 : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియామకం జరిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకవర్గ సభ్యుడిగా రామాపురం మండలం బండపల్లె పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లెకు చెందిన ఊరగాయల రాంబసిరెడ్డిని నియమించారు. ఆ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక వర్గం నియామక ఉత్తర్వులు ద్వారా తెలిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తన నియామకానికి కృషి చేసిన రమేష్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో ముగ్గుల పోటీలు

రాయచోటిటౌన్, జనవరి 6 : సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీలోని షిరిడీ సాయి ఆలయంలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు ఉంటాయని ఆలయ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బయారెడ్డి, కోశాధికారి కొప్పల గంగిరెడ్డిలు తెలిపారు. పాల్గొన దలచిన వారు 10వ తేదీ 12 గంటలలోపు పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే 11వ తేదీన గురువారం ఉదయం 9 గంటలకు 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వెల్‌బేబీషో ఉంటుందని పోటీకి వచ్చే వారు పిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్డులను తీసుకురావాలన్నారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

లక్కిరెడ్డిపల్లె, జనవరి 6 : ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అప్పాస్ జిల్లా కోశాధికారి నరసింహులు పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో రవికుమార్‌రెడ్డికి ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో సెప్టెంబరు 1 నుంచి అమలు లేకున్నా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు గతంలో ఎంతో మంది పెన్షన్ కోల్పోయి మృత్యువాత పడిన ఉపాధ్యాయ కుటుంబాలు పెన్షన్ లేకపోవడంతో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చేంతవరకు అప్పాస్ యూనియన్ పోరాటం చేస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో రవికుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీపై ఎమ్మెల్యే చిందులు

» తిప్పికొట్టిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, ప్రసాద్‌బాబులు » జన్మభూమి గ్రామసభలో ఉద్రిక్తత

» సభ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



సభలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య వాగ్వివాదం జరుగుతున్న దృశ్యం, చంద్రన్న కానుకలు అందజేస్తున్న రమేష్‌రెడ్డి, ప్రసాద్‌బాబులు

రాయచోటిటౌన్, జనవరి 6 : రాయచోటి మున్సిపాలిటీలోని కొత్తపేట రామాపురంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభ సాక్షిగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అధికార పార్టీ పనితీరుపై చిందులు వేయడంతో... అక్కడే ఉన్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి, టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబులు తిప్పికొట్టారు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వాదంతో జన్మభూమి గ్రామసభలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పదేళ్లుగా మీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా రాయచోటికి నువ్వు ఏం చేశావ్.. అని మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, నాలుగేళ్లుగా మీరేం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు అభివృద్ధిపై వాగ్వాదానికి దిగడంతో జన్మభూమి గ్రామసభలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మున్సిపాలిటీలోని కొత్తపేట రామాపురంలో 15, 16, 17, 18 వార్డులకు సంబంధించి జన్మభూమి గ్రామసభ ఈ వాగ్వాదానికి వేదికైంది. ఈ గ్రామసభకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డితో పాటు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబులు హాజరయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలకు సభాముఖంగా తెలియపరిచారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 2027కు రాష్ట్రాన్ని అగ్రగామిగా 2030కు దేశంలోనే అభివృద్ధి రాష్ట్రంగా చేస్తామని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఎప్పుడో చేసేది ఏమిటి ప్రస్తుతం ప్రజల సమస్యలను తీర్చండంటూ మాట్లాడారు. దీనిపై ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి ఈ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందని, ఎవరి స్వార్థం కోసమో పనిచేయమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 2 వేల మందికి రాయచోటి పట్టణంలో రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత టీడీపీది అన్నారు. ఇలా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం జరిగింది. టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు కలుగజేసుకుని పది సంవత్సరాలుగా మీరు ఎమ్మెల్యేగా రాయచోటి పట్టణానికి ఏంచేశారో చెప్పాలన్నారు. మీ అనుచరులు కౌన్సిలర్లుగా పది సంవత్సరాలుగా వైసీపీ పాలకవర్గం ఉన్నా కౌన్సిలర్లు అంతా మీ వాళ్లే ఉన్నా ఏ వీధిలో ఒక్క సిమెంటు రోడ్డు కూడా సక్రమంగా లేదు. ఆ విషయం మీకు తెలియదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అధికార పార్టీపై స్వార్థం కోసం చిందులు వేయడం తగదన్నారు. దీంతో జన్మభూమి గ్రామసభలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇందులో స్వార్థం ఏముందంటూ ఎమ్మెల్యే సభ నుంచి వెళ్లిపోయారు. గ్రామసభకు హాజరైన ప్రజలు వారి మధ్య జరుగుతున్న వాగ్వాదాన్ని వింటూ ఉండిపోయారు. అనంతరం హౌసింగ్, మున్సిపల్, వైద్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే చంద్రన్న బీమా చెక్కులు, సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ నసిబున్ ఖానం, వైస్ చైర్మన్ ఇందాదుల్లా, కౌన్సిలర్లు, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

పట్టు ఉత్పత్తుల్లో దేశాన్ని అగ్రగామి చేయడమే లక్ష్యం

» కేంద్ర పట్టుపరిశ్రమ పరిశోధనా డైరెక్టర్ డాక్టర్ శివప్రసాద్

రాయచోటిటౌన్, జనవరి 6 : పట్టు ఉత్పత్తుల్లో భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర పట్టుపరిశ్రమ పరిశోధనా శిక్షణా కేంద్రం డైరెక్టర్ ఆఫ్ మైసూర్ డాక్టర్ శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన కడప- రాయచోటి మార్గంలోని పట్టుపరిశ్రమ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం పట్టు ఉత్పత్తులు చైనా నుండి దిగుమతులు పూర్తి స్థాయిలో తగ్గాయన్నారు. భారతదేశంలో పట్టు పరిశ్రమను ఉత్పత్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా వేసవిలో ఉష్ణోగ్రతలను, వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా కొత్త వంగడాలను తీసుకొస్తున్నామని చెప్పారు. వీటిలో జీ4 ఎంఎస్‌జీ, ఎంఎస్62, కావేరి, గోల్డ్ వంగడాలు ప్రధానమైనవన్నారు. అంతేగాక 58 ఇంటు 16, ఎన్ఆర్ ఇంటు 56 ఈ పురుగులు మంచి దిగుబడులు ఇస్తున్నాయని వాటిని రైతులు ఉపయోగిస్తే లాభాల బాటలో పయనించవచ్చునన్నారు. గతంలో పట్టుగూళ్లు అధికంగా చైనా నుండి అధికంగా దిగుమతి అయ్యేవని ప్రస్తుతం దిగుమతి తగ్గిందన్నారు. ప్రధానంగా భారతదేశంలోని తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పట్టు ఉత్పత్తులు పుంజుకుంటున్నాయని తెలిపారు. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పట్టుపరిశ్రమను అభివృద్ధి చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రైతన్నలకు అధిక ఆదాయాలు తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని మల్బరీ సాగుపై దృష్టి సారించి పట్టు ఉత్పత్తులను పెంచాలని సూచించారు.



విలేకర్లతో మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాద్

ప్రజల సమస్యలు ఇప్పుడు గుర్తుకొచ్చాయా

రాయచోటిటౌన్, జనవరి 6 : ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చెన్నముక్కపల్లె సర్పంచ్ శ్రీనివాసులరెడ్డిలకు ప్రజల సమస్యలు జన్మభూమి సందర్భంగా గుర్తుకొచ్చాయా అని మండల టీడీపీ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చెన్నముక్కపల్లె హైస్కూల్‌లో జరిగిన గ్రామసభకు వచ్చిన ఎమ్మెల్యే అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అనవసరమైన రాద్ధాంతం చేయడం ఏమిటన్నారు. తాగునీటి సమస్య ఎన్నో రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్నా పట్టించుకోని ఎమ్మెల్యే, సర్పంచులకు ఇప్పుడు గుర్తుకొచ్చాయా అన్నారు. గ్రామంలో ఒక్కొక్క ఇంటికి 3 వేల రూపాయలు పన్ను వసూలు చేస్తూ కనీసం ప్రజలకు నీరు కూడా ఇవ్వకుండా ఆ నిధులు ఏ మయ్యాయో ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు చెప్పాలన్నారు. 32 బోర్లు వేశాను ప్రజలకు నీరిచ్చాను అంటున్న సర్పంచ్ గతంలో ఉన్న సర్పంచ్ వేసిన బోర్ల నుంచి నీరిస్తున్నారే తప్పా ఆయన చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు నీటి సమస్యను తీర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు లేదా అన్నారు. చెన్నముక్కపల్లె అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు లేదన్నారు. కేవలం జన్మభూమి గ్రామసభలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారే తప్పా అభివృద్ధి కోసం కాదన్నారు. ప్రజల కోసం తాగునీటికై దీక్షలు చేయడానికి నేను సిద్దంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, సర్పంచ్ బసయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 6 : లక్కిరెడ్డిపల్లె శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థులు స్వచ్ఛ జాతర కార్యక్రమంలో శనివారం జాతరలో పిచ్చిమొక్కలు తొలగించారు. అనంతరం ఎనమలవాండ్లపల్లె, కే.వడ్డెపల్లె గ్రామాల్లో పర్యటించి మరుగుదొడ్డి నిర్మాణం, స్వచ్ఛభారత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సహదేవరెడ్డి, అధ్యాపకులు శాంతయ్య, సుందర్‌రాజు, రామచంద్రయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: 2 కంట్రీస్
గౌతమ్	: హలో
సాయి	: ఎంసీఏ
సోనీరాజ్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ

వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు

కడప స్పోర్ట్స్, జనవరి 6 ః రంపతాడు గ్రామంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వలంటరీ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైవీయూ కామర్స్ విభాగం సహాయ ఆచార్యులు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయభారతి, విద్యార్థులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం







ప్రసంగిస్తున్న ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, రేషన్‌కార్డు అందిస్తున్న వాసు, హరిప్రసాద్, చంద్రన్న కానుకలు అందజేస్తున్నశ్రీనివాసరెడ్డి,వికాస్ హరిక్రిష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు

కడప కలెక్టరేట్, జనవరి 6 ః పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అర్హులైన వారందరికీ ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోనుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 25వ డివిజన్‌లో డీఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూలులో జన్మభూమి - మా వూరు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, డివిజన్ ఇన్‌ఛార్జ్ నిజాం, జన్మభూమి అధికారులు అర్హులైన వారికి 25 రేషన్‌కార్డులు అందజేశారు. అలాగే మరికొందరికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నేతలు హరిప్రసాద్, కార్పొరేటర్ నాగమణి, దుర్గాప్రసాద్, అమీర్‌బాబు, బాలక్రిష్ణయాదవ్, ఫైరోజ్, నాయబ్, జయకుమార్,బాషారెడ్డిప్రసాద్,జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనే తెలుగుదేశం లక్ష్యం

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6 ః ప్రభుత్వ పథకాల అమలు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ కోణం, పక్షపాతం ఉండదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి - మా వూరు కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక సంస్థ పరిధిలో 5,16,25,35,45 డివిజన్లలో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. 45వ డివిజన్‌లో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సరస్వతమ్మ, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి బి.హరిప్రసాద్, దుర్గాప్రసాద్, జిలానీబాష, కార్పొరేషన్‌ఫ్లోర్‌లీడర్ విశ్వనాథరెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు వరప్రసాద్, విజయబాబు, దొమ్మవరం దాసు పలువురు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యావికాసం కార్యక్రమంలో విద్యార్థినుల నృత్యాలు అలరించాయి.


రైల్వేస్టేషన్‌లో 12 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

కడప కల్టెక రేట్, జనవరి 6 ః కడప రైల్వేస్టేషన్‌లోని 3వ ఫ్లాట్‌ఫాం వద్ద బ్రిడ్జి సమీపంలో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే ఏఎస్‌వో నాగార్జున రెడ్డి, ఎంఎల్‌ఆర్‌ఐ నరసింహులు శనివారం పట్టుకున్నారు. రైల్వేస్టేషన్ నుంచి బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నవిషయంపై వారికి సమాచారం అందగా అక్కడికి వెళ్లి పరిశీలించగా బియ్యం రవాణాకు సిద్దం చేసిన కొందరు మహిళలు అక్కడికి నుంచి పారిపోయారు. 12 క్వింటాళ్ల బియ్యాన్ని వారు స్వాధీనం చేసుకుని 6ఎ కేసు నమోదు చేశారు. బియ్యాన్ని సమీప డీలర్ ఎస్తేరురాణికి అందజేసినట్లు ఏఎస్‌వో నాగార్జునరెడ్డి తెలిపారు.

అగ్ని ప్రమాద బాధిత నిరాశ్రయులను ఆదుకోవాలి

కడప క్రైం, జనవరి 6 ః బద్వేలు పట్టణంలోని అగ్ని ప్రమాద బాధితులైన నిరాశ్రయులను ఆదుకోవాలని జనసేన యువ నాయకుడు శివప్రసాద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్‌రాజు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు.

ఘనంగా వాసవీమాత వ్రతం



మర్రిచెట్టు తొర్రలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, పాల్గొన్న భక్తులు

కడప కల్చరల్, జనవరి 6 ః కడప నగరంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా శనివారం వాసవీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో వాసవీ మాలధారణ భక్తులు 102 మంది దంపతులచే అమ్మవారిని 102 గోత్రీకుల వంశ వృక్షాలతో ప్రత్యేక అలంకారంచారు ఈ కార్యక్రమం ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంస్థల సహకారంతో నిర్వహించబడింది.

అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కడప రవీంద్రనగర్, జనవరి 6 ః అర్హులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్‌సీపీ నగర కార్యవర్గసభ్యుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం 16వ డివిజన్ మామిళ్లపల్లెలో జరిగిన జన్మభూమిలో వారు వినతిపత్రం అందజేశారు. అర్హులైన పేదలకు వెంటనే ఇళ్లస్థలాలు, పింఛన్లు అందజేయాలని కోరారు.

పందెం రాయుళ్ల అరెస్టు

8 కోళ్లు స్వాధీనం

కడప క్రైం జనవరి 6: కడప నగరం రామయ్యసత్రం, తిలక్‌నగర్, సరోజినీ నగర్ ప్రాంతాల్లో శనివారం సాయంత్రం రిమ్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు పందెం రాయుళ్ల పై కేసులు నమోదు చేశారు. రామాంజనేయపురానికి చెందిన విజయ్, మరో ఆరుగురు కలిసి తిలక్‌నగర్, రామయ్యసత్రం, సరోజినీ నగర్‌లలో కోడి పందేలు నిర్వహిస్తుండగా వారిపై కేసు నమోదు చేసి 8 కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

'జన్మభూమికి జనం లేరంటూ వైసీపీ విష ప్రచారం'



విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ నేత దుర్గాప్రసాద్

కడప సెవెన్‌రోడ్స్, జనవరి 6 ః ఈ నెల 2వతేదీ నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి - మాఊరుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని, సమస్యల పరిష్కారానికి జన్మభూమి సరైన వేదికని ప్రజలు గుర్తించారని టీడీపీ నేత దుర్గాప్రసాద్ అన్నారు. ఆయన శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జన్మభూమికి వస్తున్న స్పందన చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేక 24వ డివిజన్‌లో జనం లేరంటూ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. హామీలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేరుస్తుండడంతో దిక్కుతోచక వైసీపీ నేతలు అవాస్తవాలు, అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. విజయవాడ దుర్గ గుడిలో లోకేష్ కోసం తాంత్రిక పూజలు చేయించారని వైసీపీ ఆరోపణలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఖాజీలు నిజాం బుఖారి, మొహిద్దీన్‌సాహెబ్, టీడీపీ నేత బాషామోదీన్ పాల్గొన్నారు.

బొజ్జ క్రిష్ణకు సన్మానం



బొజ్జ క్రిష్ణను సన్మానిస్తున్న దృశ్యం

కడప స్పోర్ట్స్, జనవరి 6 ః బొజ్జ క్రిష్ణ సేవలు శాఖకు ఎంత గానో ఉపయోగపడ్డాయని, అయితే ప్రభుత్వ శాఖల్లో బదిలీ, పదోన్నతులు సర్వసాధారణమని జిల్లా సైనిక సంక్షేమాధికారి డాక్టర్ మల్‌రెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా పదోన్నతిపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు వెళుతున్న క్రిష్ణకు సిబ్బంది, మాజీ సైనిక నాయకులు, మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. ఈయన 2017 జనవరి వరకు జిల్లా సైనిక సంక్షేమ శాఖలో పనిచేశారు. అనంతరం క్రిష్ణ మాట్లాడుతూ జిల్లాలో పనిచేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సైనిక బోర్డు మెంబరు కేవీ రావు, జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ సైనికులు రామలింగారెడ్డి, ఓబులేసు, వీరన్న, పీరయ్య పాల్గొన్నారు.

జన్మభూమిలో పాల్గొనని అధికారులపై చర్యలు తీసుకోవాలి

కడపకలెక్టరేట్, జనవరి 6 ః జన్మభూమి - మావూరు కార్యక్రమాల్లో విధులకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. నగరంలో 25వ డివిజన్‌లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేతలు వెళ్లి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరగాల్సి ఉండగా కేవలం గంటల వ్యవధిలోనే ముగిస్తున్నారని, దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదని అన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, స్థలాలు, గృహాలు తదితరాలు పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పి, ప్రజలకు ఏమీ ఇవ్వక వట్టి చేతులతో వేస్తున్నారని విమర్శించారు. ప్రజలు పనులు వదిలి జన్మభూమిలో ఫిర్యాదుల పరిష్కారానికి వస్తే అర్జీలు తీసుకోవడమే తప్ప వారికి ప్రభుత్వపరంగా చేసింది ఏమీ లేదన్నారు. విధులకు హాజరు కాని అధికారులపై చర్యలకు జేసీ-2కు ఫిర్యాదు చేస్తామన్నారు.

కార్యక్రమంలోకాంగ్రెస్ రాష్ట్ర నేతలు ఎస్‌ఏ సత్తార్, జిల్లానాయకులు అబ్దుల్ రవూఫ్, జోడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: ఒక్క క్షణం
రవి	: హలో
సుధ	: మరణశాసనం
ప్రతాప్	: 2 కంట్రీస్
అమీర్	: అడ్వంచర్
రమేష్	: వారధి
తాహర్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ
అప్సర	: జుమాంజీ
రాజా	: ప్రాజెక్ట్-2
ఎస్ఆర్	: ఎంసీఏ

మైదుకూరు

నియోజకవర్గం

మైదుకూరు - దువ్వూరు- ఖాజీపేట

పేదలకు వరం సీఎం సహాయ నిధి

దువ్వూరు, జనవరి 6: పేద ప్రజలు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి వరంలా మారిందని మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. దువ్వూరుకు చెందిన సగబాల రమణమ్మకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.29వేలు చెక్కును శనివారం పంపిణీ చేశారు. నేలటూరు గ్రామానికి చెందిన మరొకరికి రూ.4 లక్షలు, ఎర్రబల్లెకు చెందిన ఉపేంద్రారెడ్డికి రూ.78 వేలు చెక్కును అందజేశారు. మైదుకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ప్రతాప్‌నాయుడు, దువ్వూరు పీహెచ్‌సీ చైర్మన్ అందె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



మేకలసుబ్బమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన పుట్టా

బ్రహ్మంగారిమఠం, జనవరి 6 : మండల టీడీపీ అధ్యక్షుడు మేకల రత్నాకుమార్‌యాదవ్ తల్లి మేకల సుబ్బమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్, బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, డీసీసీబీ చైర్మన్ వీరనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, బి.మఠం సోమిరెడ్డిపల్లె అభివృద్ధి కమిటీ మెంబర్లు లెక్కల రమణారెడ్డి, దస్తగిరినాయుడు, నారాయణ, ఎంపీటీసీ రామయ్య, పి.శివయ్యయాదవ్, వారితోపాటు టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షుడు మేకలరత్నాకుమార్‌యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.

వాహనాలకు రికార్డులు తప్పని సరి

బ్రహ్మంగారిమఠం, జనవరి 6 : వాహనాలకు రికార్డులు తప్పనిసరిగా ఉండాలని బి.మఠం ఎస్ఐ నాగరాజు పేర్కొన్నారు. మండలంలోని మల్లేపల్లె క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా 9 వాహనాలకు 3250 ఫైన్‌ను విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు.

కేసీకి 1200 క్యూసెక్కుల నీరు విడుదల

ఖాజీపేట, జనవరి 6 : కేసీ కెనాల్‌కు 1200 క్యూసెక్కుల నీరు విడుదల చేశారని, రైతులు వినియోగించుకోవాలని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. తమతో పాటు మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టాసుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డిలు ఎస్ఈ, సీఈలతో చర్చించి విడుదల చేయించామన్నారు. కేసీ కెనాల్ రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివారం నాటికి మండలానికి నీరు చేరుతుందన్నారు. ఈవిషయం కేసీ కెనాల్ రైతాంగం గమనించి పంటలకు నీరు అందించుకోవాలని రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

పలుగురాళ్లపల్లె పంచాయతీ అభివృద్ధే లక్ష్యం... పుట్టా





జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్, చంద్రన్నబీమా చెక్కును అందజేస్తున్న పుట్టా, అంగన్వాడీ సీమంతోత్సవాల్లో జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, సర్పంచ్ పోలమ్మ

బ్రహ్మంగారిమఠం, జనవరి 6 : మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయతీలోని ప్రజల అభివృద్ధే నా లక్ష్యమని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలో పలుగురాళ్లపల్లె పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధే నా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులను అధికారులు తక్షణమే కల్పించాలన్నారు. విద్యుత్తు సౌకర్యంలేని గ్రామాలకు వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్తును అందివ్వాలని ఆయన కోరారు. ప్రతి గ్రామానికి తాగునీరు, వైద్యసౌకర్యం కూడా అందుబాటులో ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ జన్మభూమిలో ప్రజలకు అధికారులు ఇచ్చిన హామీలను వచ్చే నెలలోకెల్లా పూర్తిస్థాయిలో వారికి అమలు చేయాలని ఆయన తెలిపారు. జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి మాట్లాడుతూ పలుగురాళ్లపల్లె పంచాయతీలోని అర్హులైన నిరుపేదలందరికీ భూములను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని ఈ నెలలో గ్రామసభ నిర్వహించి ఎవరికైతే వందల కొద్ది ఎకరాలు ఉన్నాయో, వాటిని రద్దుచేసి అర్హులైన పేదలందరికీ భూములను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు వెంటనే భూములు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జన్మభూమిలో చంద్రన్నభీమాలో మంజూరైన రూ.2లక్షల చెక్కును, డ్వాక్రా మహిళలకు మంజూరైన నమోదు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డ్వామాపీడీ హరిహరనాథ్, జీఎంహెచ్ఓ ఉమాసుందరి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ పుట్టాపెద్ద పోలమ్మ, ఏపీడీ రాఘవేంద్ర, ఏఓ మల్లికార్జున, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, రమణయ్య, ఏఈలు రామసుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, బాలక్రిష్ణ, వెంకటమహేష్, ఏడీ వెంకటసుబ్బయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ సునంద, ఎంపీటీసీ రామయ్య, బాలయ్యలు పాల్గొన్నారు.

పలుగురాళ్లపల్లె పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతా..: మండల కేంద్రంలోని పలుగురాళ్లపల్లె పాఠశాలకు అన్ని మౌళిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు.
శనివారం ఆయనతోపాటు బి.మఠం జడ్పీటీసీ రామగోవిందరెడ్డిలు కలసి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు నేలపైనే కూర్చొని ఉండటం గమనించి వెంటనే పాఠశాలకు కావాల్సిన బల్లలు ఎన్ని కావాలని పాఠశాల హెచ్‌ఎం ఓబుళరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నూతన భవనం కోసం బడ్జెట్‌ను తమకు పంపితే పాఠశాలకు కొత్త బిల్డింగులు నిర్మిస్తామన్నారు. ఈయన వెంట టీడీపీ నేతలు బసిరెడ్డి దుగ్గిరెడ్డి, చిన్నయ్యయాదవ్, నాగేష్, దస్తగిరినాయుడు, ఎంపీటీసీ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



మైదుకూరు శ్రీరాంనగర్‌లో కార్డులు అందచేస్తున్న అధికారులు

మైదుకూరు, జనవరి 6 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని అర్హులందరికీ అందేలా చేస్తామని మున్సిపల్ చైర్మన్ రంగసింహా పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా శనివారం పట్టణంలోని 13వ వార్డులోగల శ్రీరాంనగర్ లో వార్డు కౌన్సిలర్ పాశం వెంకట సుబ్బమ్మ, 14వ వార్డులోని మూలబాట వీధిలో కౌన్సిలర్ పందిటి వెంకటలక్ష్మ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కేవి కృష్ణారెడ్డి, చైర్మన్ రంగసింహాలు గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభలో పాల్గొన్న రంగసింహా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మ్యానిపెస్టోలో పేర్కొన్న మేరకు అమలు చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మంజూరైన కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న బీమా పత్రాలను లబ్ధిదారులకు, పలువురు రైతులకు రుణమాఫీ పత్రాలను అందచేశారు. జన్మభూమి గ్రామ సభలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, అంగన్‌వాడీ కార్యకర్తల పోషక ఆహార పదార్థాల స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీటీ నజీర్ అహ్మద్, మండల వైద్యాధికారి మల్లేష్ తదితర అధికారులతో పాటు పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు భారతీ నాయకులు పాశం మారుతీ, పందిటి పెద్దయ్య, శాంతినగర్ ప్రసాద్, పసల సుందరం, పిచ్చపాటి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతోనే విజయం



విద్యార్థులకు సూచనలిస్తున్న వింప్ డైరెక్టర్ విజయ్‌కుమార్

ఖాజీపేట జనవరి 6 : విద్యార్థులు నిరాశకు గురికావద్దని... ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం మీదరికి చేరుతుందని వింప్ డైరెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక రెయిన్‌బో హైస్కూల్‌లో శనివారం 10వ తరగతి విద్యార్థులకు మెలకువలు, సూచనలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మంచిని గ్రహించి చెడును వదిలిపెట్టినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. పరీక్షల సమయంలో భయం వదిలి ధైర్యంగా వుండాలన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ టి.సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో విజేతలు వీరే.... ఖాజీపేటలోని రెయిన్‌బో హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో మాథ్స్ టాలెంట్ టెస్టు జరిగింది. ఈ పోటీలో ప్రొద్దుటూరు గౌతం హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కె.విద్య దుర్గ మొదటిస్థానం పొందింది. అలాగే మైదుకూరు శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన రేవంత్‌రెడ్డి రెండో బహుమతి, టీవీఎస్‌ఎమ్ హైస్కూల్‌కు చెందిన జి.శివసాయి మూడో బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు వింప్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఆపాఠశాల కరస్పాండెంట్ తవ్వా సుధాకర్‌రెడ్డిలు బహుమతులు అందించారు.



విజేతకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు

నియోజకవర్గం

జమ్మలమడుగు - పెద్దముడియం - మైలవరం

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

ముద్దనూరు, జనవరి 6: మండల కేంద్రంలో శనివారం నాయీబ్రాహ్మణులు త్యాగరాజస్వామి జయంతిని సందర్భంగా ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గుర్రప్ప ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణులు సంగీత, వాయిద్య గురువైన త్యాగరాజస్వామి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు.



సంక్షిప్తం

10 నుంచి లింగమయ్య తిరుణాళ్ల

కొండాపురం, జనవరి 6: ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లింగమయ్య స్వామి తిరుణాళ్లను ఘనంగా నిర్వహించనున్నట్లు చౌటిపల్లె సర్పంచు రామలింగేశ్వర్‌రెడ్డి, నిర్వాహకులు కృష్ణారెడ్డిలు తెలిపారు. కొత్తగా నిర్మించుకున్న చౌటిపల్లె ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో దేవర మహోత్సవాన్ని, పెద్దమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. 10వ తేదీ గ్రామదేవత పెద్దమ్మ తల్లి ఊరేగింపుతో జాతర మొదలవుతుందన్నారు. 11వ తేదీ గురువారం లింగమయ్యస్వామి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, గుడి దగ్గర స్వామి తిరుణాళ్ల జరుగుతుందన్నారు. 12వ తేదీ శుక్రవారం రాత్రి 7 గంటలకు అనంతపురం వారిచే ఆర్కెస్ట్రా జరుగుతుందన్నారు. 13వ తేదీ శనివారం రాష్ట్రస్థాయి బండలాగుడుపోటీలు, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. 14వ తేదీ ముగ్గులపోటీలు జరుగుతాయన్నారు. 15వ తేదీ సోమవారం కడజాతర లింగమయ్యస్వామిని రథంలో ఊరేగింపు జరుగుతుందని, దీనితో జాతర ముగుస్తుందని వారు తెలిపారు.



వికలాంగులకు వితరణ

జమ్మలమడుగు రూరల్, జనవరి 6: జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు రాజీవ్‌నగర్‌కాలనీ జ్యోతి మనోవికాసకేంద్రం మానసిక వికలాంగులకు శనివారం కృపాయుగం మినస్ట్రీస్ బ్రదర్ వసంతకుమార్ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు, నూనె, ఇతర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సింగరయ్య మాట్లాడుతూ బ్రదర్ వసంతకుమార్ మనసిక వికలాంగులను సేవ చేయడానికి ప్రతినెల ఏదో ఒక విధంగా సహకారం అందిస్తున్నారన్నారు. మానసిక వికలాంగులకు సహకరించడం దేవుడికి సేవ చేసినట్లేనన్నారు. కృపాయుగం మినిస్ట్రీస్ సభ్యులు ప్రసాద్‌బాబు, ఉపాధ్యాయులు సుధాకర్, చంద్రమోహన్, వికలాంగులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా భాగవత సప్తాహం

కొండాపురం, జనవరి 6: పట్టణంలోని రామాలయంలో గత నాలుగు రోజులుగా భాగవత సప్తాహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక ఆయిల్‌మిల్ యల్లారెడ్డి సోదరుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేదపండితులు పారాయణాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయాన్నే భాగవతంలోని వివిధ ఘట్టాలను పలువురు ప్రముఖులు పారాయణాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామస్థులు పాల్గొంటున్నారు.

ప్రతిపక్షానికి ప్రజలే బుద్ధి చెప్పాలి





తాళ్లప్రొద్దుటూరు జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసన మండలి విప్ రామసుబ్బారెడ్డి, చిలమకూరులో అన్నప్రాసన చేయిస్తున్న మంత్రి ఆది, జిల్లా అధ్యక్షుడు వాసు

ఎర్రగుంట్ల, జనవరి 6:జన్మభూమిపై ప్రతిపక్షం చేసే విమర్శలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి (వాసు) కోరారు. ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరులో ఆయన మంత్రి ఆదినారాయణరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టిన బిడ్డ పౌష్టికాహారం నుంచి చనిపోయే వరకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇంతకన్నా మించిన సంక్షేమం ఏముందన్నారు. ప్రతి పక్ష నాయకులకు ప్రజలే తిప్పికొట్టాలని కోరారు.

● రూ.12కోట్లతో అభివృద్ధి- ఆది

మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ఒక్క చిలమకూరులోనే రూ.12కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సబ్ స్టేషన్ పెట్టించామన్నారు. మూడు ఆర్‌వో ప్లాంట్లు తెప్పించామన్నారు. హైస్కూల్‌కు 10 రూములు తెప్పించామన్నారు. ఇంకా అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాధికారి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శివకుమారి, సర్పంచి, ఇతర అధికారులు, పాల్గొన్నారు. ఐసీడీయస్ వారు ఏర్పాటు చేసినకార్యక్రమంలో చిన్నారులకు మంత్రి ఆది, జిల్లా అధ్యక్షుడు వాసు పాల్గొన్నారు.

గండికోట పరిహారం పెంపు చంద్రబాబుదే ఘనతే-రామసుబ్బారెడ్డి

కొండాపురం, జనవరి 6: గండికోట పునరావాస పరిహారాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రిచంద్రబాబుకే దక్కుతుందని శాసన మండలి విప్ రామసుబ్బారెడ్డి అన్నారు. తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా గతంలో రూ. 2లక్షల వరకు ఉన్న పునరావాస పరిహారాన్ని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రూ. 6.75లక్షలకు పెంచారన్నారు. ముంపువాసులకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. ముంపువాసులకు, ముంపుగ్రామాల్లో రైతులకు ఎంత పరిహారం ఇచ్చినా తక్కువేనని సర్వం కోల్పోయిన వారికి అన్ని విధలా ప్రభుత్వం ఆదుకునేందుకు తనవంతు సహాయం అందిస్తానన్నారు. చామలూరు, ఎర్రగుడి గ్రామాల్లో కూడా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రుణమాఫీ పత్రాలు, ప్రజలకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఎంపీపీ అనురాధ, ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి, స్పెషలాఫీసర్ వెంకటసుబ్బయ్య, జమ్మలమడుగు మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామాంజులరెడ్డి, మిట్టా పుల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంకిరెడ్డి, చామలూరు సర్పంచు మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మిట్టా రామాంజులరెడ్డి, స్పెషలాఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఏఓ చెన్నారెడ్డి, ఎంఈఓ ఓబులేసు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోండి

ముద్దనూరు: ప్రభుత్వ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని తహసీల్దారు రమ, ఎంపీడీఓ మనోహర్‌రాజులు కోరారు. మంగపట్నం, రాజులగురువాయపల్లె ఆయా గ్రామ సర్పంచ్‌లు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఎర్రగుంట్ల, జనవరి 6: ప్రజల సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అని ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి అన్నారు. ఎర్రగుంట్ల మండలంలోని చిలమకూరులో జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇళ్లు, పింఛన్లు, ఇంటి స్థలాలు, కాలనీలోని పలుసమస్యలను పీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే ఎన్నోఏళ్లుగా అపరిష్కృతంగా సమస్యలను కూడాపరిష్కరించాలని ప్రజలు కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, అయితే తొందరపడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీడీ ఎం.సురేష్, స్పెషలాఫీసర్ మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీవో కే.శివకుమారి, డీఎల్‌పీవో అపూర్వసుందరి, ఏఈలు, డాక్టర్ సురేష్మా, శ్రీధర్‌రెడ్డి, ఏపీఎం అపర్ణ, ఏపీవో హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

ఎర్రగుంట్ల,జనవరి 6:మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. ఎర్రగుంట్లలో శనివారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలపై మగవారు ఆధారపడే రోజులు పోవాలన్నారు. కొందరు భర్తలు మద్యం సేవించి ఇంటికొచ్చి మహిళలను కొడుతున్నారన్నారు. ప్రజాసమస్యలపై అధికారులు సక్రమంగా స్పందించకపోతే నిలదీయాలన్నారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక సిమెంటు ఫ్యాక్టరీలు మన గొంతు కోస్తున్నారన్నారు. సిమెంటు ధరను భారీగా పెంచారన్నారు. కడప జిల్లాలో స్టీల్‌ఫ్యాక్టరీ నిర్మించేందుకు కేంద్రరాష్ట్రాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. చందన్న మాల్స్‌లో 500రకాల వస్తువులు 15శాతం సబ్సిడీతో ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గండికోటలో 8టీఎంసీలు, మైలవరంలో 6టీఎంసీలు, ఇతర జలాశయాల్లో కూడా నీరు నిల్వవుందన్నారు. గోదావరి-కావేరి అనుసంధానం ద్వారా కడప జిల్లా సస్యశ్యామలమవుతుందన్నారు. సుమారు 20వేల కోట్ల రాష్ట్రంలో అన్ని హంగులు ఏర్పాటు చేసేందుకు మంత్రి లోకేష్ ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రన్న భీమా మంచి పతకమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.బ్యాంకుల్లో యూనిట్లకు రుణాలు ఇవ్వడంలేదని ఫిర్యాదు చేయగా అందరికి ఇప్పించేందుకు కృషిచేస్తామన్నారు. అయినా రుణాలు తీసుకున్నవారు తిరగి చెల్లించే పద్దతిని అలవాటు చేసుకోవాలన్నారు. లేదంటే బ్యాంకులు అర్హులకు కూడా రుణాలు ఇచ్చే అవకాశముండదన్నారు. స్థానిక 11వ వార్డులో గర్బవతులకు, బాలింతలకు ఎలాంటి పౌష్టికాహారం అందడంలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై ఐసీడీయస్ సూపర్‌వైజర్‌తో వివరణ ఇప్పించారు. పశువైద్యశాఖ వారు ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో గొర్రెలకు మందు తాపారు. ఛైర్మన్ ముసలయ్య, కౌన్సిలర్స్ జైబున్నీసా, మహిత, కమిషనర్ విజయసింహారెడ్డి పాల్గొన్నారు.



ఎర్రగుంట్లలో గొర్రెలకు మందు వేస్తున్న మంత్రి ఆది



ముద్దనూరులో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దారు

పులివెందుల
నియోజకవర్గం

పులివెందుల - తొండూరు - వేముల - వేంపల్లె
లింగాల - సింహాద్రిపురం - చక్రాయపేట

సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740	హౌసింగ్ ఏఈ	7093931133
ఎంపీడీఓ	9959558658	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎస్ఐ	9440796978	ఎంఈఓ	9966452012
పీఆర్ ఏఈ	9440979754	ఏఓ	9966438569
విద్యుత్ ఏఈ	9440811936	వైద్యాధికారి	9491358849

ఆదుకుంటున్న ప్రత్యామ్నాయ పంటలు

చక్రాయపేట, జనవరి 6: కరువు కాటకాలకు నియమైన చక్రాయపేట మండలంలో వరస కరువులతో కొట్టుమిట్టాడిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలు రైతులను అలరింపజేస్తున్నాయి. ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పూర్తిగా దెబ్బతినింది. వరిపంట సాగుచేయగా వివిధ రకాల రోగాలు ఆశించి వరిపంట సరిగ్గా రాలేదు. దీంతో ఖర్చు తక్కువ, ఆదాయం ఎక్కువ అంటూ వ్యవసాయాధికారుల సూచనపై ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టారు. కల్లూరుపల్లె, ఎర్రగుడి, చిలేకాంపల్లె, గంగారపువాండ్లపల్లె, మహదేవపల్లె, నెర్సుపల్లె, గడ్డంవారిపల్లె గ్రామాల్లో ఎక్కువ ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసినట్లు రికార్డులు తెలుపుతున్నాయి. మండలంలో ప్రత్యామ్నాయ పంటలైన అలసంద, కంది, ఉలవలు, పెసర, ఆముదాలు, జొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలు సాగుచేశారు. ఉలవలు 86 హెక్టార్లలో, అలసంద 13, పెసర 5,



కొండావాండ్లపల్లె వద్ద మూడు ఎకరాల్లో సాగైన అనప, మారెళ్ల మడకలో నిమ్మచెట్లలో వేసిన అంతర్ పంట

ఆముదాలు 18, జొన్న 10, కంది 960, వేరుశనగ 1500 హెక్టార్లతో పాటు టమోట, బెండ, వంకాయలాంటి పంటలు సాగుచేశారు. వరి నాటాలంటే ఎకరాకు రూ. 50వేలు ఖర్చు అవుతోంది. బాగా పండితే ఎకరాకు 40మూటెల చొప్పున ఆదాయం వస్తుంది. ఖర్చు ఎక్కువ, ఆదాయం తక్కువ. వేరుశనగ కూడా తిమ్మారెడ్డిపల్లెకు చెందిన రమణారెడ్డి మూడెకరాలు సాగుచేయగా విత్తనాలు, దుక్కులు, ఎరువులు రూ. 40వేలు ఖర్చు వచ్చిందని, ఆదాయం తగినంతగా రాలేదని ఆవేదన చెందారు. జొన్న, అలసంద, ఆముదం, అనప పంటలు ఎకరాకు రూ. 5వేలు, రూ. 10వేల చొప్పున పెడుతూ వస్తే ఆదాయం రూ. 30వేల వరకు వస్తుంద ని రైతులు అంటున్నారు. రబీ సీజన్‌లో ఏటా పాపాఘ్ని తీరాన పత్తి, వరి సాగు చేసేవారు. కానీ అధికారుల సూచనల మేరకు ఈ ఏడాది ప్రత్యామ్నాయ పంటలే సాగుచేశారని తెలుస్తోంది. ఈ ఏడాది నవంబర్‌లో వర్షం వచ్చిఉంటే కందిపంట బాగా వచ్చేదని, వర్షాలు లేక సంట వచ్చినానష్టం లేదన్నారు.

మూడెకరాల్లో అనప సాగు చేశా



నాకున్న మూడెకరాల్లో అనప సాగు చేశా. అనప వేయడానికి రూ. 40వేల వరకు ఖర్చు అయింది. ఆదాయం రూ. 2లక్షలు వచ్చేలా ఉంది. మా వద్ద వ్యాపారులు రూ. 30 కొని వారు రూ. 50 వరకు అమ్ముకుంటున్నారు. రూ. 30తో అమ్మినా కూడా రూ. 2లక్షల వరకు ఆదాయం ఉంటుంది. ఇతర పంటలు సాగుచేస్తే రూ. 50వేలు ఖర్చుచేస్తే రూ. 50వేలు కూడా రాదు. ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి.

రామచంద్ర, రైతు, కొండావాండ్లపల్లె.

జొన్న, వేరుశనగ ఆదుకుంటుందా..?



తొమ్మిదెకరాల్లో మూడెకరాల్లో జొన్న, మూడెకరాల్లో వేరుశనగ సాగు చేశా. జొన్నకు ఎకరాకు రూ. 3వేలు ఖర్చుపెట్టా. పంట బాగాపండితే రూ. 15వేల దాకా ఆదాయం వస్తుంది. సకాలంలో వర్షాలు రాక పంట బతికి ఉన్నా నష్టం ఉండదు. మూడెకరాల్లో వేరుశనగ సాగుచేశాం. ఇప్పటికే రూ. 40వేల దాకా ఖర్చు అయింది. మళ్లీ రూ. 30వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తోంది. తీరా పంట చేతికొచ్చే అవకాశం లేదు.

సుధాకర్‌రెడ్డి, రైతు, ఇసుకచింతలపల్లె.

సంక్షిప్తం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్ పార్టీలోకి 20 కుటుంబాలు చేరిక

పులివెందుల టౌన్, జనవరి 6: తొండూరు మండలం ఇనగలూరులో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శివభాస్కర్‌రెడ్డి, శివగణేష్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, శివరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి,రామిరెడ్డి, అరవింద, శేఖర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యువత కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తోందన్నారు. కొద్ది రోజులుగా ఇతర పార్టీల్లోని యువత కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. 2019లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేణుగోపాల్‌కు వితరణ అందిస్తున్న దృశ్యం

సాటి వికలాంగుడికి వితరణ

సింహాద్రిపురం, జనవరి 6: వికలాంగుల సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తోటి వికలాంగుడు వేణుగోపాల్‌కు రూ. 2వేల నగదును వితరణగా అందించారు. సింహాద్రిపురం ప్రాథమిక పాఠశాలలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డితో కలిసి విద్యార్థులకు జనార్దన్‌రెడ్డి బిస్కెట్లను పంపిణీ చేశారు. సాటి వికలాంగుడిపై జాలి చూపిస్తున్న జనార్దన్‌రెడ్డిని ప్రశంసించారు. రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కామసముద్రానికి నేడు సతీష్‌రెడ్డి, బీటెక్ రవి రాక

లింగాల, జనవరి 6: ఆదివారం కామసముద్రం గ్రామంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి వస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల టీడీపీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

పింఛన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు: ఎన్జీఓ



మాట్లాడుతున్న ఎన్జీఓ అధ్యక్షుడు జగన్నాథరెడ్డి

పులివెందుల టౌన్, జనవరి 6: ప్రభుత్వ ఉద్యోగిగా విరమణ చెందిన తర్వాత వచ్చే పింఛన్ బిక్ష కాదని, హక్కు అని ఎన్జీఓ అధ్యక్షుడు గజ్జల జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 56లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలోకి వచ్చారని ప్రభుత్వాలు పింఛన్ భద్రత లేని విధంగా జీతాల నుంచి 10శాతం చెల్లించినా ఉద్యోగ విరమణ చెందితే వృద్ధాప్య పింఛన్ కన్నా తక్కువగా ప్రభుత్వం పింఛన్ సీపీఎస్ ఉద్యోగి అభద్రతకు లోనవున్నారన్నారు. కనీస భద్రతలేని ఈ సీపీఎస్ విధానం పట్ల ఉద్యోగులు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఉద్యోగి హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై పోరాటం తప్పదన్నారు. పింఛన్ సాధన కోసం 9న తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నాకు సిద్దమవుతున్నామన్నారు. కావున ఉద్యోగులందరు తరలి వచ్చి ఉద్యమం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెప్పి పాత పింఛన్ విధానాన్ని సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎన్జీఓ నేతలు సుకుమార్, ప్రసాద్, సచిన్ పాల్గొన్నారు.

నేటి 5కె రన్‌ను విజయవంతం చేయండి

వేంపల్లె, జనవరి 6: వేంపల్లెలో ఆదివారం ఉదయం నిర్వహిస్తున్న 5కె రన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటరమణయ్య పేర్కొన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు 5కె రన్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీ బాలుర హైస్కూల్ నుంచి 5కె రన్ ప్రారంభమవుతుందన్నారు.

మండల కేంద్రమైన లింగాలలో ఆదివారం 5కెరన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రతి మండలస్థాయి అధికారి హాజరు కావాలని ఆయన కోరారు.

జగన్‌ను విమర్శించే అర్హత తులసికి లేదు: వైసీపీ



విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్షావల్లి తదితరులు

వేంపల్లె, జనవరి 6: ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డికి లేదని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీఎస్ షేక్షావలి పేర్కొన్నారు. వేంపల్లె వైసీపీ కార్యాలయంలో శనివారం వైసీపీ మండల ముస్లిం ప్రధాన కార్యదర్శి నిస్సార్ బాష, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మునేష్‌కుమార్, మండల ప్రచార కార్యదర్శి మెడికల్ బాబా, కార్యదర్శి కాలేష, అజీం, ముత్యాల అంజితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌పై తులసిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వైఎస్ జగన్‌కు ఎక్కడ చూసినా ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా ఓర్వలేక ఆయనపై విమర్శలు చేయడం తగదన్నారు. తులసిరెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నోపార్టీలను మారారని, వైఎస్ కుటుంబం ద్వారా గతంలో జడ్పీ ఛైర్మన్ పదవి పొందారన్న విషయం మరచి అర్థంపర్థం లేని విమర్శలు చేయడం తగదన్నారు.

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

సింహాద్రిపురం, జనవరి 6: విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని బలపనూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఇంటి వద్ద పిల్లలు చదువుకునేలా చూడాలన్నారు. అలా తల్లిదండ్రులు శ్రద్ధపెడితే విద్యార్థులు నేర్చుకున్న పాఠాలతో పాటు చదువులో ముందంజలో ఉంటారన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపట్ల సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సూత్రధారులు విద్యార్థుల తల్లిదండ్రులేనని ప్రధానోపాధ్యాయుడు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయుడు అశ్వర్థనారాయణరెడ్డి, శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికలు

కడప స్పోర్ట్స్, జనవరి 6: ఈనెల 3 నుంచి డీఎస్ఏ మున్సిపల్ మైదానంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ శనివారంతో సోల్జర్ జనరల్ డ్యూటీ ఎంపికలు ముగిశాయి. ఈ ఎంపికలను జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, స్టెప్ సీఈఓ టి.మమత పర్యవేక్షించారు.



పరుగు పందెంలో పాల్గొన్న అభ్యర్థులు

సంక్షిప్తం



పాకా సురేష్‌ను సన్మానిస్తున్న చేనేతల సంఘం నేతలు

చేయూతగా నిలవాలి

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6: చేనేతలకు చేయూతగా నిలవాలని చేనేత ఐక్య వేదిక గౌరవాధ్యక్షుడు అవ్వారువెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. చేనేతల సంఘం కార్యాలయంలో శనివారం చేనేతల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పాకా సురేష్‌ను ఘనంగా సన్మానించారు. సురేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, అలాగే చేనేతల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హరినారాయణ, నాయకులు సుంకర రామచంద్రుడు, సుబ్బరాయుడు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న హరూన్ బజాజ్ ఎండీ అహ్మద్‌బాష

రక్తదానం పుణ్యకార్యం

హరూన్ బజాజ్ ఎండీ అహ్మద్‌బాష

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 6: కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా చేయాలనే ఉద్దేశంతో స్థాపించబడిన సంస్థ ఖాన్-కా-రిష్తా అని హరూన్‌బజాజ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌బీ అహ్మద్‌బాష, అర్షద్‌బాష తెలిపారు. జిల్లాలోని ప్రతి ఆర్గనైజేషన్‌ను కలిసి సిబ్బంది ద్వారా రక్తదానం చేయించాలని కోరుతున్నా ఖాన్ - కా - రిష్తా వ్యవస్థాపకులు లయన్ పి.ఖాసిం ఖాన్ తనయుడు పి.మన్సూర్ ఆలీఖాన్‌ను ఆయన అభినందించారు. శనివారం అల్మాస్‌పేటలో ఉన్న హరూన్‌బజాజ్ ద్విచక్ర వాహన షోరూంలో సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పి.మన్సూర్ ఆలీఖాన్ మాట్లాడుతూ జిల్లాను రక్తదాతల జిల్లాగా చేయడమే లక్ష్యంగా మిత్రబృందంతో శ్రమిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడంతో వారి ప్రాణాలను నిలబెట్టవచ్చన్నారు. ప్రతి మనిషి ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయవచ్చన్నారు. హరూన్ బజాజ్ మేనేజింగ్ పార్టనర్ అర్షద్‌బాష, ఖాన్ - కా - రిష్తా బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ సభ్యులు తారిక్ ఆలీ, సయ్యద్‌గౌస్, అం జద్ ఆలీఖాన్, మస్తాన్, అల్తాఫ్, జిలాన్, పాల్గొన్నారు.

రూపాంతరం చెందుతున్న జిల్లా కోర్టు



జిల్లా కోర్టును పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి నాగార్జునరెడ్డి, క్రిమినల్ కోర్టు సముదాయాలను పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి, మొక్కకు నీరు పోస్తున్న దృశ్యం

» మౌలిక సదుపాయాల కల్పన అభినందనీయం
» డి.జె.పనితీరు సంతృప్తిదాయకం

కడప లీగల్, జనవరి 6: జిల్లా కోర్టు చాలా వరకు రూపాంతరం చెందిందని హైకోర్టు జడ్జి సి.వి. నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా కోర్టును విజిట్ చేశారు. జిల్లా ప్రధాన జడ్జి గోకవరపు శ్రీనివాస్, ఇతర జడ్జిలతో కలిసి రాత్రి 7-20 నిమిషాల నుంచి 8-00 గంటల వరకు కోర్టు పరిసరాలను పరిశీలించారు. కోర్టు పరిశుభ్రంగా, పచ్చదనంగా, తగిన మౌలిక సదుపాయాలు సంతరించుకుని ఉండడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కక్షిదారులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన సిమెంట్ కుర్చీలను, పోలీస్ సబ్‌కంట్రోల్ రూమ్‌ను, కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన రాతి బండ పరుపును, కక్షిదారులకు ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను, క్రిమినల్ కోర్టు సముదాయ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గతంలో తాను జిల్లా కోర్టును విజిట్ చేసినప్పటి పరిస్థితులు ఇప్పటి పరిస్థితుల్లో చాలా మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ఇందుకు జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్ చూపిన శ్రద్ధ, చొరవే కారణమన్నారు. జిల్లా కోర్టులో ఉన్న మరుగుదొడ్ల సుభ్రత ఎయిర్‌పోర్టులో కూడా కనిపించదన్నారు. నీరు-చెట్టు పథకం ద్వారా జిల్లా కోర్టులోని లోతట్టు ప్రాంతాల్లో మట్టిని నింపి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారన్నారు. కక్షిదారులకు ఎండాకాలంలో ఉండేందుకు వీలుగా షెల్టర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అనంతరం ఆయన గుమస్తాల సంఘం భవనాన్ని పరిశీలించారు. గుమస్తాల సంఘ నేతలు హైకోర్టు జడ్జి నాగార్జున రెడ్డిని సన్మానించారు. అనంతరం ఆయన కోర్టు ఆవరణలో మొక్కలను నాటి నీటిని పోశారు. జిల్లా ప్రధాన జడ్జి జి. శ్రీనివాస్, లోక్ అదాలత్ కార్యదర్శి యు.యు. ప్రసాద్, పర్మనెంట్ లోక్ అదాలత్ యుటిలిటీ ఆఫీసర్ విష్ణుప్రసాద్‌రెడ్డి, ఇతర కోర్టుల జడ్జిలు వి.వి. శ్రీనివాస్‌మూర్తి, అన్వర్‌బాషా, ప్రసాద్, ప్రభుత్వ న్యాయవాది గుర్రప్ప, ఏపీపీ శివశంకర్‌రెడ్డి మాజీ ఏపీపీ గుర్రప్ప, ఇతర న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, గుమస్తాలున్నారు.

ఉక్కు సాధించే వరకూ అలుపెరగని పోరాటాలు



మాట్లాడుతున్న ఉక్కు సాధన ఐక్యవేదిక నేత నారాయణ

కడప రవీంద్రనగర్, జనవరి 6: జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించే వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని ఉక్కు సాధన ఐక్యవేదిక నేతలు వెల్లడించారు. ఉక్కు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామక్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు నారాయణ, డాక్టర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రభుత్వ రంగంలోనే ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమ సాధనకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. యువకులు, ఉపాధ్యాయులు, కార్మికులు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని ఈ ఉద్యమం ఢిల్లీ వరకు తీసుకెళ్లేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జోగి రామిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమైక్యాంధ్ర తరహాలో ఉద్యమంలో ఉక్కు ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, జగదీష్, శివకుమార్, రాజేంద్ర, ఎల్లయ్య, రాజేంద్ర, నరసింహ,సునీల్, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిలదీస్తాం

కడప రవీంద్రనగర్, జనవరి 6: జన్మభూమిలో ప్రజా సమస్యలపై అధికారులను నిలదీస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.ఆంజనేయులు పేర్కొన్నారు. గత జన్మభూమి హామీలను అమలు చేయాలని ప్రజల చేత నాయకులను నిలదీయిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులకు వచ్చిన సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి పట్ల సీఎం చర్య దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ప్రజలను స్వేచ్ఛగా మాట్లాడించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆటోకే నగర్, ఇందిరానగర్, బీడీ కాలనీ,బహుజననగర్ వివిధ కాలనీలకు ఒక్కరికీ కూడా పట్టాలు ఇవ్వడంలేదన్నారు.

అమీన్‌పీర్ దర్గాకు ప్రాశస్త్యం ఉంది : కలెక్టర్

కడప కల్చరల్, జనవరి 6: కడప నగరంలోని అమీన్‌పీర్ దర్గాకు ప్రాశస్త్యం ఉందని జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు పేర్కొన్నారు. 29 నుంచి ఫిబ్రవరి 4వతేదీ వరకు ప్రఖ్యాతిగాంచిన అమీన్‌పీర్ దర్గాలో ఉరుసు జరగనున్నాయి. ఈ సందర్భంగా బ్రోచర్ ఆవిష్కరణ శనివారం పెద్ద దర్గా సమావేశమందిరంలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు, ఇతర అధికారులు విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కడపలోని అమీన్‌పీర్ దర్గాకు ప్రపంచ వ్యాప్తంగా ప్రాశస్త్యం ఉందన్నారు. ఉరుసు ఉత్సవాలను పకడ్బందీగా పక్కా ప్రణాళికతో నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులను కోరారు. హజరత్ సయ్యద్‌షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టివుల్‌ఖాద్రి, మస్తాన్‌సాహెబ్‌పీర్ ఖుదసిర్రహుల్ అస్రారహుం వారి ఉరుసు ఉత్సవాలు, అఖిల భారత 75వ జాతీయ కవి సమ్మేళనం కడప అమీన్‌పీర్ రోడ్డులో ఆస్తానే ఏ మగ్దుముల్లాహి దర్గాలో హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్‌హుస్సేనీ చిష్టివుల్‌ఖాద్రి పీఠాధిపతి ఆధ్వర్యంలో వైభవంగా జరగనున్నాయి. కార్యక్రమానికి జిల్లా జేసీ-2 శివారెడ్డి, డీఎస్పీ మసూమ్‌బాష, ఆర్‌డీఓ దేవేందర్‌రెడ్డి, విద్యుత్, పోలీసు తదితర విభాగాల అధికారులు విచ్చేశారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్, టీడీపీ నేతలు అమీర్‌బాబు, సుభాన్‌బాష, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఖాదర్‌బాష, ఐఎన్‌పీఆర్ ఏడీ రఫిక్, అమీన్‌పీర్ దర్గా ప్రతినిధులు నయీం అమీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా అమీన్‌పీర్ ఉత్సవాలకు ఈ సారి భద్రతాపరంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న పెద్దదర్గా పీఠాధిపతి

భూమాయపల్లె మాజీ సర్పంచ్ మృతి



ఖాజీపేట, జనవరి 6: భూమాయపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ జివి రామయ్య (70) ఆయన స్వగృహం ముత్తులూరుపాడులో గుండెపోటుతో మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రెడ్యంచంద్రశేఖర్‌రెడ్డిలు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షిప్తం



వీరయ్య కుటుంబానికి నగదును అందజేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

చంద్రన్నబీమా పేదలకు ధీమా

బ్రహ్మంగారిమఠం, జనవరి 6 : సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా అసంఘటిత కార్మికులకు ధీమాగా నిలుస్తుందని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. పలుగురాళ్లపల్లెలో ఎస్.వీరయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన శనివారం చంద్రన్న బీమా పథకం ద్వారా ముందస్తు కార్యక్రమాలకు రూ.5వేలు, తన సొంత ఆర్థిక సాయాన్ని ఆకుటుంబానికి పుట్టా సుధాకర్‌యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో బి.మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందరెడ్డి, మండల ప్రత్యేకాధికారి క్రిష్ణయ్య, తహసీల్దార్ దామోదర్ రెడ్డి, వెలుగు ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, భీమామిత్ర చంద్రకళ, అధ్యక్షురాలు లూశమ్మ పాల్గొన్నారు.

బోద కొట్టం దగ్ధం

చాపాడు, జనవరి 6 - మండలంలోని తిప్పిరెడ్డివపల్లెలో శనివారం రాత్రి 8 గంటల సమయంలో అగ్నిప్రమాదంతో పామిడి ఓబన్న అనే వ్యక్తికి చెందిన బోదకొట్టం దగ్ధమైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఓబన్న ఇంటిలో వంట చేస్తుండగా సిలిండర్ గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు వారు వివరించారు. ఈ అగ్నిప్రమాదంలో రూ.50 వేలు నగదు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, వంట సామాగ్రి కాలిపోయాయి. గ్యాస్ సిలిండర్‌సుమారు 10 అడుగుల ఎత్తు ఎగిరి కిందపడింది. కానీ అది పేలకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఈవిషయాన్ని తహసీల్దార్‌కు గ్రామస్థులు సెల్‌ఫోన్‌లో తెలియజేశారు.

బీమా మంజూరు కోరుతూ వినతి

సింహాద్రిపురం, జనవరి 6: పంటల బీమా మంజూరు కోరుతూ రైతులు జన్మభూమి గ్రామసభలో వినతిపత్రం సమర్పించారు. 2012-13లో బుడ్డశనగకు ఇంకా బీమా రాని రైతులకు వెంటనే మంజూరుచేయాలని 2014-15లో బుడ్డశనగ బీమా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి చాలా కాలం కిందటే ఖాతాల్లో జమపడ్డాయన్నారు. నాన్ లోనీ రైతులు డైరెక్ట్‌గా ప్రీమియం చెల్లించి న రైతులకు ఇంత వరకు ఎలాంటి ఆచూకీ తెలియలేదని, 2016 బీమా కేవలం సింహాద్రిపురం మండలానికి రాకపోవడం ఏమిటని వినతిపత్రంలో ప్రశ్నించారు.

పేద ప్రజలకు జీవం... సంక్షేమ పథకాలు




సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, చంద్రన్న కానుకలు అందిస్తున్న నేతలు, అధికారులు

ఖాజీపేట, జనవరి 6 : రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా ప్రజాశ్రేయస్సే పరమార్థంగా భావించి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు జీవం పోస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పత్తూరు, తుడుమలదిన్నె గ్రామాలలో శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. పత్తూరు సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం నారా చంద్రబాబునాయుడు రుణమాఫీ చేశారన్నారు. కరువు సీమలో సైతం నీరు అందించి వ్యవసాయానికి పెట్టపీట వేస్తున్నారన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నారన్నారు. మండల శాఖ అధికారులు గ్రామాలకు వచ్చి సమస్యలు తెలసుకుని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద వాడి జీవన పరిమాణం పెంచేందుకు నారా చంద్రబాబునాయుడు సమక్షేమ రంగానికి పెద్దపీఠ వేశారన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా సంఘాలను స్థాపించిన ఘనత నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. జిల్లా సివిల్ సప్లయ్ ఎండీ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వారు ముగ్గుల పోటీలను తిలకించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాలను పరిశీలించారు. చంద్రన్న కానుకలు, పింఛన్లు అందించారు.

కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ సారె రామలక్షుమ్మ, నిగినేని పుల్లయ్య నాయుడు, సారె రామానాయుడు, సారె పిచ్చినాయుడు, అంకిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సూర్యప్రకాష్ రావు, తహశీల్దార్ బి.పార్వతి, ఎంపీడీవో వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఎఓ నరసింహారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ అధ్యక్షుడిగా సూరే సుబ్బరాజ



ఉత్తర్వు పత్రాన్ని అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మైదుకూరు, జనవరి 6 : ఇంటర్నేషనల్ వాసవీక్లబ్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. వాసవీక్లబ్ డిప్యూటీ గవర్నర్ తల్లం సుధాకర్ ప్రస్తుతం ఉన్న అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి సతీష్ పదవీ కాలం ముగియడంతో నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సూరే సుమంత్, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి గోపాల్, కోశాధికారిగా కటకం వెంకట సుబ్బయ్యలను ఎంపిక చేశారు. కాగా ఈ మేరకు ఉత్తర్వులను తల్లం సుధాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతు సుబ్రమణ్యం, ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు నేతి రెడ్డయ్య, వాసవీక్లబ్ నాయకులు సుభాకర్‌లు కలసి అందచేశారు.

రెండు గడ్డివాములు దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న స్థానికులు

దువ్వూరు, జనవరి 6: మండల పరిధిలోని సి.బయనపల్లెలో శనివారం సాయంత్రం ప్రమాద వశాత్తు రెండు గడ్డివాములకు నిప్పంటుకుంది. గ్రామానికిచెందిన వెంకటసుబ్బయ్య, వెంకటరమణకు చెందిన రూ.50 వేలు విలువచేసే రెండు గడ్డివాములు అగ్నికి ఆహుతైంది. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి మంటలను అదుపు చేశారు. గ్రామ ఉపసర్పంచ్ హుస్సేన్ సాహెబ్, పల్లె చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామస్థులు మంటలను అదుపు చేశారు.

రైతులందరికీ వ్యవసాయ రుణాలు అందించండి



ప్రమాణ స్వీకారం చేస్తున్న అనిల్ కుమార్ రెడ్డి, పక్కన పుట్టా, రెడ్యం

ఖాజీపేట, జనవరి 6 : అర్హులైన ప్రతి రైతుకు వ్యవసాయ రుణాలు అందించి... వారి అభివృద్ధికి బాటలు వేయాలని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. ఖాజీపేటలోని కె.అగ్రహారం సొసైటీ అధ్యక్షులుగా గంగవరం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశానికి వారు హాజరై వారు మాట్లాడుతూ సొసైటీలో అవకతవకలు జరగకుండా అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సిద్దంగా వుందన్నారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామన్నారు. ఈ సొసైటీకి మరిన్ని నిధులు తెచ్చి వ్యవసాయ రుణాలు అందిస్తామన్నారు. బస్టాండు ప్రాంతంనుండి కోటంగురువాయపల్లె వరకు డప్పువాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, దేశం నేతలు గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి, నిగినేని పుల్లయ్య నాయుడు, రెడ్యం ఆదినారాయణ రెడ్డి, తవ్వా రామిరెడ్డి, బైరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇట్టెం శ్రీరాముల యాదవ్, మల్లె ఓబయ్య యాదవ్, లక్ష్మిదేవి, సారె రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి, గ్రామ సర్పంచ్

దువ్వూరు, జనవరి 6: ప్రభుత్వం పేదల నిర్మూలన కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి రాష్ట్ర పరిశీలకురాలు, ఆరోగ్య సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె, చల్లబసాయిపల్లె గ్రామాల్లో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో చల్లబసాయిపల్లె గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు వహించాలని పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లవాడకం, ఎన్టీఆర్ వైద్యసేవ, మాతాశిశుమరణాలు తగ్గించేందుకు వైద్యశాఖ అవలంబిస్తున్న పథకాలను వివరించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. చిన్నసింగనపల్లె గ్రామంలో సర్పంచ్ జయచక్రధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి పండుగలా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పాటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రజల నుండిఅర్జీలు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి, ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి, వైద్యులు కిరణ్‌కుమార్, మండల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి పోలీసుల కృషి

ఎర్రగుంట్ల,జనవరి 06: ఎర్రగుంట్ల జడ్పీ హైస్కూల్‌లో క్రీడామైదానంలో ఆకతాయిలు పడగొట్టిన ప్రహరీని శనివారం సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ వెంకటనాయుడు చొరవచూపి నిర్మింపజేశారు. ఎవరైనా ప్రహకరీని మళ్లీ పడగొట్టేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తాము వెనకాడమని తెలిపారు.



ప్రజలకు నష్టం లేకుండా చూడండి- పీఆర్

పెద్దముడియం, జనవరి 6: ప్రజలకు, రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా చూడాలని అధికార యంత్రాంగాన్ని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కోరారు. మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో సర్పంచ్ నాగేశ్వరమ్మ అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శనగ పంట బీమాకు సంబందించి గత ఏడాది, ఈ ఏడాది బీమా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని వాటిని విషయం చెప్పాలని రైతులు ఎమ్మెల్సీ ముందు అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా చూడాలని బీమా విషయంలో రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులు దరఖాస్తులు నింపేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం లక్ష్యంమేరకు ప్రజలకు న్యాయం జరిగేలా, రైతులకు లాభం చేకూరేలా మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రన్న బీమాను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని, అర్హులకు ఇళ్లు, పింఛన్లు వస్తాయని ప్రజలకు రామసుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలను ఆయన రుచిచూసి పరిశీలించారు. పౌష్టికాహారం బాగుందని కితాబిచ్చిన ఆయన చిన్నారులకు అన్నప్రాసన చేసి గర్భవతులకు చీరె, సారె ఇచ్చి శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అన్ని విషయాల్లో సహకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని కస్తూరిబా, ఇతర పాఠశాలలోని విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు.మండల ప్రత్యేకాధికారి రామమోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు షఫి, ఐసీడీఎస్ అధికారులు ముంతాజ్‌బేగం, సునీత, ఏపీఎం గురుకుమార్, ఏపీవో వెంకటసుబ్బమ్మ, పశువైద్య అధికారి భరత్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఇతర గ్రా మ నాయకులు, అధికారులు, ప్రజలు కోరుతున్నారు.



జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

● చిన్నపసుపులలో ...

చిన్నపసుపులలో జగిరిన గ్రామసభలో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డికుమారుడు గిరిధర్‌రెడ్డిపాల్గొన్నారు. తహసీల్దారు ధైవాదీనం ఆధ్వర ్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని, ప్రజలు కూడా వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పుల్లారెడ్డి, రాజారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, ఇతర అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జన వద్దు



జమ్మలమడుగు రూరల్, జనవరి 6 : జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో శనివారం సాయంత్రం 6 గంటలకు బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ కోలాకృష్ణన్, ఎస్‌ఐ హనుమంతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ శుభ్రత పాటించడం వల్లే జబ్బులు రావన్నారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. అపరిశుభ్రతతో రోగాలు తప్పవన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని ప్రతి ఒక్కరు గ్రామంలో సహకరించాలన్నారు. అనవసరంగా చిన్న చిన్న విషయాలను పెద్దవి చేసుకుని గొడవలు చేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యం

మైలవరం, జనవరి 6 : చదువుతోనే అభివృద్ధి సాధ్యమని బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ వెంకటసుబ్బయ్య అన్నారు. శనివారం దొమ్మరనంద్యాలలోని బీసీ బాలుర వసతిగృహంలో పదవ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులకు రూ.11 వేలు విలువచేసే ఆల్ ఇన్ వన్ డైరీలను పదవ తరగతి విద్యర్థులకు దాల్మియ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. దాల్మియా సీఎస్‌ఆర్ విభాగాపతి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలన్నారు. పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్, జగన్‌మోహన్, దాల్మియా సిబ్బంది శివకోటేశ్వరరావు, గురుదేవి, బాలకృష్ణ పాల్గొన్నారు.

విజయ సాధనకు ప్రణాళిక అవసరం

జమ్మలమడుగు రూరల్, జనవరి 6: విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతస్థానాల్లో నిలిచేందుకు గోల్‌తోపాటు ప్రణాళిక చాలా అవసరమని అధ్యాపకుడు వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జమ్మలమడుగులోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో పట్టణంలోని జూనియర్ కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు చదువులు, ఉద్యోగ విషయాల గురించి అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ రామకృష్ణుడు, సెక్రటరి రామకృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ కరస్పాండెంట్ ఆకస్మిక మృతి

కొండాపురం, జనవరి 6: స్థానికంగా పేరొందిన శివసాయి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి వెంకటరామిరెడ్డి శనివారం ఆకస్మికంగా మృతిచెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమె మృతిపట్ల మండలంలోని ప్రముఖులు, విద్యావేత్తలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆత్మవిశ్వాసం ఉంటే... విజయం వరిస్తుంది

ఖాజీపేట జనవరి 6 : విద్యార్థులు నిరాశకు గురికావద్దని... ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం మీదరికి చేరుతుందని వింప్ డైరెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక రెయిన్‌బో హైస్కూల్‌లో శనివారం 10వ తరగతి విద్యార్థులకు మెలకువలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. మంచిని గ్రహించి చెడును వదిలిపెట్టినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. పరీక్షల సమయంలో భయం వదిలి ధైర్యంగా వుండాలన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ టి.సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టాలెంట్ టెస్టులో విజేతలు వీరే....

ఖాజీపేటలోని రెయిన్‌బో హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో మాథ్స్ టాలెంట్ టెస్టు జరిగింది. ఈ పోటీలో ప్రొద్దుటూరు గౌతం హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కె.విద్య దుర్గ మొదటి స్థానం పొందింది. అలాగే మైదుకూరు శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన రేవంత్‌రెడ్డి రెండో బహుమతి, టీవీఎస్‌ఎమ్ హైస్కూల్‌కు చెందిన జి.శివసాయి మూడో బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు వింప్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఆపాఠశాల కరస్పాండెంట్ తవ్వా సుధాకర్‌రెడ్డి బహుమతులు అందించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

మైలవరం, జనవరి 6 : ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని తొర్రివేముల, నార్జాంపల్లె గ్రామంలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పింఛను, రేషన్‌కార్డులు, గృహాలు, రెవెన్యూ సంబందించి తదితర సమస్యలుంటే జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వాటిని అధికారులు పరిశీలించి అర్హులైనవారి కి తప్పకుండా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. టీడీపీ మండలాధ్యక్షులు మల్లెల గురివిరెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి అనిత, తహసీల్దారు షేక్ మొహిద్దీన్, ఎంపీడీవో నారాయణరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మిదేవి, సుబ్బలక్షుమ్మ, ఆయా శాఖల అధికారులుప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు భూపేష్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎర్రగుంట్ల, జనవరి 6: ఆర్టీపీపీలో శ్రీకష్ణదేవరాయ ఏపీ బలిజ,కాపు, తెలిగ, ఒంటరి విద్యుత్ ఉద్యోగుల కార్మిక సంక్షేమ సంగం వారి ప్రథమవార్షికోత్సం, 2018 నూతన సంవత్సర క్యాలెండర్ 07వ తేదీన ఆర్టీపీపీలోని ఇంజినీర్స్ అసోషియేషన్ హాల్‌లో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు సంక్షేమ సంఘం తెలిపింది. ఈకార్యక్రమాన్ని తప్పక విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రికి ఉపాధ్యాయ సంఘాల వినతి

ఎర్రగుంట్ల, జనవరి 6: మార్కెటింగ్ శాఖా మంత్రి సి.ఆదినారాయణరెడ్డికి ఉపాధ్యాయ సంఘాలు శనివారం జన్మభూమి కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చారు. కాంట్రిబ్యుటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. 13 సంవత్సరాలనుంచి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు 1,84,000మంది నియమితులైనవారందరికి పాతపెన్షన్ విధానం 2004 నుంచిఅమలు చేస్తున్నారన్నారు. బాషోపాధ్యాయ సంఘం నాయకులు అంకాల్‌కొండయ్య, వృత్తివిద్యా ఉపాధ్యాయులు సంఘం నాయకులు టి.చంద్ర ఓబుళరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలను వినియోగించుకోండి

జమ్మలమడుగు రూరల్, జనవరి 6: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో నాగన్న సూచించారు. శనివారం జమ్మలమడుగు మండలంలోని దానవులపాడు గ్రామంలో 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌పీఎఫ్ సైకిల్‌ర్యాలీ

ఎర్రగుంట్ల, జనవరి 6: శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఎస్‌పిఎఫ్ సిబ్బంది నిర్వహించే సైకిల్‌ర్యాలి శనివారం ఎర్రగుంట్ల మీదుగా కొండాపురం చేరుకుంది. శనివారం ఉదయం కడప ఏయిర్‌పోర్టు వద్ద ఓయస్‌డీ కడప, తిరుపతి ఏపీ ఎస్‌పీఎఫ్ కమాండెంట్ బీవీరామిరెడ్డి, కడప టౌన్ డీయస్పీ, ఎస్‌బీ డీయస్‌బీ కడప, వేదా స్కూల్ కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్స్ పాల్గొని ప్రారంభించారు.

వేతనాలు పెంచాలని వినతి

ఎర్రగుంట్ల,జనవరి 6: వివిధ పరిశ్రమల్లో పని చేసే కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు పెంచే జీవోను వెంటనే సవరించి కార్మికులకు న్యాయం చేయాలని సిమెంటు, థర్మల్ పరిశ్రమంలకు చెందిన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం మంత్రి ఆదినారాయణరెడ్డికి ఎర్రగుంట్లలో వినతిపత్రం ఇచ్చారు. ఏపీ పనిచేస్తున్న పారిశ్రామికి కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాల జీవో ఎంయస్‌నెంబర్ 11, 19.03.2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేశారని అయితే కాలం చెల్లిన జీవోను రద్దుచేసి వెంటనే ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేందుకు కృషిచేయాలని సంఘాల నాయకులు కోరారు. 03.10.2017న రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోరకు ఫైల్ పంపించారని ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

కుటుంబ విభజన కార్డులు మీసేవలోనే తీసుకోవాలి

పులివెందుల టౌన్, జనవరి 6: రేషన్‌కార్డుల్లో కుటుంబ విభజన కార్డులు మీ సేవ ద్వారా మాత్రమే జారీ చేయబడతాయని పౌర సరఫరాల శాఖ అదికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం మేరకు కుటుంబ విభజన కోసం పెట్టుకొన్న రేషన్‌కార్డు అర్జీలను జన్మభూమి సభ నుంచి పక్కనపెట్టారన్నారు. అవి మీ సేవ ద్వారా మాత్రమే జారీ చేయబడతాయన్నారు. అధార్‌కార్డులు వాళ్ల ధ్రువపత్రాలు నకళ్లను తమ ఫ్యామిలీ లేటెస్ట్ ఫొటో సమర్పించి కొత్త కార్డులకు దరకాస్తు చేసుకోవచ్చన్నారు. జనవరి 25వ తేదీ నుంచి పొందవచ్చన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




పాలూరులో జన్మభూమి సభ నిర్వహిస్తున్న ఎంపీడీఓ మల్లీశ్వరి, కసనూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు మారెడ్డి జోగిరెడ్డి

తొండూరు, జనవరి 6: ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మల్లీశ్వరి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. శనివారం పాలూరులో ఎంపీడీఓ మల్లీశ్వరి, భద్రంపల్లెలో తహసీల్దార్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామసభలు మంచి వేదికన్నారు. ఏవైనా సమస్యలుంటే అర్జీలు రూపంలో తీసుకొస్తే పరిష్కార మార్గం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఏఓ కిషోర్‌నాయక్, ఎంఈఓ వెంకటరామిరెడ్డి, విద్యుత్ ఏఈ శివశంకర్, పంచాయతీ సెక్రటరీ కిషోర్‌కుమార్, వీఆర్వో ఆనందరావు, భద్రంపల్లెలో తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

కసనూరు, వై. కొత్తపల్లెలో...

సింహాద్రిపురం, జనవరి 6: గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు జోగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నోడల్ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన కసనూరు, వై కొత్తపల్లెల్లో గ్రామసభలు జరిగాయి. ఈ రెండు గ్రామసభల్లో పంటల బీమా సమస్య విషయమై ప్రజలు అధికారులను నిలదీసే స్థితికి చేరారు. కసనూరుసభలో అనర్హులు, చీనీతోటలు గల గ్రామాలకే ఎక్కువ పంటల బీమా మంజూరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వై కొత్తపల్లెలో టీడీపీ కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి గత జన్మభూమిలో గ్రామానికి పార్నపల్లె తాగునీటి పథకం ద్వారా నీరు అందేదని ఫిర్యాదు చేశాం. గత జన్మభూమిల పింఛన్లు, రేషన్‌కార్డులకు అర్జీలు ఇచ్చినా వారికి మంజూరు కాలేదన్నారు. అయినా అధికారులు కొందరు గ్రామంలో చేయని పనులకు బిల్లులు చేయడం, వేయని పంటలకు పంటల బీమా మంజూరయ్యేలా దరఖాస్తుల్లో సంతకాలు చేయడం ఇలాంటి పద్దతులు అధికారులకు మంచిదికాదని గ్రామసభలో మధుసూదన్‌రెడ్డి అధికారులకు హితవు పలికారు. ఏదిఏమైనా ఇప్పటి నుంచైనా పనులు సక్రమంగా చేస్తామని అధికారులు చెప్పడంతో మధుసూదన్‌రెడ్డి సద్దుమణిగారు. గత నాలుగు జన్మభూమి సభల నుంచి గ్రామాల సమస్యలను వివరిస్తున్నా అవి జరగడం లేదని సంబంధిత వినతిపత్రం సర్పంచు అధికారులకు అందించారు. శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజలకు అసంతృప్తిగానే జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాములూరు, అయ్యవారిపల్లెలో...

వేంపల్లె, జనవరి 6: సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నామని మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. పాములూరు అయ్యవారిపల్లెల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటరమణయ్య, తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. చంద్రన్న ఉచిత సరుకులను పంపిణీ చేశారు. స్కాలర్‌షిప్‌లు, రేషన్‌కార్డులను అందించారు. పాములూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ రత్నకుమారి, టీచర్ లక్షుమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో స్థానిక నేతలు మధుప్రభాకర్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మురారి చింతల, అంబకపల్లెల్లో...

లింగాల, జనవరి 6: మురారిచింతల, అంబకపల్లెల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ ఖాసీం ఖాన్, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




పాములూరులో ప్రత్యేక వేషధారణలో అంగన్వాడీ చిన్నారులు, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేస్తున్న మండల అధికారులు

లూయీ బ్రెయిల్ చిరస్మరణీయుడు



వికలాంగులకు సరుకులు అందిస్తున్న పురుషోత్తం రెడ్డి

పులివెందుల టౌన్, జనవరి 6: అంధుల లిపి ప్రధాత లూయిబ్రెయిల్ చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పురుషోత్తమరెడ్డి అన్నారు. శనివా రం వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాంగుల నెట్‌వర్క్ ఆధ్వర్యంలో లూయిబ్రెయిల్ సంస్మరణ సభలో ఆయన బ్రెయిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంధుల కోసం అద్భుతమైన లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. అంధులు ఐఏఎస్ వరకు ఉద్యోగాలు పొందుతున్నారంటే అది లూయిబ్రెయిల్ చలువేనన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా నాయకురాలు పాయసంపల్లె ఆదిలక్ష్మి వితరణ చేసిన మైక్‌సెట్‌ను పురుషోత్తరెడ్డి కార్యాలయానికి అందించారు. బదరీ 313 చారిటబుల్ ట్రస్ట్ వారు అంధులకు, వికలాంగులకు బియ్యం, నిత్యావసర వస్తువుల కిట్‌లను పురుషోత్తమరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, బదరీ ట్రస్ట్ అధ్యక్షులు బాష, ఒసామా, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

బీమా మంజూరు కోరుతూ వినతి

సింహాద్రిపురం, జనవరి 6: పంటల బీమా మంజూరు కోరుతూ రైతులు జన్మభూమి గ్రామసభలో వినతిపత్రం సమర్పించారు. 2012-13లో బుడ్డశనగకు ఇంకా బీమా రాని రైతులకు వెంటనే మంజూరుచేయాలని 2014-15లో బుడ్డశనగ బీమా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి చాలా కాలం కిందటే ఖాతాల్లో జమపడ్డాయన్నారు. నాన్‌లోనీ రైతులు డైరెక్ట్‌గా ప్రీమియం చెల్లించిన రైతులకు ఇంత వరకు ఎలాంటి ఆచూకీ తెలియలేదని, 2016 బీమా కేవలం సింహాద్రిపురం మండలానికి రాకపోవడం ఏమిటని వినతిపత్రంలో ప్రశ్నించారు.

తొండూరు మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీఓ	9959558660
ఎంఈఓ	9908322526
ఏఓ	8886613493
హౌసింగ్ ఏఈ	7093931134
ఎస్ఐ	9440901813
విద్యుత్ ఏఈ	9440811938
తహసీల్దార్	9440305581

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలోని సమస్యలు తెలపాలన్నా, ఇతర సమాచారం ఇవ్వాలన్నా ఆంధ్రజ్యోతిని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

పులివెందుల	9985411196
పులివెందుల టౌన్	9849474900
వేంపల్లె	8341969656
సింహాద్రిపురం	9490449835
వేముల	8019479616
తొండూరు	9490135489
లింగాల	8106197405
చక్రాయపేట	8142479151

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: సప్తగిరి ఎల్ఎల్‌బి
లక్ష్మీ	: ఒక్క క్షణం
శ్రీనివాస	: గృహం
సుజాత	: హలో
వేంపల్లె	
తిరుమల	: బాహుబలి - 2
వెంకటేశ్వర	: రాజుగారి గది - 2
సూర్జహాన్	: ఆక్సిజన్